నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
1
వరంగల్
శనివారం ఫిబ్రవరి 17, 2024 www.navatelangana.com

శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు తప్పవు

నవతెలంగాణ-గీసుగొండ



శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే కఠినచర్యలు తీసుకుంటామని సీఐ జి.బాబూలాల్ రౌడీ షీటర్లను హెచ్చరించారు. శుక్రవారం రౌడీషీ టర్లకు కౌన్సిలింగ్ నిర్వహించి వారి పూర్వ పు కే సుల గురించి అడిగి తెలుసుకున్నారు.ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతు రాబోయే ఎంపీ ఎ న్నికల్లో రౌడీషీటర్లు నేరాలకు పాల్పడినా, ప్రోత్సహించినా కఠిన చర్యలు తీసుకుం టామని,అసాంఘిక కార్య కలాపాలు కొనసాగించేవారిపై గట్టి నిఘా ఉంటుందని కౌన్సెలింగ్ చేశారు. సత్ప్రవర్తన కలిగినవారిపై రౌడీషీట్లను తొలగించడానికి ఉన్నతాధికారులకు నివేదికిస్తామని వెల్లడించారు.శాంతిభద్రతలకు విఘాతం కలిగించే రౌడీషీటర్లపై పీడీ యాక్టు ప్రయోగిస్తామని హెచ్చరిన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సై వెంకన్న, రాణా సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సమగ్ర సమాచారంతో బడ్జెట్ రూపకల్పన చేయాలి : మేయర్

నవతెలంగాణ-వరంగల్



సమగ్ర సమాచారంతో బడ్జెట్ కు రూపకల్పన చేయాలని నగర మేయర్ గుండు సుధారాణి అధికారులను ఆదేశించారు.శుక్రవారం బల్దియా ప్రధాన కార్యాలయంలోని మేయర్ చాంబర్లో బడ్జెట్ రూపకల్పనపై వివిధ విభాగాధిపతులతో మేయర్ సమీక్షించారు. ఈ సందర్భంగా ఆదనపు కమిషనర్ అనిస్ ఉర్‌రషీద్ బల్దియా ఖర్చుపెడుతు న్న, కేటాయించనున్న ఆర్థిక అంశాలను మేయర్‌కు వివరించారు. బడ్జెట్ కు సంబంధించి వివిధ విభాగాల వారు ఏవైనా మార్పులు చేర్పులు ఉంటే అదనపు కమిషనర్‌కుసూచించాలని తద్వారా బడ్జెట్ సమగ్రంగా ఆమోదయోగ్యంగా ఉండేలా రూపకల్పన చేయాలని కమిషనర్‌ను ఆదేశించారు.

ఈ కార్యక్రమంలో ఎస్‌సీ ప్రవీణ్‌చంద్ర, సీఎంహెచ్ఓ రాజేష్, ఉపకమిషనర్లు రవీందర్, కృష్ణారెడ్డి, హెచ్ఓ రమేష్, ఈఈలు శ్రీనివాస్‌రావు, బిఎల్ శ్రీనివాస్, సంజయ్‌కుమార్ పాల్గొన్నారు.

దేశ వ్యాప్త గ్రామీణబంద్, కార్మిక సమ్మె సక్సెస్

- ఆల్ ట్రేడ్ యూనియన్స్ ఆధ్వర్యంలో మహాప్రదర్శన
- నినాదాలతో హోరెత్తిన ఓరుగల్లు
- రైల్వేస్టేషన్ నుండి పోచమ్మ మైదాన్ వరకు సాగిన ర్యాలీ







నవతెలంగాణ-వరంగల్

దేశవ్యాప్త గ్రామీణబంద్ కార్మికసమ్మె విజయవంతమైందని ఆల్ ట్రేడ్ యూనియన్స్ నాయకులు అన్నారు. శుక్రవారం వరంగల్ రైల్వే స్టేషన్ నుండి పోచమ్మ మైదాన్ వరకు సీఐటీయూ, ఏఐటీయూసీ, ఐఎన్‌టీయూసీ, ఐఎఫ్‌టీయూ, సీఎం, సీపీఐ, కార్మిక సంఘాల అధ్వర్యంలో దేశ వ్యాప్త గ్రామీణబంద్ కార్మిక సమ్మెను పురస్కరిచుకుని భారీర్యాలీ, మాహ ప్రదర్శన నిర్వహించారు. అదేవిధంగా సీకేఎం ఆసుపత్రి లో విధులు నిర్వర్తిస్తున్న కార్మిక సంఘాల నాయకులు, వరంగల్ మహానగర పాలక సంస్థలో విధులు నిర్వర్తిస్తున్న కార్మిక సంఘాల నాయకులు సమ్మెలో పాల్గొన్నారు. అదేవిధంగా స్టూడెంట్ యూనియన్ నాయకులు ఏఐఎస్ఎఫ్, ఎస్ఎఫ్ఐ, పీడీఎస్‌యూ, ఏఐఎస్‌బీ, ఏఐఎఫ్‌డీఎస్, ఏఐడీఎస్ఓ విద్యార్థి సంఘాల అధ్వర్యంలో ఎంజీఎం సెంటర్‌లో నిరసన వ్యక్తం చేశారు. ఆల్ ట్రేడ్ యూనియన్ కార్యకర్తలు, నాయకులు ర్యాలీలో పాల్గొని విజయవంతం చేశారు. ఎలాంటి ఆందోళనలు జరగకుండా అదేవిధంగా ఎలాంటి ట్రాఫిక్ అంతరాయం కలగకుండా పోలీసులు కట్టుదిట్టమైన చర్యలు తీసుకున్నారు. ఎట్టకేలకు సమ్మె శాంతియుతంగా ర్యాలీ ప్రదర్శిస్తూ అడుగడుగునా నినాదాలతో ఓరుగల్లును హోరెత్తించారు.

కార్మికుల బతుకుల్లో కష్టాలను మిగులుస్తున్న మోడీ ప్రభుత్వం : సీఐటీయూ హన్మకొండ జిల్లా కార్యదర్శి టీ.ఉప్పలయ్య

మోడీ ప్రభుత్వం కార్మికుల రైతుల బతుకుల్లో కష్టాలను మిగులుస్తుందని సీఐటీయూ హన్మకొండ జిల్లా కార్యదర్శి టీ.ఉప్పలయ్య అన్నారు. కేంద్ర బీజేపీ ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక, రైతు వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా జరిగిన ఆలిండియా సమ్మెలో హనుమకొండ వరంగల్ గ్రేటర్ కార్పొరేషన్‌లో మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికులు, స్వచ్ఛ ఆటో కార్మికులు, ఫిల్టర్ బట్టి కార్మికులు, మలేరియా కార్మికులు, హార్టికల్చర్ కార్మికులు పారిశుధ్య కార్మికులు పాల్గొని విజయంవంతం చేశారు. ఈ ధర్నా కార్మిక సమ్మె, ధర్నా కార్యక్రమాన్ని ఉద్దేశించి టీ.ఉప్పలయ్య, టీఎంఆర్‌పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు బొట్ల బిక్షపతి, వర్కింగ్ కమిటీ ప్రెసిడెంట్ ఏల్పుల ధర్మరాజులు మాట్లాడారు. కేంద్ర బిజెపి ప్రభుత్వం గత పది సంవత్సరాలుగా పరిపాలన చేస్తూ దేశంలోని ప్రభుత్వ రంగ సంస్థలన్నిటినీ, పెద్ద పెద్ద కార్పొరేట్ సంస్థలకు కారు చౌకగా అమ్మేస్తుందని, కార్మికులకు రైతులకు కష్టాలు కడగండ్ల ను మిగిలిస్తుందని, వారు విమర్శించారు. కార్పొరేటర్ సంస్థలకు అనుకూలంగా 44 నాలుగు కేంద్ర కార్మిక చట్టాలను రద్దుచేసి 4 లేబర్ కోడ్లను తెచ్చిందని విమర్శించారు. వీటి స్థానంలో 44 కేంద్ర కార్మిక చట్టాలను పునరుద్ధరించాలని, కార్మికులకు ఉద్యోగులకు 8 గంటల పనిదినాలను రద్దుచేసి 12 గంటల పని దినాన్ని అమలు చేయడం కోసం పూనుకుంటుందని విమర్శించారు. ఇప్పటికే పని భారం అవుతున్న కార్మికులు, ఎని మిది గంటల పని దినాన్ని రక్షించాలని, అందుకో సం కార్మిక వర్గం అంత ఐక్యమై, రాబోయే పార్లమెంటు ఎన్నికల్లో బీజేపీని చిత్తుచిత్తుగా ఓడించాలని పిలుపు నిచ్చారు.

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికలు ఇచ్చిన వాగ్దానంలో భాగంగా ఆరు ఉచిత గ్యారెంటీ పథకాలను ఊదరగొడుతుందిగాని, అందులో మున్సిపల్ కార్మికుల గ్యారెంటీ లేదని, మునిసిపల్ కార్మికుల పట్ల గత ప్రభుత్వం అనుసరించిన విధానాన్ని అమలు చేస్తే కేంద్ర బీజేపీ ప్రభుత్వానికి వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో ఓడించాలని పిలుపునిచ్చారు. ఈ సమ్మె తోటైనా కేంద్ర ప్రభుత్వం దిగి వచ్చి కార్మిక హక్కులను కాపాడాలని, నాలుగు లేబర్ కోడ్స్ రద్దు చేయా లని, డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో సీఐటీయూ కార్పొరేషన్ మున్సిపల్ యూనియన్ అధ్యక్షులు సింగారపు బాబు, కే నాగరాజు, తెలంగాణ బహుజన మున్సిపల్ యూనియన్ కార్యదర్శి వక్కల రాణాసాగర్, కుమార్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

నూతన జాతీయ విద్యా విధానాన్ని రద్దు చేయాలి ...

నూతన జాతీయ విద్యా విధానాన్ని రద్దు చేయాలని విద్యార్థి సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. అనంతరం ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ల్యాదల్లా శరత్, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ప్రశాంత్, పీడీ ఎస్యు జిల్లా సహాయ కార్యదర్శి అర్జున్, ఏఐఎస్ బీ జిల్లా నాయకులు అరవిందు, ఏఐడీఎస్ఓ జిల్లా నాయకులు సత్య లు మాట్లాడుతూ బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన పది ఏండ్లలో విద్యార్థులకు శాస్త్రీయమైన భావాలను జపిస్తూ విద్యార్థులకు విద్యను దూరం చేస్తుందని అన్నారు ప్రస్తుతం కేంద్ర ప్రభుత్వం తీసుకు వస్తున్న నూతన జాతీయ విద్యా విధానంలో శాస్త్రీయమైన భావాలను పాఠ్యాంశాల నుండి తీసివేసి అశాస్త్రీయమైన భావాలను పెట్టి విద్యార్థు లలో మతకల్లోలాలు సష్టించే ప్రయత్నం బీజేపీ చేస్తుందని అన్నారు. ఎస్సీ ఎస్టీ మైనారిటీ పరిశోధక విద్యార్థుల ఫెలోషిప్ లలో కోతను విధించి విద్యా ర్థులకు తీవ్రమైన అన్యాయం చేస్తుందని బీజేపీ ప్రభుత్వం పైన మండిపడ్డారు. అదే విధంగా విద్యా రంగంలో విద్యావ్యవస్థలో గత సంవత్సరం నిధులకంటే ఈ ఏడాది ఇంకాతగ్గించి విద్యారంగానికి చాలా యూనివర్శిటీలు కట్టించినమని బడ్జెట్లో తప్పుడు ప్రస్తావనలు తీసుకొచ్చారు.

రానున్న రోజుల్లో బీజేపీ ప్రభుత్వం స్పందించి విద్యారంగానికి కేంద్ర బడ్జెట్లో 10 శాతం నిధులు కేటాయించాలని అన్నారు. లేని యెడల వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున విద్యార్థులతో కలిసి ఆందోళన కార్యక మాలు చేపడుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు ప్రశాంత్, ఏఐఎస్ఎఫ్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఇస్సాంపల్లి సాగర్, నాయకులు రమేష్, రాకేష్, ప్రవీణ్, శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.

నూతన డిఆర్‌డీఓను కలిసిన సెర్ప్ ఉద్యోగులు

నవతెలంగాణ-వరంగల్



వరంగల్ జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ కార్యాలయంలో నూతన డిఆర్డిఓగా బాధ్యతలు స్వీకరించిన కౌసల్యాదేవిని ఇన్చార్జి అడిషనల్ డిఆర్డిఓ మునిగా ల దయాకర్‌లను శుక్రవారం జిల్లా యూనియన్ ఆధ్వర్యంలో కమ్యూనిటీ కో-ఆర్డినేటర్ (సీసీ)లు మ ర్యాదపూర్వకంగా కలిసి పూల బొకే అందించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం శాలువలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా డిఆ ర్డిఓ కౌసల్యాదేవి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ నిర్దేశించిన లక్ష్యాలను సకా లంలో పూర్తిచేసి జిల్లాను ప్రథమస్థానంలో నిలుపుటకు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా యూనియన్ నాయకులు గుండేటి లవ కుమార్, గడ్డి అశోక్, గోలి కొమురయ్య రవీందర్ సుజాత పద్మ దేవేంద్ర బొజ్జ సురేష్ యాదగిరి యాకూబ్ బాబు రవీందర్ రాజు శోభ శ్రీలత మంజుల, నరసయ్య, కరుణ, కమ్యూనిటీ కో-ఆర్డినేటర్లు పాల్గొన్నారు.

25 వరకు మైనారిటీ గురుకులాల్లో ప్రవేశాల దరఖాస్తు గడువు పెంపు

నవతెలంగాణ-సుబేదారి

2024-25సంవత్సరానికిమైనారిటీ గురుకుల పాఠశాల, కళాశాలల్లో ప్రవేశాలకు దరఖాస్తులు ఈ నెల25 వరకు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి మేన శ్రీను తెలిపారు.తెలంగాణా మైనారిటీస్ రెసిడెన్షియల్ ఎడ్యుకేషనల్ ఇన్స్టిట్యూషన్స్ సొసైటి ఆధ్వర్యములో నిర్వహించబడుచున్న హనుమకొండ జిల్లాలోని నాలుగు (04) తెలంగాణా మైనారిటీస్ గురుకుల పాఠశాలలందు (ఇంగ్లిష్ మీడియం) ,(04) తెలంగాణా మైనారిటీస్ గురుకుల కళాశాలలందు (ఇంగ్లిష్ మీడియం) 2024-25 విద్యా సంవత్సరమునకు గాను విద్యార్థిని, విద్యార్థులకు అడ్మిషన్ల ప్రక్రియ ఈ నెల25 వరకు పొడిగించారని తెలిపారు. 5వ తరగతి, 6వ, 7వ, 8వ (మైనారిటీల బ్యాక్‌లాగ్ ఖాళీలు) తరగతుల్లో పాఠశాల, ఇంటర్మీడియేట్ లో కళాశాలల్లో చేరేందుకు అర్హులైన విద్యార్థినీ, విద్యార్థులు www.tmreis.telangana.gov.in వెబ్ సైట్ నందు తమ దరఖాస్తు వివరాలు నమోదు చేసుకోవలసినదిగా జిల్లా మైనారిటీస్ సంక్షేమ అధికారి కోరారు.

మేడారం జాతరకు 1400 మందితో బందోబస్తు



- ట్రాఫిక్ రద్దీ నియంత్రణకు సాంకేతిక పరిజ్ఞానం వినియోగం
- 'ఆప్' రూపకల్పనకు యత్నం
- 'నవతెలంగాణ'తో ఎస్పీ డాక్టర్ శబరీష్

నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి

మేడారం జాతరను విజయవంతం చేయడానికి 1,400 మంది పోలీసు అధికారులు, సిబ్బందితో భారీ బందోబస్తును ఏర్పాటు చేస్తున్నట్లు ములుగు జిల్లాఎస్పీ డాక్టర్‌శబరీష్ తెలిపారు. 'నవతెలంగాణ'కు ఇచ్చిన ఇంటర్వ్యూలో జాతర విజయవంతానికి ఎదురయ్యే సమస్యలను ముందే గుర్తించినట్టు చెప్పారు. ట్రాఫిక్ సమస్యలు, తొక్కిసలాట, శాంతిభద్రతల పరిరక్షణకు అత్యధిక ప్రాధాన్యతిస్తున్నట్లు చెప్పారు. ఈసారి జాతరలో శాశ్వత ప్రాతిపదికన నూతనంగా పోలీస్ కమాండ్ కంట్రోల్‌ను ఏర్పాటు చేయడం జరిగిందని, 500 కెమెరాలతోపాటు డ్రోన్ కెమెరాలతో జాతర పరిసర ప్రాంతాలన్నింటినీ కంట్రోల్ నుండి పర్యవేక్షించవచ్చన్నారు. సాంకేతిక పరిజ్ఞానంతో ట్రాఫిక్ రద్దీని గుర్తించి వెంటనే పరిష్కరించడానికి ఎఎన్‌పిఆర్ పరిజ్ఞానాన్ని వినియోగించే ప్రయత్నం చేస్తున్నామన్నారు. మేడారం వచ్చే భక్తులకు ఇబ్బందులు కలుగకుండా ఒక 'యాప్'ను రూపొందించే ప్రయత్నం చేస్తున్నామని, త్వరలోనే పూర్తి వివరాలు వెల్లడిస్తామన్నారు. మేడారం జాతరను సక్సెస్ చేయడానికి చేపట్టిన చర్యలను వివరించిన తీరును ఇంటర్వ్యూలో చూడవచ్చు.

నవతెలంగాణ ప్రతినిధి : మేడారం జాతరను విజయవంతం చేయడానికి ప్రధానంగా ట్రాఫిక్ నియంత్రణ, తొక్కిసలాట, శాంతి భద్రతల పరిరక్షణ కీలకమైనవి. వీటిలో వచ్చే సమస్యలను అధిగమించడానికి ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారు ?

ఎస్పీ డాక్టర్ శబరీష్ : మేడారం జాతరను విజయవంతం చేయడానికి 1,400 మంది పోలీసు అధికారులు, సిబ్బందితో భారీ బందోబస్తును ఏర్పాటు చేస్తున్నాం. ఇప్పటికే జాతీయ రహదారిపై ఎక్కడెక్కడ సమస్యాత్మక ప్రాంతాలున్నాయో పరిశీలించాం. అక్కడ ట్రాఫిక్‌రద్దీకి అవకాశం లేకుండా ఎక్కువ మంది పోలీసు సిబ్బందిని ఏర్పాటు చేసి ఈ సమస్యను అధిగమిస్తాం.

నవతెలంగాణ ప్రతినిధి : జాతీయ రహదారి 163పై వరంగల్-ములుగు మధ్య పలుప్రాంతాల్లో పనులు పూర్తి కాలేదు. ఒగ్లాపూర్, నీరుకుళ్ల క్రాస్ రోడ్డు, పత్తిపాక క్రాస్ రోడ్డు, కటాక్షపూర్, పందికుంట, జాకారం, గట్టమ్మ వద్ద ఎస్సారెస్పీ కాలువ వద్ద జాతీయ రహదారిపై కల్వర్టుల అభివృద్ధి పనులు పూర్తి కాలేదు. ఇక్కడ ట్రాఫిక్ సమస్యలు ఉత్పన్నమయ్యే అవకాశాలున్నాయి. ఈ సమస్యను ఎలా అధిగమిస్తారు ?

ఎస్పీ శబరీష్ : ఇప్పటికే ఈ ప్రాంతాలను పరిశీలించాం. కటాక్షపూర్ వరకు జాతీయ రహదారిపై పనులను ఈనెల 17లోపు పనులు పూర్తి చేయాలని కాంట్రాక్టర్‌లను ఆదేశించడం జరిగింది. ఇందుకు వారు అంగీకరించారు. మంత్రి సీతక్క కూడా ఈ ప్రాంతాల్లో ట్రాఫిక్‌రద్దీ జరుగకుండా వెంటనే పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. గట్టమ్మ బ్రిడ్జి వద్ద కూడా ఎక్కువ బందోబస్తును ఏర్పాటు చేస్తాం. సమస్య ఉత్పన్నమవుతుందనుకున్న ప్రాంతాల్లో ఎక్కువ సిబ్బందిని ఏర్పాటు చేసి రద్దీ జరుగకుండా నివారిస్తాం.

నవతెలంగాణ ప్రతినిధి : ట్రాఫిక్ నియంత్రణకు కొత్త టెక్నాలజీని వినియోగిస్తున్నట్లు తెలిసింది. అది ఏం టెక్నాలజీ ? ఎలా పనిచేస్తుంది ?

ఎస్పీ శబరీష్ : ఎఎన్‌పిఆర్ (ఆటోమేటిక్ నెంబర్ ప్లేట్ రికాగ్నిషన్) సాఫ్ట్‌వేర్‌తో ఎన్ని వాహనాలు వస్తున్నాయనేది గుర్తించి, ట్రాఫిక్ రద్దీని నియంత్రించే అవకాశముంది. జాతరలో గతంలో ఎప్పుడు ఇలాంటి ప్రయోగం జరగలేదు. ఈసారి ఈ సాఫ్ట్‌వేర్‌ను వినియోగించి ట్రాఫిక్ రద్దీని ముందే గుర్తించి ముందస్తు చర్యలు తీసుకొని ట్రాఫిక్ సమస్యను పరిష్కరించాలని భావిస్తున్నాం. ఇది ఆచరణలో ఎలా వుంటుందనేది త్వరలో తెలుస్తుంది.

నవతెలంగాణ ప్రతినిధి : తొక్కిసలాట, తోపులాట జరిగే ప్రాంతాలను గుర్తించడానికి సాంకేతిక పరిజ్ఞానాన్ని ఏమైనా వినియోగిస్తున్నారా ? ఈ సమస్యను ఎలా అధిగమిస్తారు ?

ఎస్పీ శబరీష్ : ప్రతిసారి కమాండ్ కంట్రోల్‌ను తాత్కాలికంగా ఏర్పాటు చేసేవాళ్లం. ఈ జాతరకు శాశ్వత ప్రాతిపదికన ఏర్పాటు చేశాం. ఇందులో 500 కెమెరాలను పర్యవేక్షించడంతోపాటు డ్రోన్‌కెమెరాలతో జనసమూహాలు ఎక్కడ ఎక్కువవున్నారో తెలుసుకోవచ్చు. తొక్కిసలాట, తోపులాట జరిగే ప్రాంతాలను గుర్తించి ముందస్తు జాగ్రత్తలు తీసుకుంటాం.

నవతెలంగాణ ప్రతినిధి : జాతరకు వచ్చే భక్తులకు దర్శనం సులభంగా జరిగేలా ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారు ?

ఎస్పీ శబరీష్ : జాతరకు వచ్చే వారికి వారు ఎటు వెళ్లాలి .. ఎలా వెళ్లాలో తెలిసేలా ఒక 'ఆప్'ను రూపొందించడానికి ప్రయత్నిస్తున్నాం. రెండ్రోజుల్లో ఈ 'ఆప్' విషయంలో ప్రకటన చేస్తాం. ఇది సక్సెస్ అయితే మేడారం వచ్చే వారికి గద్దెలకు ఎటు వెళ్లాలి, జంపన్నవాగుకు ఎటు వెళ్లాలి, బస్టాండ్‌కు ఎటు వెళ్లాలనేది సులభంగా తెలిసిపోతుంది.

నవతెలంగాణ ప్రతినిధి : జాతరకు పెద్ద ఎత్తున మహిళలు తరలి వచ్చే అవకాశముందని ఆర్టీసీ అధికారులు చెబుతున్నారు. ఈ క్రమంలో మహిళల రక్షణకు ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారు ?

ఎస్పీ శబరీష్ : ఈ విషయమై 1000 మంది మహిళా కానిస్టేబుళ్లను విధుల్లోకి తీసుకుంటున్నాం. ములుగు జిల్లాకు చెందిన 'షీ' టీమ్స్ అన్నీ మేడారం జాతర విధుల్లో వుంటారు.

నవతెలంగాణ ప్రతినిధి : జాతరలో చోరీలు అధికంగా జరిగే అవకాశముంది. దొంగతనాల నియంత్రణకు ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారు ?

ఎస్పీ శబరీష్ : జాతరలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా లైటింగ్ ఎక్కువ పెట్టాలని విద్యుత్ శాఖాధికారులకు చెప్పాం. వెలుగు ఎక్కువ వుంటే ఇలాంటి సంఘటనలు జరగవు. అదేవిధంగా దొంగతనాలను నిరోధించడానికి 350 మంది సిసిఎస్ సిబ్బందిని ఏర్పాటు చేస్తున్నామన్నారు. అంతరాష్ట్ర దొంగల ముఠాలపై సిబ్బందికి అవగాహన ఉన్నందున వీరి సేవలతో దొంగతనాలను అరికట్టడం జరుగుతుంది.

వైద్యాధికారులు ప్రజలకు అందుబాటులో ఉండాలి

- రాష్ట్ర పబ్లిక్ హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ డైరెక్టర్ డాక్టర్ రవీంద్రనాయక్



నవతెలంగాణ-వరంగల్

వైద్యాధికారులు, సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉండాలని తెలంగాణ పబ్లిక్‌హెల్త్, ఫ్యామిలీ వెల్ఫేర్ డైరెక్టర్ డాక్టర్ బీ.రవీంద్రనాయక్ అన్నారు. వరంగల్, హన్మకొండ డీఎంహెచ్వోలు, ప్రోగ్రాం అధికారులతో శుక్రవారం సమీక్ష సమావేశం నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ వైద్య వత్తిలో ఉన్న అధికారులు, సిబ్బంది వైద్యవృత్తిని గౌరవంగా భావించి ప్రజ లకు అందుబాటు లో ఉంటూ సేవలు అందించా లని కోరినారు . కుటుంబ సంక్షేమ మాతా శిశు సంరక్షణ, సంక్రమిత వ్యాధులు అసంక్రమిత, టీబి, ఎయిడ్స్ వివిధ రకాల వ్యాధుల కార్యక్రమాలపై విపులంగా సమీక్షించి తగుసూచనలు, సలహాలు చేశారు. ప్రజలు సాధారణంగా ప్రజా ఆరోగ్య సేవలు పొందడానికి సిద్ధంగా ఉన్నారు వారిని దృష్టిలో పెట్టుకొని మన ఉద్యోగ ధర్మమును నిర్వహించడం వలన వారికి ఆరోగ్య పరంగా,ఆర్థికపరంగా ఉపయుక్తంగా ఉంటుందని వివరించినారు.వైద్యశాఖలోని ప్రతి ఉద్యోగి సమయస్ఫూర్తితో మనము అందించే సేవలపైన పూర్తి అవగాహన కలిగి ఉండాలన్నారు. ప్రజలకు వ్యాధులు రాకుండా ముందుగానే తగు చర్యలపై సిద్ధం చేయాలని తెలిపినారు. రాష్ట్ర ప్రభుత్వము కేంద్ర ప్రభుత్వం నిర్దేశించిన ఆరోగ్య సూచికలకు అనుగుణంగా మన సేవల గణాం కాలను పూర్తి చేయాలని కోరారు. మనం అందించే సేవలు ప్రజలకు, జిల్లాకు రాష్ట్రానికి, దేశానికి మార్గదర్శకంగా ఉండాలని పేర్కొన్నారు. అనంతరం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కే.వెంకటరమణ మాట్లాడుతూ మీరు చెప్పిన సలహాలు, సూచనలను పాటించి ప్రజలకు నాణ్యమైన సేవలు అందించి ఆరోగ్య సూచికల పైన పూర్తి గణాంకాలతో జిల్లాను ముందువరుసలో ఉంచుతామని తెలిపారు.

ఈ కార్యక్రమంలో అడిషనల్ డిఎండిహెచ్వోలు డాక్టర్ సుదర్ సింగ్ డాక్టర్ మదన్మోహన్ డిప్యూటీ డిఎంహెచ్వోలు డాక్టర్ గోపాలరావు, డాక్టర్ ప్రకాష్, డాక్టర్ యాకూబ్ పాషా, ప్రోగ్రాం అధికారులు డాక్టర్ పద్మశ్రీ, డాక్టర్ హిమబిందు, డాక్టర్ వాణిశ్రీ, డాక్టర్ ఉమాశ్రీ ఎన్సిడి, డాక్టర్ నరసింహారెడ్డి ఫిజియోథెరపీ, సంబంధితశాఖల సిబ్బంది నివేదికలు వివరించారు. సమీక్ష సమావేశ అనంతరం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారులు సిబ్బంది డాక్టర్ రవీంద్ర నాయక్ పబ్లిక్ హెల్త్ డైరెక్టర్ ని ఘనంగా సన్మానించారు.

ఈ కార్యక్రమంలో డీఎంహెచ్వోలు డాక్టర్ కే వెంకటరమణ వరంగల్, డాక్టర్ సాంబశివరావు పాల్గొన్నారు.

పీఎం విశ్వకర్మ యోజన పథకానికి దరఖాస్తు చేసుకోవాలి



నవతెలంగాణ-శాయంపేట

కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రధానమంత్రి విశ్వకర్మ యోజన పథకానికి అర్హులైన వారు దరఖాస్తు చేసుకోవాలని నోడల్ ఆఫీసర్ రాజు తెలిపారు. ఈ పథకంలో వడ్రంగి, పడవల తయారీ, కమ్మరి,స్వర్ణకారులు, కుమ్మరి, శిల్పకారులు, చర్మకారులు, చెప్పులు కుట్టేవారు, తాపీపని చేసేవారు, బుట్ట, చాప, చీపుర్లు నేసేవారు, బొమ్మల తయారీదారులు, క్షౌరకులు, బట్టలు ఉతికేవారు, బట్టలు కుట్టేవారు ఈ పథకానికి అర్హులని తెలిపారు. ఈ పథకానికి నోడల్ ఆఫీసర్లుగా ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులను నియమించారు. అర్హులైనవారు మీసేవ కేంద్రాల్లో ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకుంటే నోడల్ ఆఫీసర్లు అప్రూవ్ చేస్తారని తెలిపారు. అర్హులకు ఐడికార్డు, సర్టిఫికెట్‌తోపాటు ఐదు నుండి ఏడు రోజుల పాటు శిక్షణ అందించి ప్రతిరోజు రూ.500 స్టైఫండ్, రూ.15వేల కిట్టు అందజేయబడుతుందని, మొదటి విడతలో రూ.1లక్ష రుణం, రెండో విడతలో రూ.2 లక్షల రుణం 5శాతం వడ్డీతో ఇస్తారని తెలిపారు. ఈ పథకానికి అర్హులైన వారు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని నోడల్ అధికారి రాజు తెలిపారు.

అజారలో ఫిజియోథెరపీ కేంద్రం ప్రారంభం



నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

హనుమకొండ నగరంలోని ములుగు రోడ్డు అజార హాస్పిటల్ నందు విశిష్ట అనుభవం నైపుణ్యం కలిగిన వైద్యులతో ఆధునికమైన యూఎస్ ఇంపార్టెడ్ ఎలక్ట్రో ఫిజియోథెరపి యూనిట్‌తో ఫిజియోథెరపీ పునరావాస కేంద్రం అజర హాస్పిటల్ లో ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా అజార ఆస్పటల్ చైర్మన్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ బండారు శివ సుబ్రహ్మణ్యం, అప్పల సుధాకర్ మాట్లాడుతూ వరంగల్ ఉమ్మడి జిల్లా, కరీంనగర్ జిల్లా ప్రజలకు ఎంతో అనుకూలంగా ఉంటుంది అన్నారు. ఆజార హాస్పిటల్‌లో తక్కువ ఖర్చుతో వైద్య సహాయం పొందవచ్చును ప్రజలందరూ వినియోగించుకోవాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో డాక్టర్ మోహన్‌దాస్, ఎంజీఎం సూపరింటెండెంట్ చంద్రశేఖర్, డాక్టర్ కాళీ ప్రసాద్‌రావు, శేషువర్ధన్, కే,నాగార్జునరెడ్డి, డాక్టర్ ఎండి.అన్వర్, డాక్టర్ శ్రీనివాస్, డాక్టర్ పెరమళ్ళ రామకృష్ణ, డాక్టర్ సిరికొండ వంశీ, డాక్టర్ పి.హరీష్, ఫిజియోథెరపిస్ట్ తదితరులు పాల్గొన్నారు.

దేశవ్యాప్త కార్మికుల సమ్మె విజయవంతం

- బీజేపీ కార్పొరేట్ మతతత్వ విధానాలపై నినదించిన కార్మిక లోకం
- హనుమకొండ కలెక్టరేట్ ఎదుట కార్మిక సంఘాల మహాధర్నా







నవతెలంగాణ-హన్మకొండ

కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక రైతు ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ కేంద్ర కార్మిక సంఘాలు, సంయుక్త కిసాన్ మోర్చా ఇచ్చిన పిలుపులో భాగంగా శుక్రవారం హనుమకొండ కలెక్టరేట్ ఎదుట కార్మిక సంఘాల ఆధ్వర్యంలో మహా ధర్నా జరిగింది. శుక్రవారం ఆర్ట్స్ కాలేజ్ ఆడిటోరియం నుండి కలెక్టరేట్ వరకు మహా ప్రదర్శన చేశారు. అనంతరం కలెక్టరేట్ ఎదుట బీజేపీ ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ కార్మిక, రైతు, ప్రజా, వ్యతిరేక నల్ల చట్టాలను వెనక్కి తీసుకోవాలని పెద్దఎత్తున కార్మికులు, రైతుల నినాదాలతో కలెక్టరేట్ ప్రాంగణం రెండు గంటల పాటు దద్దరిల్లిపోయింది. నిరసనకారులను పోలీసులు లోనికి వెళ్లకుండా భారీ బందోబస్తును నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి రాగుల రమేష్, సీపీఎం జిల్లా కన్వీనర్ బోట్ల చక్రపాణి, సీపీఐ జిల్లా కార్యదర్శి కర్రే బిక్షపతి వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు సారంపల్లి వాసుదేవరెడ్డి, రైతు సంఘం జిల్లా కార్యదర్శి ఎం. చుక్కయ్య, ఎంసీపీఐ జిల్లా నాయకులు హంసారెడ్డి, ఐఎన్టీయూసీ జిల్లా అధ్యక్షులు కూర వెంకటేశ్వర్లు, ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు రాజుగౌడ్‌లు మాట్లాడుతూ కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అధికారం లోకి వచ్చి పది సంవత్సరాలు పూర్తయిందని రైతాంగ, కార్మిక వ్యవసాయ కూలీల సామాన్య ప్రజల సమస్యలను పరిష్కరించడంలో పూర్తిగా విఫలమైందని విమర్శించారు. ప్రతి సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామన్న హామీని బిజెపి పూర్తిగా విస్మరించిందని అన్నారు. ఉద్యోగాల కల్పన లేకపోవడంతో నేడు ఉద్యోగ కల్పన పూర్తిగా పడిపోయి గత 50 ఏళ్ల గరిష్ట స్థాయికి నిరుద్యోగం చేరిందని వారు విమర్శించారు. శ్రామికుల నిజవేతనాలు 20శాతం తగ్గిపోయాయని ధరలను నియంత్రిస్తామని చేసిన వాగ్దానం అమలు కాకపోగా ధరలు కనివిని ఎరగని రీతిలో 30 నుండి 56 శాతం మేరకు పెరిగాయని పెట్రో ఉత్పత్తులపై పన్నుల వాటాను 243 శాతానికి పెంచారని వారు విమర్శించారు. అనేక త్యాగాలతో పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను రద్దుచేసి వాటి స్థానంలో నాలుగు లేబర్ కోడ్ లను తెచ్చారని కనీస వేతనాలు నిర్ణయించే విధానానికి స్వస్తి పలికి కనీస వేతనం నెలకు 26 వేల రూపాయలు నిర్ణయించేందుకు బిజెపి ప్రభుత్వం అంగీకరించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. సమ్మె హక్కును కాలరాస్తూ పీఎఫ్ , ఈఎస్ఐ వెల్ఫేర్ బోర్డులను నిర్వీర్యం చేస్తున్నారని, పెట్టుబడుదారుల లాభాల కోసం తిరిగి 12 గంటల పని విధానం అమల్లోకి తెస్తున్నారని, కాంట్రాక్టు లేబర్ విధానం అన్ని రంగాల్లో మరింత పెంచి శ్రమ దోపిడీకి గురి చేస్తున్నారని వారు మండిపడ్డారు.

వ్యవసాయ కూలీలకు జీవనాధారంగా ఉన్న గ్రామీణ ఉపాధి హామీ పథకానికి బడ్జెట్ తగ్గిస్తున్నారని ఉపాధి హామీ పథకాన్ని పట్టణాలకు విస్తరించేందుకు నిరాకరిస్తున్నారని ప్రతి వ్యక్తికి 200 రోజుల పని రూ.600లు రోజువారి వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు. కేంద్ర బిజెపి కార్పొరేట్ అనుకూల మతతత్వ విద్వేష రాజకీయాలతో ప్రజల మధ్య చీలిక తెచ్చి మరోసారి కేంద్రంలో అధికారంలోకి రావాలని చూస్తుందని దీనికి వ్యతిరేకంగా కార్మికులు రైతులు పెద్ద ఎత్తున ఐక్యంగా ఉద్యమించాలని వారు పిలుపునిచ్చారు. ఈ ధర్నాకు బండి పర్వతాలు, కర్రే లక్ష్మణ్ గడ్డం నాగార్జున, బొల్లారం సంపత్ అధ్యక్షత వహించగా కార్పొరేటర్ తోట వెంకటేశ్వర్లు గొడుగు వెంకట్ మంద సంపత్ ఎంఎస్ రావు నాయిని లక్ష్మారెడ్డి బంక సరళ మైమునా, జమున కల్పన రమాదేవి సమ్మక్క కుమారస్వామి లతో పాటు వందలాదిమంది కార్మికులు పాల్గొన్నారు.

జీఎంహెచ్ కార్మికులను పర్మినెంట్ చేయాలి :
సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి రాగుల రమేష్

హనుమకొండ చౌరస్తా : దేశవ్యాప్త కార్మికుల సమ్మెలో భాగంగా హనుమకొండలోని ప్రభుత్వ ప్రసూతి హాస్పిటల్ ముందు తెలంగాణ మెడికల్ హెల్త్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ సీఐటీయూ ఆధ్వర్యంలో శుక్రవారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా కార్మికులను పర్మినెంట్ చేయాలని, సిఐటియు జిందాబాద్, బిజెపి ప్రజావ్యతిరేక విధానాలు నశించాలి, కార్మికుల ఐక్యత వర్ధిల్లాలి అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ధర్నాకు ముఖ్యఅతిథిగా హాజరైన సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి రాగుల రమేష్ మాట్లాడుతూ కేంద్ర బిజెపి ప్రభుత్వం కార్మికులకు వ్యతిరేకమైన నాలుగు లేబర్ కోడ్ లు తీసుకొచ్చి కనీస వేతనాలు ఈఎస్ఐ పిఎఫ్ లాంటివి అడగకుండా చేస్తున్నారని లేబర్ కోడులను వెంటనే వెనక్కి తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు కాంట్రాక్టు ఔట్‌సోర్సింగ్ పద్ధతిని పెంచి కనీస వేతనాలు లేకుండా పనిగంటలు పెంచుతూ శ్రమదోపిడి చేస్తున్నారని ఆయన విమర్శించారు. కార్మికులకు కనీస వేతనం రూ.26వేలు ఇచ్చి పర్మినెంట్ చేయాలని ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వాన్ని రమేష్ డిమాండ్ చేశారు. రాష్ట్రంలో కాలపరిమితి ముగిసిన అన్ని షెడ్యూల్డ్ పరిశ్రమలకు వెంటనే కనీస వేతన జీవోలు ప్రకటించి అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రభుత్వ రంగ సంస్థల వాటాలు అమ్మడం ప్రైవేటీపకరణ చేయడం ఆపాలని ప్రభుత్వ రంగ సంస్థల్లో ఖాళీలను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. అసంఘటిత రంగ కార్మికులను యూనివర్సల్ సోషల్ సెక్యూరిటీ స్కీమును ప్రవేశపెట్టాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ మెడికల్ హెల్త్ ఎంప్లాయి సైడ్ వర్కర్స్ యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు కె.కళావతి, ఇ.అనీల్, టీ.పుష్పమాల, ఎన్.కోమల, ఇ.ప్రశాంత్, కె.నాగరాజు, స్వరూపలతోపాటు కార్మికులు పాల్గొన్నారు.

రైతు వ్యతిరేక బీజేపీని ఓడించండి

దేశవ్యాప్తంగా ఢిల్లీలో రైతులు చేస్తున్న పోరాటానికి అన్ని సంఘాలు, పార్టీలు, అన్ని వర్గాలు మద్దతుగా అనేక రూపాల్లో కార్యక్రమాలు చేపడుతున్నాయని విసికె పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ జిలుకర శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం హన్మకొండ అంబేద్కర్ విగ్రహం చౌరాస్తాలో జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ బిజెపి ప్రభుత్వం రైతుల మీద లాఠీచార్జీ చేసి, భాష్పవాయువు ప్రయోగించి దాడి చేసిందని, ఈ దాడిని దేశమంతా ఖండిస్తుందన్నారు. వెంటనే కనీస మద్దతు ధర చట్టం తేవాలని ఆయన డిమాండ్ చేశారు. డ్రోన్ టెక్నాలజీని రైతుల మీద దాడికి ఉపయోగించి మోదీ ప్రభుత్వం అమానుషంగా ప్రవర్తించిందని డిబిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి చుంచు రాజేందర్ అన్నారు. స్వామినాథన్ కమీషన్ సిపారసులను వెంటనే అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. రైతుల మీద దమనకాండ సాగిస్తున్న మోదీ ప్రభుత్వం ప్రజల ఆగ్రహాన్ని చూడాల్సి వస్తుంది అని అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు మిద్దెపాకఎల్లయ్య అన్నారు.

ఈ కార్యక్రమంలో వీసీకే పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ మచ్చ దేవేందర్, కేయూ జెఏసి చైర్మన్ డాక్టర్ మంద వీరస్వామి, తెలంగాణ మాల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడు దర్గాస్వామి, అంబేద్కర్ యువజన సంఘం హన్మకొండ అధ్యక్షుడు అర్జున్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

వరంగల్ రీజియన్ జేఏసీ ఆధ్వర్యంలో ....

హనుమకొండ : రాష్ట్ర జేఏసీ పిలుపులో భాగంగా శుక్రవారం దేశవ్యాప్త సమ్మె సంబంధించి వరంగల్ రీజియన్ జేఏసీ ఆధ్వర్యంలో వరంగల్ -1డిపో ముందు గేటు ముందు ధర్నా చేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి వీకే స్వామి, రీజియన్ కార్యదర్శి శ్రీనివాస్. ఎస్ డబ్ల్యు ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు, రీజియన్ అధ్యక్షుడు రాంచందర్, కార్యదర్శి టి ఎల్లయ్యలు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన న్యాయ సంహిత బిల్లు 106(1,2) ను రద్దు చేయాలని, నాలుగు కోడ్‌లు మార్చిన లేబర్ చట్టాలను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వరంగల్ 1 డిపో అధ్యక్ష, కార్యదర్శులు జివై.గిరి, బియు.చారీ, ఇయు అధ్యక్షుడు ఐ.ప్రభాకర్, వరంగల్-2 డిపో అధ్యక్ష, కార్యదర్శి రవీందర్, రమణ, అధిక సంఖ్యలో ఆర్టీసీ కార్మికులు పాల్గొన్నారు.

సీఐటీయూ ఆధ్వర్యంలో ర్యాలీ ...

ఎల్కతుర్తి : దేశవ్యాప్త కార్మికుల సమ్మె-గ్రామీణ భారత్ బంద్ లో భాగంగా వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యురాలు అంబాల స్వరూప, సీఐటీయూ మండల కన్వీనర్ వినవంక రమేష్‌చారి ఆధ్వర్యంలో సుందరయ్యనగర్ కాలనీ సెంటర్ నుండి అంబేద్కర్ కూడలి వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి పుల్ల అశోక్ హాజరై మాట్లాడుతూ కాంటాక్ట్ విధానం రద్దు చేసి, కాంటాక్ట్ అవుట్ సోర్సింగ్ కార్మికులను పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేశారు. గ్యారంటీలతో కూడిన సేకరణలతో పాటు, అన్ని వ్యవసాయ ఉత్పత్తులకు మద్దతు ధర ఉండేలా, మధ్యతరగతి రైతులకు కేంద్ర ప్రభుత్వం ఒకేసారి రుణమాఫీ చేయాలన్నారు. లేబర్ కోడ్స్, విద్యుత్ సవరణ బిల్లు రద్దు చేయాలని అట్టడుగు వర్గాలపై అణిచివేతను అరికట్టాలని, ప్రజా ఉద్యమకారులపై నిర్బంధాన్ని ఆపాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో అంబాల మమత, గొల్లె రాదా, వసంత, ముద్రకోల యాదగిరి, రమ, రేణుక, షణ్ముఖం, సుబ్రహ్మణ్యం, శ్రీను, రాజ్ కుమార్, షఫీ, షహదా బేగం పాల్గొన్నారు.

కేంద్ర ప్రభుత్వ విధానాన్ని నిరసిస్తూ ర్యాలీ

కమలాపూర్ : కేంద్ర బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న రైతు కార్మిక ప్రజావ్యతిరేక విధానాలను నిరసనగా తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం బస్టాండ్ నుండి మార్కెట్ వద్దకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం హనుమకొండ జిల్లా ప్రధాన కార్యదర్శి రాములు మాట్లాడుతూ కేంద్ర బిజెపి ప్రభుత్వం రైతు కార్మిక ప్రజావ్యతిరేక విధానాలను అవలంభిస్తున్నదని మండిపడ్డారు. కేంద్రం అశాస్త్రీయంగా నిర్ణయించిన కనీస మద్దతుధరల కంటే తక్కువగా అమ్మడం వల్ల నాలుగు లక్షల కోట్లు నష్టపోతున్నారని మండిపడ్డారు. రైతులు పెట్టిన పెట్టుబడి రాక అప్పులు తీరక ఆత్మహత్యలు పాల్పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు ఎన్సీఆర్బి రిపోర్టు ప్రకారం వేట పదివేల మందికి పైగా రైతులు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని నివేదిక చెబుతున్నాయన్నారు. బిజెపి ప్రభుత్వానికి ప్రజలు గుణపాఠం చెప్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు దేవరాజు లత, కార్యకర్తలు ఏర్పాటు చందు, మౌనిక, ఏలియా, చంద్రమౌళి, సదానందం తదితరులు పాల్గొన్నారు.

కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీని గద్దె దించాలి

హసన్‌పర్తి : కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీని గద్దె దించాలని కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గుమ్మడిరాజుల రాములు అన్నారు. మండలంలో సీఐటీయూ మండల కమిటీ ఆధ్వర్యంలో సీఐటీయూ మండల కార్యదర్శి పుల్ల అశోక్ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. ముఖ్య అతిథిగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గుమ్మరాజు రాములు పాల్గొని మాట్లాడారు. కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి10 సంవత్సరాలు గడిచినా రైతు కార్మిక వర్గం, ప్రజల సమస్యలను పరిష్కరించలేదన్నారు. సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు కల్పిస్తామని చెప్పారని, నేటికీ ఉద్యోగాలు రాలేదన్నారు. నిరుద్యోగము గతంలో 30 నుండి 50 శాతం పెరిగిందని ఆయన అన్నారు. కేంద్ర ప్రభుత్వం పన్నుల వాటాను పెంచారని అన్నారు. సీఐటీయూ మండల కార్యదర్శి పుల్లా అశోక్ మాట్లాడుతూ కార్మికులు, కర్షకులు, రైతులు పోరాడి తెచ్చుకున్న చట్టాలను రద్దుచేసి వాటి స్థానాలలో వేరే చట్టాలు తెచ్చిందన్నారు. కనీస వేతనాలు నిర్ణయించే విధానానికి స్వస్తి పలికిందన్నారు. సమ్మె హక్కులను కలరాస్తుందని ఆయన అన్నారు. పెన్షన్స్, వెల్ఫేర్ బోర్డు నుండి నిర్వీర్యం చేస్తుందని ఆయన అన్నారు. 12 గంటల పని దినాన్ని రద్దుచేసి 8 గంటల పని దినాన్ని అమలు చేయాలని ఆయన అన్నారు. కనీస వేతనాలు నెలకు 26 వేల రూపాయలు ఇవ్వాలని ఆయన అన్నారు. కోట్ల మంది ప్రజలకు వర్తింపజేసే ఈపీఎఫ్ ను ప్రతినెల పదివేలకు పెంచాలన్నారు. ఈ కార్యక్రమంలో జనగాం శీను, సమ్మక్క, అనిఫా, అజీమా, వనజ, సతీష్, కుమారస్వామి, శ్రీధర్, పుల్ల అనిత, ఎఫ్ సి బా శిరీష, రాణి, సమ్మయ్య, ప్రభాకర్, స్వరూప, అమాలి సంఘం నుండి బాబు, రమేష్, రాజమౌళి, కన్నయ్య, రవి, కార్మికులు పాల్గొన్నారు.









జాతర సమన్వయంతో నిర్వహించాలి

- భక్తులకు సౌకర్యాలు అందుబాటులో ఉండాలి
- సమీక్షలో కలెక్టర్ సిక్తా పట్నాయక్



నవతెలంగాణ-ఆత్మకూరు

అగ్రంపహాడ్ సమ్మక్క-సారలమ్మ జాతరను అధికారులు సమన్వయంతో పనిచేసి విజయవంతం చేయాలని కలెక్టర్ సిక్తాపట్నాయక్ ఆదేశించారు. జాతర సమీపిస్తున్న తరుణంలో శుక్రవారం పనులపై కలెక్టర్ సమీక్షించారు. ముందుగా సమ్మక- సారలమ్మలను దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం జాతరలో ఏర్పాటు చేసిన స్నానపు ఘట్టాలు, పార్కింగ్ స్థలాలు, ఆర్టీసీ బస్టాండు, రోడ్లను పరిశీలించారు. అనంతరం వైద్యం, ఆర్అండ్‌బి, విద్యుత్, పంచాయతీ రాజ్, పోలీస్, ఎక్సైజ్ శాఖ, ఇరిగేషన్ శాఖ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులకు సౌకర్యార్థం ఇబ్బంది కలగకుండా ఏడు చోట్ల స్నానపు ఘట్టాలు నిర్మించామని ఆర్అండ్‌బి డీఈ కలెక్టర్ కు వివరించారు. అగ్రంపహడ్ జాతర చుట్టూ ఉన్న రోడ్లకు మరమ్మతులు పూర్తయ్యాయని, కమాండ్ కంట్రోల్ రూమ్ సిద్ధం అవుతోందని, గద్దెల వద్ద టైల్స్ వేశామని చిన్నచిన్న రిపేర్ పనులు కూడా పూర్తయ్యాయని పంచాయతీరాజ్ డిఇ లింగారెడ్డి చెప్పారు. పరకాల ఏసీపీ కిశోర్‌కుమార్ మాట్లాడుతూ ఈ సంవత్సరం జాతరలో 100 సిసి కెమెరాలు, 450 మంది పోలీసులతో బందోబస్తు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. జాతర పరిసరాల్లో 80శాతం లైటింగ్ పనులు పూర్తి అయ్యాయని ఏఈ రవికుమార్ తెలిపారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ ఆయా శాఖల్లో మిగిలిన పనులను ఒకటి రెండు రోజుల్లో పూర్తి చేయాలని అయా శాఖల అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో శ్రీనివాస్, ఎంపిడిఓ శ్రీనివాస్ రెడ్డి, ఇరిగేషన్ ఎఇ జ్యోతిరాణి, పిఆర్ లతా, సిఐలు ఆర్ సంతోష్, రవి రాజు, జాతర కమిటీ చైర్మన్ శీలం రమేష్ యాదవ్, జిల్లా నాయకులు బోరిగం స్వామి, మాదాసి ఏలియా, అసిస్టెంట్ శ్రీనివాస్ పాల్గొన్నారు.

డ్రైవర్లకు నష్టంచేసే హిట్‌అండ్‌రన్ సెక్షన్‌లు రద్దుచేయాలి

- ఉచిత బస్సు ప్రయాణంతో నష్టపోతున్న ఆటో డ్రైవర్ల కుటుంబాలను ఆదుకోవాలి
- ట్రై సిటీ రవాణా కార్మికుల కార్యాచరణ నిర్వాహకులు గాదె ప్రభాకర్‌రెడ్డి



నవతెలంగాణ-హన్మకొండ

జాతీయ కార్మికుల సంఘాల పిలుపు మేరకు శుక్రవారం దేశవ్యాప్త కార్మిక సమ్మె గ్రామీణ రవాణా భారత్ బంద్ విజయవంతమైంది. ఆటో, స్కూల్‌బస్, క్యాబ్, డ్రైవర్లు పెద్ద ఎత్తున గ్రామీణ రవాణారంగం బంద్‌లో స్వచ్ఛందంగా పాల్గొన్నారు. హన్మకొండ నగరంలో ఆటోలు స్వచ్ఛందంగా బంద్ నిర్వహించారు. హనుమకొండ ట్రై సిటీలో డ్రైవర్స్ యూనియన్ ఆధ్వర్యంలో అంబేద్కర్ సెంటర్ నుండి కలెక్టరేట్ వరకు ర్యాలీ నిర్వహించి కలెక్టర్ కార్యాలయం ఎదుట నిరసన ధర్నా నిర్వహించారు. అనంతరం ఏఐఆర్‌టిడబ్ల్యూఎఫ్ జిల్లా అధ్యక్షులు గాదె ప్రభాకర్‌రెడ్డి, జిల్లా కార్యదర్శి బొల్లారం సంపత్‌లు మాట్లాడుతూ మోడీ నేతత్వంలోని ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలతో రోడ్డు రవాణా రంగం తీవ్ర సంక్షోభంలో కొట్టుమిట్టాడుతోందని అవేదన వ్యక్తం చేశారు. పెట్రోలు, డీజిల్ ధరలు విపరీతంగా పెరగడంతో పాటు ఇన్సూరెన్స్ ప్రీమియం భారీ పెంపుదల, కేంద్ర ప్రభుత్వం టోల్ గేట్ల స్థానంలో జిపిఎస్ విధానాన్ని తీసుకురావడం ద్వారా లక్షలాది వాహన డ్రైవర్లపై పెనుభారంపడే పరిస్థితి ఏర్పడిందని కేంద్ర బీజేపీప్రభుత్వం అనుసరిస్తున్న విధానాల వల్ల డ్రైవర్లకు తీవ్రనష్టం వాటిల్లిందన్నారు. డ్రైవర్లకు నష్టం చేసే భారతీయ న్యాయసంహిత ప్రమాదకరమైన చట్టాన్ని వెంటనే రద్దు చేయాలని, రోడ్డు రవాణారంగాన్ని రక్షించాలని ,రోడ్డు రవాణా కార్మికులకు సామాజికభద్రత చట్టాన్ని రూపొందించాలని డిమాండ్ చేశారు.

ఆర్థిక ఇబ్బందులు భరించలేక ఇప్పటివరకు దా దాపు 20 మంది ఆటో డ్రైవర్లు రాష్ట్రవ్యాప్తంగా ఆత్మహత్య చేసుకున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఆటోడ్రైవర్లకు ప్రతి నెలా రూ.4500లు జీవన భృతి ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు. రవాణా రంగ కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని, మూడు నెలల పాటు ఆటోల మీద ఈఎంఐ మారిటోరియం ప్రకటించాలని, ఆటో డ్రైవర్ల ఇన్సూరెన్స్ ప్రభుత్వమే భరించాలని, ప్రమాద బీమా రూ.5 లక్షలు, ఆరోగ్యశ్రీ ద్వారా రూ.10 లక్షల ఉచిత వైద్యం మొత్తం రవాణా కార్మికులకు వర్తింపజేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు సుధాకర్ ఉమ్మడి వరంగల్ జిల్లా ఆటో జాక్ కన్వీనర్ ఎండి.అంశవల్లి, జాక్ సలహాదారులు చిర్ర రమేష్ గౌడ్, బండి లింగయ్య, దేవర మల్లేశం ,ఉమ్మడి వరంగల్ జిల్లా స్కూల్ బస్సు అధ్యక్షులు దొడ్డిపాటి సారయ్య, కార్యదర్శిభాస్కర్, ఆర్గనైజర్ అశోక్, బెనర్జీ, టాక్సీ రాష్ట్ర నాయకులు నాగరాజు, జిల్లా అధ్యక్షులు ఇబ్రహీం, తెలంగాణ స్కూల్ బస్ యూని యన్ కార్యదర్శి మాదాసి విజయకుమార్, కాజీపేట మండల అధ్యక్షులు గడ్డం శ్రీను, ఇంద కర్నాకర్, నాయకులు మటెడ ఐలయ్య, సుమన్, సంపత్, కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

క్రైస్తవులపై దాడులు హేయమైన చర్య

నవతెలంగాణ-స్టేషన్‌ఘనపూర్



లౌకిక దేశంలో మతంపేరిట, క్రైస్తవులపై మారణహోమం సృష్టించడం హేయమైన చర్యగా మండల పాస్టర్ల సంఘం సీనియర్ నాయకులు రెవరెండ్ డాక్టర్ నిర్మల్ జ్యోతి అభివర్ణించారు. శుక్రవారం మండల కేంద్రంలో మండల పాస్టర్ల ఫెలోషిప్ ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ శంకరపల్లి మండలం జన్‌వాడ గ్రామంలోని మెథడిస్ట్ చర్చ్ ఆవరణలో క్రైస్తవులపై ఆర్‌ఎస్‌ఎస్, బీజేపీ, బజరంగ్ దళ్, మత చాందసవాదులు విచక్షణ రహితంగా జరిపిన దాడిని ఖండిస్తున్నామన్నారు. దాడిలో పాల్గొన్న 300 మందిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రపంచంలో అతిపెద్ద ప్రజాస్వామిక దేశమైన భారతదేశంలో ఇలాంటి సంఘటనలు చోటు చేసుకోవడం బాధాకరమన్నారు. ఈ కార్యక్రమంలో బీస్పి జిల్లా ఇంచార్జీ డా.తాళ్ళపల్లి వెంకటస్వామి, నియోజక వర్గ యూత్ ఇంచార్జీ మారేపల్లి ప్రసాద్ బాబు, రెవ డాక్టర్ బాలస్వామి, రెవ కె.దేవవరం. రెవ సీహెచ్. తిమోతి, ఎమ్మార్పీఎస్ నాయకులు గుర్రం నవీన్,స్వేరో నాయకులు మాదారపు విజయ్ పాల్గొన్నారు.

ధర్దేపల్లిలో హైమాక్స్ లైట్ల ఏర్పాటు

నవతెలంగాణ-పాలకుర్తి



గ్రామాల్లో చీకటి లేకుండా, వెలుతురు ఉండే విధంగా హైమాక్స్ లైట్లు ఏర్పాటు చేస్తున్నామని జిల్లా కోఆప్షన్ సభ్యులు ఎండి మదర్ తెలిపారు. శుక్రవారం మండలంలోని దర్దేపల్లిలో జెడ్పీ కో-ఆప్షన్ సభ్యులు ఎండి మదర్ జిల్లా పరిషత్ ద్వారా లక్ష రూపాయల నిధులతో దండెమ్మ ఆలయం వద్ద ఏర్పాటు చేసిన హైమాక్స్ లైట్లను దర్దేపల్లి ప్రత్యేక అధికారి, తహసిల్దార్ తీరందాస్ వెంకటేశంతో కలిసి మదర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా మదర్ మాట్లాడుతూగ్రామాల అభివృద్ధి కోసం జిల్లాపరిషత్ నిధులను కేటాయిస్తున్నామని తెలిపారు. దండెమ్మ ఆలయం వద్ద హైమాక్స్ లైట్లు ఏర్పాటు చేయడం అభినందనీయమని గ్రామస్తులు మదర్ కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ మంద వీరలక్ష్మి సోమయ్య, మాజీ సర్పంచ్ ఇమ్మడి ప్రకాష్, పంచాయతీ కార్యదర్శి జయశ్రీతో పాటు పంచాయతీ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

అరెస్ట్ చేసిన వారిని కోర్టులో హాజరు పరచాలి

నవతెలంగాణ-బయ్యారం



సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శి కామ్రేడ్ అశోక్, గోపి, మరో ఇద్దరు సభ్యులను అక్రమంగా అరెస్టు చేయడాన్ని ఖండిస్తూ సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ ఆధ్వర్యంలో శుక్రవారం మండలంలోని గంధంపల్లిలో, వెంకట్రాంపురంలో రాస్తారోకో, నిరసన కార్యక్రమం చేపట్టారు. సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి కామ్రేడ్ అశోక్, వరంగల్ జిల్లా కార్యదర్శి గోపి, ఇద్దరు దళసభ్యుల్ని అక్రమంగా అరెస్టు చేయడాన్ని సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ బయ్యారం సబ్ డివిజన్ కమిటీ తీవ్రంగా ఖండిస్తుందని, వారికి ఎలాంటి ప్రాణహాని తలపెట్టకుండా వెంటనే కోర్టులో హాజరు పరచాలని డిమాండ్ చేశారు. ఈ నిరసన కార్యక్రమాన్ని ఉద్దేశించి జిల్లా నాయకులు నందగిరి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ కామ్రేడ్ అశోక్ సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ అజ్ఞాత దళాల్లో చేరి నాటి నుండి నేటి వరకు ఆదివాసీల అణగారిన ప్రజల హక్కులకై వాళ్ళ సమస్యల పరిష్కారానికి నిరంతర పోరాటాలు నిర్వహిస్తున్న కామ్రేడ్స్ అశోక్, గోపి తదితరులను వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అరెస్టు చేసిన సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శి కామ్రేడ్ అశోక్, వరంగల్ జిల్లా కార్యదర్శి కామ్రేడ్ గోపన్న, పుల్లన్న తదితరులను వెంటనే కోర్టులో హాజరు పరచాలని సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ జిల్లా కార్యదర్శి గౌని ఐలయ్య డిమాండ్ చేశారు. కామ్రేడ్ పుల్లన్నను 15న అర్ధరాత్రి పోలీసులు మిర్యాలపెంటలో ఆయన ఇంటివద్ద అదుపులోకి తీసుకున్నారని, గూడూరు మండలంలో కామ్రేడ్ జోగా రణధీర్‌ను, బయ్యారం మండలం కొత్తగూడెంలో భాస్కర్‌ను పోలీసులు అరెస్టు చేశారని తెలిపారు.కామ్రేడ్స్అశోక్, గోపన్న లను పోలీసులు అరెస్టు చేసి రెండు రోజులు గడుస్తున్నా ఇంత వరకు కోర్టు ముందు హాజరు పర చలేదని వారికి ఎలాంటి హాని తలపెట్టకుండా వెంటనే కోర్టుకు హాజరు పరచాలని డిమాండ్ చే శారు. అదే విధంగా పోలీసులు అదుపులోకి తీసుకున్న కామ్రేడ్స్ పుల్లన్న, జోగా రనధీర్, భాస్కర్లను వెంటనే విడుదల చేయాలని కోరారు.

చిన్నగూడూరు : అజ్ఞాత నాయకులు సీపీఐ (ఎంఎల్) రాష్ట్ర కార్యదర్శి వజ్జయ్య అలియాస్ అశోక్, వరంగల్ జిల్లా కార్యదర్శి దానసరి సమ్మయ్య అలియాస్ గోపిలను పోలీసులు అరెస్టు చేశారని వెంటనే కోర్టులో హాజరుపరచాలని అఖిలభారత ప్రగతిశీల జిల్లా అధ్యక్షులు బండపల్లి వెంకటేశ్వర్లు శుక్రవారం ఒక ప్రకటనలో కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహబూబాబాద్, ఖమ్మం మధ్య ప్రాంతంలో పోలీసులు అరెస్టు చేశారన్నారు. వాళ్లకు ఎలాంటి ప్రాణా హని తలపెట్టకుండా కోర్టులో హాజరు పరచాలని కోరారు.

టపాసులు కాల్చి సంబరాలు చేసిన కాంగ్రెస్ శ్రేణులు

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

బీసీ కుల గణన కోసం తీర్మానం ప్రవేశపెట్టిన సందర్భంగా కాంగ్రెస్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం స్థానిక ఆర్టీసీ చౌరస్తాలో టపాసులు కాల్చి సంబరాలు చేశారు. ఈ సందర్భంగా ఓబీసీ జిల్లా అధ్యక్షులు లోకుంట్ల ప్రవీణ్ నాయకులు ఉడుత రవి తదితరులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన తర్వాత కాంగ్రెస్ అనేక సంక్షేమ పథకాలు అమలుపరుస్తుందన్నారు. బీసీ కుల గణను అసెంబ్లీలో తీర్మానం ప్రవేశపెట్టడాన్ని హర్షించదగ్గ విషయంగా పేర్కొన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్‌కు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు మోటె శ్రీనివాస్, ఆకుల లక్ష్మయ్య, నాగరాజు, మోర్తాల ప్రభాకర్, బస్వగాని అనిల్ తదితరులు పాల్గొన్నారు.

ఎస్సైని మర్యాదపూర్వకంగా కలిసిన కాంగ్రెస్ శ్రేణులు

నవతెలంగాణ-చిన్నగూడూరు



మండల కేంద్రంలోని పోలీస్‌స్టేషన్లో బాధ్యతలు స్వీకరించిన ఎస్సై ఝాన్సీని శుక్రవారం కాంగ్రెస్ మండల నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించి శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా ఎస్సై ఝాన్సీ మాట్లాడుతూ శాంతి భద్రతల పరిరక్షణకు ప్రతీ ఒక్కరు సహకరించాలని కోరారు. సమస్యల పరిష్కారం కోసం నేరుగా పోలీస్‌స్టేషన్‌కు రావాలని కోరారు. కలిసిన వారిలో కాంగ్రెస్ మండల మహిళా అధ్యక్షురాలు శోభ, రామ, మండలపార్టీ అధ్యక్షులు వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శిలు నగేష్ గౌడ్, కిరణ్, సుధాకర్, మైనార్టీ సెల్ అధ్యక్షులు జాంగిర్ పాషా,ఎస్సీసెల్ అధ్యక్షులు వెంకన్న, ఎస్సీసెల్ అధ్యక్షులు ఆదం, కిసాన్‌సెల్ అధ్యక్షులు బిక్షపతి, సేవాలాల్ మండల అధ్యక్షులు మోహన్, యూత్ మండల అధ్యక్షుడు వెంకన్న, వర్కింగ్ ప్రెసిడెంట్ జీవన్, జిల్లా యువజన నాయకులు రంజిత్ రెడ్డి, శ్రీను, యాకన్న, ఉప్పలయ్య తదితరులు ఉన్నారు.

గార్ల-బయ్యారం సీఐగా రవి కుమార్

నవతెలంగాణ-బయ్యారం



గార్ల-బయ్యారం సిఐగా భూక్య రవి కుమార్ శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. గతంలో పని చేస్తున్న కోట బాబురావు బదిలీ కాగా నూతన సీఐగా రవి కుమార్ బాధ్యతలు చేపట్టారు.

ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన ఉండాలి

- ఏపీజీవీబీ మేనేజర్ అల్లాడ సుజాత

నవతెలంగాణ-తొర్రూరు రూరల్



ప్రస్తుత కాలంలో ప్రతీఒక్కరూ ఆర్థిక అక్షరాస్యతను కలిగి ఉండాలని ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస్ బ్యాంక్ తొర్రూరు మేనేజర్ అల్లాడ సుజాత అన్నారు. శుక్రవారం మండలంలోని కర్కాల గ్రామంలో ఆర్థిక అక్షరాస్యత పై అవగాహన కల్పించారు. అనంతరం మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ పొదుపును పాటించి ఆర్థికంగా అభివృద్ధి సాధించాలన్నారు. బ్యాంకులో ఉన్న అన్ని పథకాలు, బ్యాంక్ అకౌంట్ వలన ఉపయోగాలు, లోన్ రీ పేమెంట్, ఇన్సూరెన్స్ పథకాలు, డిజిటల్ పేమెంట్స్ యొక్క ప్రాముఖ్యతతో పాటు ఐదు సూత్రాలను క్షుణ్ణంగా వివరించారు. ప్రతి ఖాతాదారుడు పీఎం జీవనజ్యోతి బీమా 436, సురక్ష బీమా 20తో భీమా తీసుకోవాలన్నారు. ఎస్బిఐ లైఫ్ ఇన్సూరెన్స్ ప్రతి ఏడాది 1000 రూపాయలు చెల్లిస్తే 20 లక్షల ప్రమాద బీమా కింద బ్యాంకులు అందజేస్తాయని తెలిపారు. రైతు, బంగారం రుణాలను సకాలంలో రెన్యువల్ చేసుకోవాలని, బ్యాంకులు అందిస్తున్న సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో బ్యాంకు ఫీల్డ్ ఆఫీసర్ మహేందర్, బ్యాంక్ మిత్ర పొడిశెట్టి శారద తదితరులు పాల్గొన్నారు.

సైనిక్ స్కూల్ తరలించొద్దు : ఎమ్మెల్యే కడియం శ్రీహరి

నవతెలంగాణ-స్టేషన్‌ఘనపూర్

నియోజకవర్గానికి మంజూరైన సైనిక్ స్కూల్‌ను తరలించవద్దని, వెంటనే నిర్మాణం చేపట్టాలని శుక్రవారం జరిగిన అసెంబ్లీ సమావేశాల్లో స్టేషన్‌ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి ప్రస్తావించారు. నియోజకవర్గ పరిధిలో ధర్మసాగర్ మండలం ఎల్కుర్తి గ్రామంలో సైనిక్ స్కూల్ ఏర్పాటుకై తాను డిప్యూటీ సీఎంగా ఉన్నపుడు అప్పటి డిఫెన్స్ మంత్రి దృష్టికి తీసుకెళ్ళానని, 2016లో ప్రభుత్వ అనుమతి వచ్చిందని, 2017లో అగ్రిమెంట్ కూడా జరిగిందని, 49ఎకరాల 30గుంటల భూమి కేటాయింపు ప్రక్రియ పంపించామని గుర్తు చేశారు. కాగా స్టేషన్‌ఘనపూర్‌కు మంజూరైన సైనిక్ స్కూల్ తరలించి సికింద్రాబాద్ కంటోన్మెంట్ తరలించేట్లు తెలుస్తోందన్నారు. ఇటీవల కేంద్ర ప్రభుత్వం దేశవ్యాప్తంగా వంద సైనిక్ స్కూళ్లను ఏర్పాటు చేయాలని నిర్ణయించిందని, మనందరం కొట్లాడితే 3నుంచి 4సైనిక్ స్కూళ్ల తెలంగాణ రాష్ట్రానికి వచ్చే అవకాశం ఉంటుందన్నారు. అంతేగాకుండా మడికొండ, రాంపూర్, ధర్మసాగర్ మండలాల మధ్యనున్న 30 ఎకరాల్లో ఉన్న డంపింగ్ యార్డు తొలగించాలని, మడిపల్లి-జయగిరి ప్రాంతంలో 150ఎకరాల స్థలం ఉందని అక్కడికి డంపింగ్ యార్డు మార్చాలని సూచించారు. లేదంటే అక్కడ సాగు, త్రాగు నీరు కలుషితమవడమే గాకుండా, భూగర్భ జలాలు అడుగంటిపోయే ప్రమాదం ఉందన్నారు. అధికారిక చిహ్నంలో కాకతీయ కళా తోరణం, చార్మినార్ తొలగించ వద్దని సూచించారు.

కాంగ్రెస్ పాలనలోనే యాదవులకు గుర్తింపు

- ఆలయ మాజీ చైర్మన్ కృష్ణమూర్తి యాదవ్

నవతెలంగాణ-పాలకుర్తి



కాంగ్రెస్ పాలనలో యాదవులకు ప్రత్యేక గుర్తింపు దక్కిందని శ్రీ సోమేశ్వర లక్ష్మీనరసింహస్వామి ఆలయ మాజీ చైర్మన్ చిలువేరు కృష్ణమూర్తి యాదవ్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో కాంగ్రెస్ బీసీ సెల్ మండలాధ్యక్షుడు బైకానీ ఐలేష్ యాదవ్‌తో కలిసి ఆయన మాట్లాడుతూ బీసీల సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ కృత నిశ్చయంతో ఉందన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం బీసీలను విస్మరించిందని, అనిల్ యాదవ్‌ను రాజ్యసభ సభ్యుడిగా ఎంపిక చేయడం అభినందనీయమని, యాదవులను గుర్తించడం పట్ల కృతజ్ఞతలు తెలిపారు. పార్లమెంటు ఎన్నికల్లో యాదవులు పార్టీకి అండగా నిలిచి, యాదవుల సత్తా చూపించాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పాలకుర్తి పట్టణ మాజీ అధ్యక్షులు సలేంద్ర వెంకన్న, యాదవ్, సలేంద్ర సంపత్ యాదవ్, పట్టణ యూత్ అధ్యక్షులు కత్తుల నరేష్ యాదవ్, చిలువేరు మహేందర్ యాదవ్, జిట్టబోయిన యాకయ్య యాదవ్, సలేంద్ర సందీప్ యాదవ్, చిలువేరు సాయి యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

ఐక్య పోరాటాల ద్వారానే హక్కుల సాధన









- సమ్మె, గ్రామీణ బంద్ విజయవంతం

పాలకుర్తి రూరల్ : కార్మికుల హక్కుల సాధన కోసం సంఘటితంగా పోరాడాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు సింగారపు రమేష్, సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి చిట్యాల సోమన్న, రైతు సంఘంజిల్లా ఉపాధ్యక్షులు మాచర్ల సారయ్యలు అన్నారు. శుక్రవారం పాలకుర్తి నియోజకవర్గం కేంద్రంలో దేశవ్యాప్త కార్మికుల సమ్మె, గ్రామీణ భారత్ బంద్‌ను పురస్కరించుకొని గుడివాడ చౌరస్తా నుండి రాజీవ్ చౌరస్తా వరకు ప్రజాసంఘాల ఆధ్వర్యంలో భారీగా ర్యాలీ తీశారు. అనంతరం వారు పాల్గొని మాట్లాడుతూ కేంద్రంలోని మోడీ ప్రభుత్వం తొమ్మిది సంవత్సరాలుగా కార్మిక చట్టాలను కాలరాస్తూ నాలుగు లేబర్ కోడ్‌లుగా మార్చిందని మండిపడ్డారు.ఇప్పటికైనారద్దు చేసిన కార్మిక చట్టాలను అమలు చేయాలని డిమాండ్ చేశారు.ఉపాధి హామీ పథకాన్ని రద్దు చేయాలని బిజెపి ప్రభుత్వం కుట్రలు పంన్నుతోందని, ఉపాధి హామీ పథకాన్ని పట్టణాలకు విస్తరించేందుకు నిరాకరిస్తూ ప్రతి వ్యక్తికి 200 రోజుల పని కల్పిస్తూ 600 రూపాయలు రోజువారి వేతనం ఇవ్వాలన్నారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు సోమసత్యం,తెలంగాణ గ్రామ పంచాయతీ వర్కర్స్ అండ్ హెల్పర్ యూనియన్ జిల్లా అధ్యక్షులు బత్తిని వెంకన్న, తెలంగాణ రజక వృత్తిదారుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఏదునూరి మదార్,జిల్లా నాయకులు బసవ రామచంద్రం, నూనె ముంతల యాకన్న, పి.రమేష్, మాసం పెళ్లి నాగయ్య, పనికెర రాజు, ఎడ్ల బిక్షపతి, మంద సంపత్, రాము, అంబటి సోమయ్య, కుమార్, కే.సోమన్న, పి.రమేష్, సుందర్, పరశురాములు, ముస్కు ఇంద్రారెడ్డి, పరశురాములు, ఇంటి వెంకట్ రెడ్డి, తూర్పాటి సారయ్య, కొంగరి సుధాకర్, వెంకన్న,శ్రీను, ఐలయ్య, సాంఘీకర్బాకర్, జి.సుశీల, ఏ.ఎల్లమ్మ, సిహెచ్. యాకమ్మ, సోమయ్య, సైదులు, ఉపేంద్ర, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

స్టేషన్‌ఘనపూర్ : బీజేపీ అనుసరిస్తున్న రైతు, కార్మిక విధానాలను నిరసిస్తూ దేశ వ్యాప్తంగా చేపట్టిన సమ్మెలో భాగంగా డివిజన్ కేంద్రంలో శుక్రవారం సీపీఎం పార్టీ శ్రేణులు,వివిధ రంగాల కార్మికులు, రైతులు, సీఐటీయూ,ఏఐకేఎస్,ఏఐఏడబ్ల్యుయూ,జేఏడియూ ప్రజా సంఘాల ఆధ్వర్యంలో స్థానిక రైల్వేస్టేషన్ నుంచి బస్టాండ్ వరకు భారీ ర్యాలీ నిర్వహించి, కేంద్ర ప్రభుత్వ తీరుపై వ్యతిరేక నినాదాలు చేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి కొడేపాక యాకయ్య అధ్యక్షతన వహించగా మత్స్యకార్మిక సంఘం జిల్లా కార్యదర్శి మునిగెల రమేష్, గొర్రెల మేకల పెంపకం దార్ల సంఘం జిల్లా కార్యదర్శి సాదం రమేష్ మాట్లాడుతూ కేంద్రంలోని మోడీ ప్రభుత్వం దేశవ్యాప్తంగా మతోన్మాదాన్ని రెచ్చగొడుతూ ప్రజలను సమస్యలు పట్టించుకోకుండా తప్పుదారి పట్టిస్తున్నదని విమర్శించారు. వ్యాపారస్తులు, సామాన్య ప్రజానీకం రైతులు, విద్యార్థులు, నిరుద్యోగులు, యువత, మహిళలు అనేక రకాల సమస్యలతో సతమతమవుతున్నారని ఇదేమీ పట్టించుకోకుండా,కార్పొరేట్‌శక్తులకు దేశ సంపదను కట్టబెడుతున్నదని ధ్వజమెత్తారు.రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వానికి వత్తాసు పలుకుతూ రాష్ట్రంలో కార్మికులకు ప్రజలకు గతంలో ఇచ్చిన హామీలు అమలు చేయకుండా నిర్లక్ష్యం చేస్తున్నదని తెలిపారు.నిరంతరం ప్రజా సమస్యలపై పోరాటం చేస్తున్న సిపిఎం పార్టీని బలోపేతానికి అందరూ సహకరించాలని కోరారు. ఈ ర్యాలీలోగ్రామపంచాయతీ యూనియన్ నాయకులు గుర్రం లాజర్, బోసురాజు, కుంభం రాజు, వేణు, రైతు సంఘం ఘనపూర్, జఫర్గడ్ మండల కార్యదర్శిలు లింగన బోయిన కుమారస్వామి, నక్క యాకన్న, యార మోహన్, వ్యాకాస జిల్లా సహాయ కార్యదర్శులు వడ్లకొండ సుధాకర్, పోలాసు కిష్టయ్య, కేజీకేఎస్ మండల కార్యదర్శి సట్ల రాజు, సీఐటీయూ జఫర్గడ్ మండల కార్యదర్శి యాతం సమ్మన్న, బిల్డింగ్ వర్కర్స్ నాయకులు గుర్రం వెంకటనర్సు, బూశెట్టి రాంబాబు, హమాలీ వర్కర్స్ యూనియన్ నాయకులు వెలిశాలరాజు, ఆటో యూనియన్ మండల కార్యదర్శి బొంకురి రామచంద్రు, జాడు ఘనపూర్, చిల్పూర్ మండల అధ్యక్షులు గుర్రం మధు, ఎడ్ల ఎల్లయ్య, పశుమిత్రలు కూనూర్ స్వప్న, జోత్స్న, స్వప్న కేవీపీఎస్ మండలాధ్యక్షులు చిలుముల భాస్కర్, వివిధ ప్రజా సంఘాల నాయకులు ఎండి యాకూబ్ పాషా, సాదం రాజు, సాదం పరమేష్, రామరాజు తదితరులు పాల్గొన్నారు.

మరిపెడ : కేంద్ర బిజెపి ప్రభుత్వం కార్పొరేట్ సంస్థలకు భారతదేశ ఆర్థిక సర్వభౌమ అధికారాన్ని కట్టబెడుతుందని, అంతేగాక దేశంలో మతతత్వ విధానాలను అమలు చేస్తూ రైతు, వ్యవసాయ కార్మిక, అసంఘటితరంగా కార్మికుల, స్కీం వర్కర్ల వ్యతిరేక చట్టాలను రద్దు చేయాలని, లేకుంటే పార్లమెంటు ఎన్నికల్లో బిజెపి ప్రభుత్వాన్ని గద్దెదించుతామని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం మహబూబాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి అలవాల వీరయ్య అన్నారు. శుక్రవారం దేశవ్యాప్త కార్మికుల సమ్మెలో భాగంగా మరిపెడలో బంద్ నిర్వహించారు. అంగన్వాడిలు, ఆశ వర్కర్లు, మున్సిపాలిటీ కార్మికులు, భవన నిర్మాణ కార్మికులు, పశుమిత్ర కార్మికులు, ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్లు, గ్రామపంచాయతీ ఉద్యోగులు, ఇతర సంఘీతంగా కార్మికులు భారీ ఎత్తున సమ్మెలో పాల్గొన్నారు. ముందుగా స్థానిక ప్రభుత్వ ఆస్పటల్ నుండి కార్గిల్ సెంటర్ మీదుగా రాజీవ్ గాంధీ బొమ్మ నుంచి బస్టాండ్ సెంటర్ వరకు కార్మికుల భారీ ప్రదర్శన నిర్వహించారు. అనంతరం బస్టాండ్ సెంటర్‌లో జరిగిన రాస్తారోకో నిర్వహించారు. అనంతరం అలవాల వీరయ్య మాట్లాడుతూ పనికి తగ్గ వేతనం ఇవ్వాలని సుప్రీంకోర్టు సూచనలను సైతం లెక్కచేయకుండా కేంద్ర ప్రభుత్వం కార్మికుల శ్రమను దోచుకుంటుందని వీరయ్య ఆవేదన వ్యక్తం చేశారు. ఈకార్యక్రమంలో సీఐటీయూ మండల కన్వీనర్ దుండి వీరన్న, అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సీఐటీయూ) జిల్లా అధ్యక్షురాలు బెస్త సంపూర్ణ, బిల్డింగ్ అండ్ అదర్ కన్స్ట్రక్షన్ జిల్లా అధ్యక్షులు కొండ ఉప్పలయ్య, ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా కన్వీనర్ వడ్లకొండ ఉపేంద్ర, సీపీఐ మండల కార్యదర్శి మారగానీ బాలకృష్ణ, కేవీపీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు జిన్నాల చ్చయ్య వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు బాణాల రాజన్న, పశు మిత్ర సీఐటీయూ అనుబంధ సంఘం నాయకురాలు ఎం.పుష్పాంజలి, అంగన్వాడి ప్రాజెక్టు నాయకురాలు కుమ్మరికుంట్ల జ్యోతి, ఆశ వర్కర్ల మండలాధ్యక్షురాలు ఆసియా, కోశాధికారి సునీత, మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ సీఐటీయూ నాయకులు కేలోతు శ్రీనివాస్, బి. నాగేశ్వరరావు,ట్రేడ్ యూనియన్, ప్రజా సంఘాల నాయకులు గుండగాని మధుసూదన్, వెంకటేష్, యాదగిరి, ముత్తయ్య, షరీఫ్, నందిపాటి వెంకన్న, అల్లి శ్రీనివాస్ రెడ్డి, జనక సైదులు, జామ్మూర్తి, లక్ష్మారెడ్డి, వీర బాబు తదితరులు పాల్గొన్నారు.

చిన్నగూడూరు : కేంద్ర ప్రభుత్వం కార్మిక, విద్యార్థి, రైతు వ్యతిరేక విధానాలను ఉపసంహరించుకోవాలని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు పట్ల మధు, రైతు సంఘం మండల కార్యదర్శి సుధాకర్, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు లింగన్న కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం మండల కేంద్రంలోని దాశరధి ప్రాంగణంలో సీఐటీయూ, రైతు సంఘం, వ్యవసాయ కార్మిక సంఘం, అంగన్వాడి యూనియన్ ఆధ్వర్యంలో కార్మిక సమ్మె, గ్రామీణ బంద్‌లో భాగంగా దాశరధి సెంటర్ నుండి అంబేద్కర్ సెంటర్ వరకు ర్యాలీ నిర్వహించి రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశ రాజధానిలో లక్షల సంఖ్యలో రైతులు చేరుకోని నిరసనలు చేస్తున్నారని, మోదీ రైతులపై తీవ్ర నిర్బంధాన్ని ప్రయోగిస్తుందని మండిపడ్డారు. ఈ కార్యక్రమం ఆయా సంఘాల నాయకులు సులోచన, సుశీల, లచ్చమ్మ, మమత, మంజుల, వెంకన్న, ఐలయ్య, యాకన్న, గణేష్,మహేష్, అంగన్వాడి టీచర్, ఆయాలు తదితరులు పాల్గొన్నారు.

బయ్యారం : అఖిలపక్ష కార్మిక సంఘాల ఆధ్వర్యంలో జరగనున్న దేశవ్యాప్త కార్మిక సమ్మె సందర్భంగా మండల కేంద్రంలో బస్టాండ్ సెంటర్‌లో మానవహారం, గ్రామీణ బంద్‌లో అఖిలపక్ష పార్టీల నాయకులు పాల్గొన్నారు. మండలంలోని గంధంపల్లిలో అఖిలపక్ష కార్మిక సంఘాల ఆధ్వర్యంలో జరిగిన దేశవ్యాప్త కార్మిక సమ్మె, గ్రామీణ బంద్ సందర్భంగా కొత్తపేట గ్రామపంచాయతీ గంధంపల్లిలో బస్టాండ్ సెంటర్‌లో ధర్నా నిర్వహించారు. శుక్రవారం దేశ వ్యాప్తంగా జరిగే కార్మికుల సమ్మె, గ్రామీణ బంద్‌కు అఖిలపక్ష పార్టీలు సంపూర్ణ మద్దతు ప్రకటించింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి నాయకులు మాట్లాడుతూ కార్మికులు అనేక సమస్యల పై పోరాటం చేస్తున్నారని, కానీ కేంద్ర ప్రభుత్వం మాత్రం కార్మికహక్కులను కాలరాస్తు, వారి సంక్షేమానికి ఏ మాత్రం ఉపయోగపడక వారి శ్రమను నిలువునా దోపిడీ చేస్తుందని విమర్శించారు.

గార్ల : కార్మికుల హక్కులను పణంగా పెట్టి దేశ, విదేశీ కార్పొరేట్ సంస్థలకు అనుకూల నిర్ణయాలు తీసుకుంటున్న కేంద్రంలోని బిజెపి ప్రభుత్వాన్ని రానున్న పార్లమెంట్ ఎన్నికలలో తరిమి కొట్టాలని అఖిలపక్ష నాయకులు కట్టె బోయిన శ్రీనివాస్, జి.సక్రు, ఎంపిటీసి మాళోత్ వెంకట్ లాల్‌లు అన్నారు. కేంద్రం బిజెపి ప్రభుత్వం ప్రజావ్యతిరేక విధానాలను నిరసిస్తూ కార్మిక, రైతు సంఘాల ఐక్య కార్యచరణ ఇచ్చిన దేశ వ్యాప్త సార్వత్రిక సమ్మె పిలుపులో భాగంగా సిఐటియు అనుబంధ కార్మిక సంఘాల అధ్వర్యంలో శుక్రవారం పట్టణ పురవీధులలోభారీ ప్రదర్శన, ర్యాలీ నిర్వహించారు. ఈ సమ్మెకు సంపూర్ణ మద్దతు తెలుపుతూ అఖిలపక్ష నాయకులు ప్రదర్శన, సమ్మెలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్థానిక నెహ్రూ సెంటర్‌లో కందునూరి శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన సభలో వారు మాట్లాడుతూ గత 10 సంవత్సరాలలో బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న ఆర్థిక, మతతత్వ విధానాల ఫలితంగా ప్రజల జీవన ఆదాయం పడిపోయి పేదల సంఖ్య పెరిగిందని, ఆక్స్ ఫాం నివేదిక ప్రకారం దేశంలో 80 కోట్ల మంది దారిద్ర్య రేఖకు దిగువన మగ్గుతున్నారని ఆవేదన వెలిబుచ్చారు. సమ్మె సందర్భంగా మండలంలోని ప్రయివేట్ పాఠశాలలు, వ్యాపార సంస్థలు షాపులను మూసి వేసి బంద్‌కు సహకరించగా, ప్రభుత్వ పాఠశాలలను కార్మిక సంఘం నాయకులు బంద్ చేయించారు. ఈ సమ్మెలో రైతు, అల్ హమాలీ, అంగన్ వాడీ, మధ్యాహ్నా భోజన, ఆశ వర్కర్స్, యువజన, వ్యవసాయ, పంచాయతీ కార్మిక, వివోఏ తదితర సిఐటియు అనుబంధ కార్మిక సంఘాల నాయకులు జి.రాజారావు, బి.ఉపేందర్ రెడ్డి, ఎ.వీరాస్వామి, మల్లయ్య, ఇస్తారి, సర్వన్, నీలాదేవి, టి.పద్మ, సుజాత, రమాదేవి, వి.కొండయ్య, వి.వెంకటేశ్వర్లు, దస్తాగిరి, మౌనిక, బి.ఉమా, యం.వినోద, సిపిఎం, సిపిఐ, ఎన్‌డి, బిఎస్‌పి, టిడిపి, ఐఎన్‌టియుసి నాయకులు బి.హరినాయక్,ఐ.గోవింద్, యం.నాగమణి, శాంతి కుమార్,జె.వెంకన్న, ఎ.వెంకన్న, జి.వెంకటరెడ్డి, టి.కృష్ణ, కార్మికులు పాల్గొన్నారు.

పెద్దవంగర : కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వ నిర్ణయాలు రైతులకు శాపంగా మారాయని వ్యవసాయ కార్మిక సంఘం మహబూబాబాద్ జిల్లా ఉపాధ్యక్షుడు ఎండీ యాకూబ్, ఏఐటీయూసీ నాయకులు బందు మహేందర్ అన్నారు. శుక్రవారం స్థానిక మండల కేంద్రంలో సిఐటియు, ఏఐటీయుసీ, వ్యవసాయ కార్మిక సంఘం, ఇతర అన్ని కార్మిక సంఘాల ఆధ్వర్యంలో చేపట్టిన గ్రామీణ భారత్ బంద్ విజయవంతంగా ముగిసింది. అనంతరం వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ నియంత నిర్ణయాలతో రైతులు, కార్మికులు, కూలీలకు రక్షణ కరువైందని, ప్రజాధనాన్ని కార్పొరేట్లకు కట్టబెడుతూ బడుగు, బలహీన వర్గాల పేద మధ్యతరగతి కుటుంబాల నడ్డి విరుస్తుందని విమర్శించారు. మోడీ ప్రభుత్వం మెడలు వచ్చేందుకు అసంఘటిత కార్మికులంతా ఏకమై విడతల వారి ఉద్యమాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. అంగన్వాడీ వర్కర్స్ యూనియన్, ఆశా వర్కర్స్ యూనియన్, భవన నిర్మాణ కార్మిక సంఘం, డ్రైవర్స్ యూనియన్, గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్, అన్ని కార్మిక, వ్యవసాయ కూలీ సంఘాలు, రాబోయే రోజుల్లో మరిన్ని పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపు నిచ్చారు.ఈ కార్యక్రమంలో ఆమ్ ఆద్మీ పార్టీ విద్యార్థి విభాగం జిల్లా బాధ్యులు సురేష్ బాబు, సిఐటియూ మండల కన్వీనర్ రాపోలు వీరన్న, అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా నాయకులు పసుల స్వరూప, సిఐటియు జిల్లా నాయకులు మార్క సాంబయ్య, లక్ష్మి మంజుల, సాంబలక్ష్మి, రేణుక, తడకమల్ల ఎల్లయ్య, మడిపెద్ది నరేష్, కుమార్, పాక శీను, పిట్టల రాములు, మహేందర్, వెంకట్ నారాయణ, సోమేష్, యాకయ్య, మల్లేష్, కొండ సంపత్, మహేష్ సతీష్ తదితరులు పాల్గొన్నారు.

మహబూబాబాద్ : సమ్మె సందర్భంగా శుక్రవారం మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో వామపక్ష పార్టీలు వామపక్ష కార్మిక సంఘాలు, టిఆర్ఎస్ కెవిల ఆధ్వర్యంలో మహబూబాబాద్ బంద్ నిర్వహించారు. ప్రజలందరూ స్వచ్ఛందంగా మోడీని గద్దె దించాలని బంద్ పాటించారు. అనంతరం స్థానిక గ్రేన్ మార్కెట్ నుండి వేలాదిమంది కార్మికులు ప్రజలు మహిళలు భారీ ర్యాలీ నిర్వహించి అనంతరం స్థానిక తహసీల్దార్ కార్యాలయం ముందు సభ నిర్వహించారు.ఈ సభను ఉద్దేశించి కార్మిక సంఘాల నేతలు బి.అజయ్ సారధి రెడ్డి, బి. మధు, హలావత్ లింగ్యా నాయక్, కొత్తపల్లి రవి, గుజ్జు దేవేందర్ మాట్లాడుతూ త్వరలో జరగనున్న పార్లమెంట్ ఎన్నికల్లో మోడీని గద్దె దించాలన్నారు. ఈ కార్యక్రమంలో రేషపల్లి నవీన్, ఆకుల రాజు, కుంట ఉపేందర్, గుణగంటి రాజన్న, చింతకుంట్ల వెంకన్న, పర్వత కోటేష్, బాలమల్లు, శెట్టి వెంకన్న, తోట వెంకటేశ్వర్లు, ఎస్కే బాబన్న జగ్గన్న పెరుగు కుమార్, కట్లోజు పాండురంగా చారి, వీరవెల్లి రవి, వెలుగు శ్రావణ్, మంద శంకర్, బానోత్ లింగ్యా నాయక్, మాలోత్ రవీందర్, కుమ్మరికుంట్ల నాగన్న, కుర్ర మహేష్, చీపిరి యాకన్న, ఎల్లారీశ్వరి, బిందు, అశ్విని, జ్యోతి, రజిత, అశోక్, ప్రవీణ్, రమణ, రాము, విజయ్ పాల్గొన్నారు.

ఉపాధ్యాయుల నిరసన ప్రదర్శన

లేబర్ కోడ్‌ల రద్దు, పంటల కనీస మద్దతు ధరకు చట్టబద్ధత, ప్రభుత్వ రంగ సంస్థల అమ్మకాల నిలుపుదల వంటి డిమాండ్లతో రైతు, కూలీ, కార్మిక సంఘాలు నిర్వహిస్తున్న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెకు ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ (యుఎస్‌పిసి) మద్దతు తెలిపిన నేపథ్యంలో శుక్రవారం మండలంలోని వివిధ పాఠశాలల్లో ఉపాధ్యాయులు నల్లబ్యాడ్జీలు ధరించి పాఠశాలకు హాజరయ్యారు. ఇందులో భాగంగా ప్రాథమికోన్నత పాఠశాల వేమునూరు ఉపాధ్యాయులు నల్ల బ్యాడ్జీలు ధరించి విధులకు హాజరై, భోజన విరామ సమయంలో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా యుఎస్‌పిసి నాయకులు, టిపిటిఎఫ్ జిల్లా కార్యదర్శి చీకటి ఉపేందర్ మాట్లాడుతూ రైతులు ఢిల్లీలో ఒక సంవత్సరం పాటు నిర్వహించిన చారిత్రక పోరాట నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం వారికి ఇచ్చిన హామీలను నెరవేర్చకపోవడం బాధాకరమన్నారు. ఇప్పటికైనా వారి డిమాండ్లను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టిపిటిఎఫ్ మహబూబాబాద్ మండలాధ్యక్షులు రాచకొండ ఉపేందర్, ఉపాధ్యాయులు బానోతు వాగ్య కోడెం శ్రీనివాస్, ఎదునూరి అశోక్, దారావత్ వీరన్న, జి.మంజుల పాల్గొన్నారు.టిఎస్ యుటిఎఫ్ ఆధ్వర్యంలో మహబూబాబాద్ మండలంలోని సింగారం యుపిఎస్ పాఠశాలలో టీఎస్ యుటిఎఫ్ జిల్లా ఆడిట్ కమిటీ సభ్యులు బి.హరినాయక్ మాట్లాడారు. రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలని, సిపిఎస్‌ను రద్దు చేయాలని, డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో డి. సుందర్ సింగ్, ఏ.మమత, జి.వెంకటేశ్వర్లు, పి. శ్రీనివాసులు, కే.పద్మ పాల్గొన్నారు.


సమ్మెకు మద్దతుగా కాంగ్రెస్ ర్యాలీ

మహబూబాబాద్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు జెన్నారెడ్డి భరత్ చందర్ రెడ్డి ఆదేశాలనుసారంగా మహబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మురళి నాయక్ నాయకత్వంలో అఖిలపక్ష పార్టీలు కార్మికుల సమ్మె గ్రామీణ భారత్ బంద్‌కు పిలుపునిచ్చిన నేపథ్యంలో శుక్రవారం మహబూబబాద్‌లో కాంగ్రెస్ మద్దతు తెలుపుతూ ర్యాలీ నిర్వహించారు.జిల్లా కాంగ్రెస్ కార్యాలయం నుండి మహబూబాబాద్ అర్బన్ కాంగ్రెస్ అధ్యక్షులు మలిదశ తెలంగాణ ఉద్యమ నాయకుడు ఘణపురపు అంజయ్య ఆధ్వర్యంలో 500 బైకులతో జిల్లా కేంద్రంలో ర్యాలీ నిర్వహిస్తూ జిల్లా కేంద్రంలోని వ్యాపార సముదాయాలు బంద్ చేయించారు.ఈసందర్భంగా అంజయ్య మాట్లాడుతూ కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి నరేంద్ర మోడీ ప్రభుత్వం పేదలను రైతులను దోచి కార్పోరేట్ శక్తులకు దోచి పెడుతుందని, దేశంలో అన్నంపెట్టే రైతన్నలకు రక్షణ కరువైందని ఢిల్లీ కేంద్రంగా వారు తమ హక్కుల కోసం నిరసనలు తెలియజేస్తుంటే మోడీ ప్రభుత్వం అడ్డుకోవడం దుర్మార్గమని ఈ నియంతలను రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో ఓడగొట్టి అందరి హక్కులు సాధించుకుందామని రైతులు, యువత, శ్రామిక బడుగు,బలహీనవర్గాలకు అండగా ఎల్లప్పుడూ కాంగ్రెస్ ఉంటుందన్నారు. ఈకార్యక్రమంలో ఎస్టీ సెల్ రాష్ట్ర కోఆర్డినేటర్ గూగుల్ వెంకట్ నాయక్, ఓబీసీ స్టేట్ జాయింట్ కోఆర్డినేటర్ పింద్రాల రాందాసు, మైనార్టీ జిల్లా అధ్యక్షులు ఖలీల్, ఐఎన్‌టియుసి జిల్లా అధ్యక్షులు రామ్ శెట్టి వీరేందర్, కాంగ్రెస్ జిల్లా అధికార ప్రతినిధి బాలునాయక్, నరసింహులు, చిట్యోజీ రవీంద్రచారి, కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు నేరుటి లక్ష్మీ నారాయణ, కేకేసి జిల్లా అధ్యక్షులు సల్వాయి దిలీప్, ఎస్టీ సెల్ మాజీ అధ్యక్షులు ప్రసాద్ నాయక్, బీసీ సంక్షేమ సంఘం జాతీయ కార్యదర్శి శాంతన్ రామరాజు, కాంగ్రెస్ నాయకులు రామరాజు ఉపేందర్, ఎడ్ల రమేష్, అనుబంధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

తొర్రూరు :కేంద్ర ప్రభుత్వ విధానాలను వ్యతిరేకించాలని వామ పక్ష కార్మిక, రైతు సంఘాల నాయకులు అన్నారు.కేంద్ర కార్మిక కర్షక సంఘాలు ఇచ్చిన దేశవాపిత సమ్మె, బంద్ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం తొర్రూరు రెవెన్యూ డివిజన్ కేంద్రంలో వామపక్ష రైతు, కార్మిక సంఘాల ఆధ్వర్యంలో ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ నుండి, ఆంధ్ర బ్యాంకు మీదుగా బస్టాండ్ సెంటర్ వరకు భారీ ర్యాలీ నిర్వహించి, బస్టాండ్ సెంటర్లో రాస్తారోకో కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పార్టీ రాష్ట్ర కంట్రోల్ కమిషన్ సభ్యులు తమ్మెర విశ్వేశ్వరరావు, సిపిఎం జిల్లా నాయకులు బొల్లం అశోక్, సిపిఐ ఎంఎల్ ప్రజాపంథా నాయకులు ముంజంపల్లి వీరన్న, సిపిఐఎంఎల్ న్యూడెమోక్రసీ నాయకులు ఆలకుంట్ల సాయలు, స్ఫూర్తి భవన నిర్మాణ కార్మిక సంఘం మండలాధ్యక్షులు చిన్నాల స్వామి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం కార్పోరేటర్ రంగానికి ఊడిగం చేస్తూ మతతత్వ విధానాలను అనుసరిస్తూ, కార్మిక కర్షకుల కుటుంబాలను బజారు పాలు చేస్తున్నారని ఆరోపించారు. కార్మిక, కర్షక వ్యతిరేక విధానాలు అవలంభిస్తున్న మోడీ ప్రభుత్వాన్ని గద్దెదించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐటిసి జిల్లా అధ్యక్షులు హెరామ బిక్షపతి, సిఐటియు మండల కన్వీనర్ జమ్మల శ్రీను, పిడిఎస్‌యు జిల్లా అధ్యక్షులు తొట్టి హరీష్, రైతు సంఘం మండల అధ్యక్ష, కార్యదర్శులు సోమిరెడ్డి, సాయిమల్లు, గణపురం లక్ష్మణ్ మున్సిపాలిటీ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు కొమ్ము దేవేందర్, మంగళపల్లి ప్రసాద్, వెంకన్న, రాంనర్సయ్య, ఆశా వర్కర్స్ యూనియన్ మండలాధ్యక్షురాలు హనుమాన్ల రేణుక, శోభ అరుణ శ్రీదేవి, అంగన్వాడి టీచర్స్ అండ్ వర్కర్స్ యూనియన్ మండలాధ్యక్షురాలు గండి శైలజ, సాంబలక్ష్మి, వెంకటలక్ష్మి, మనోధర, ప్రవేట్ స్కూల్ డ్రైవర్స్ యూనియన్ అధ్యక్షులు జగన్, షరీఫ్, ప్రశాంత్, యాకూబ్, మంగళపల్లి మల్లయ్య,ఎల్లయ్య,వీరన్న, వెంకన్న ప్రభాకర్, స్ఫూర్తి భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకులు గద్దల అంజయ్య, రామచందర్, మంగళ పల్లి శ్యాంసుందర్, మంగళపల్లి మధు, గజ్జి యాకయ్య పాల్గొన్నారు.

ఇనుగుర్తి : మోడీ ప్రజా వ్యతిరేక విధానాలను పోరాటం ద్వారా తిప్పకూడదామని కాంగ్రెస్ మండలాధ్యక్షులు కూరెల్లి సతీష్ అన్నారు. మండలంలోని స్థానిక పెద్ద బస్టాండ్ నుంచి ప్రజా సంఘాల ఆధ్వర్యంలో గ్రామీణ భారత్ బంద్ ర్యాలీ నిర్వహించి అంబేద్కర్ సెంటర్లో రోడ్డుపై బైఠాయించి ధర్నా కార్యక్రమం నిర్వహించారు. కాంగ్రెస్ మండలాధ్యక్షులు కూరెల్లి సతీష్, సిపిఎం మండల కార్యదర్శి కావటి నరసయ్య అధ్యక్షతన సిఐటియు, ఏఐ టీయూసీ, రైతు సంఘం, తెలుగు రైతు కిసాన్ కాంగ్రెస్, ఐఎఫ్టియు, బిఆర్‌టియు, ఐఎఫ్‌టియు సంఘాలతో పాటు అంగన్వాడి ఆశావర్కర్స్ మధ్యాహ్నా భోజనం గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ పశుమిత్ర ఐకెపి వివోఏలు భవనిర్మాణ కార్మిక సంఘం పాఠశాల స్కావేంజర్లు, కాంగ్రెస్ మండలాధ్యక్షులు కూరెల్లి సతీష్, మండల మహిళా అధ్యక్షురాలు ఒగ్రే కవిత, గ్రామ పార్టీ అధ్యక్షులు రాజేందర్ రెడ్డి, సిపిఎం మండల కా ర్యదర్శి కావటి నరసయ్య, చిట్టమల్ల యాకయ్య, వీరన్న నాయక్, శ్రీనివాసరెడ్డి, ఆశ వర్కర్లు, అంగన్వాడీలు తదితరులు పాల్గొన్నారు.

జనగామ : కేంద్ర ప్రజావ్యతిరేక విధానాలపై కార్మిక లోకం కదంతొక్కింది. వేలాది మందితో మహా ప్రదర్శన ధర్నా నిర్వహించి నిరసన గళం వినిపించారు. జాతీయ కార్మిక సంఘాలు సంయుక్తా కిషన్ మోర్చా జాయింట్ యాక్షన్ కమిటీ పిలుపు మేరకు శుక్రవారం బంద్ జనగామ జిల్లాలో విజయవంతంగా కొనసాగింది. జిల్లా కేంద్రంలోని రైల్వేస్టేషన్ నుండి నెహ్రూ పార్క్,అంబేద్కర్ చౌరస్తా మీదుగా కలెక్టరేట్ వరకు ర్యాలీ నిర్వహించారు. కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్‌లను రద్దు చేయకుంటే మోడీని గద్దేదించుదాం అంటూ నినాదిస్తూ కలెక్టర్ వద్ద బైఠాయించి ధర్నా నిర్వహించారు.సిఐటియు, బిఆర్‌టియు, ఐఎన్‌టియుసి, ఏఐకేఎస్, జేఏడియు, ఐద్వా, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలను నిరసిస్తూ కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ కలెక్టరేట్ ఎదుట కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నిరసనసభ నిర్వహించారు.ఈసభకు సిఐటియు జిల్లా అధ్యక్షులు బొట్ల శ్రీనివాస్, రైతు సంఘం జిల్లా కార్యదర్శి భూక్య చందునాయక్,అధ్యక్షత వహించగా సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి రాపర్తి రాజు, రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు ఎం.కనకారెడ్డి, బిఆర్‌టియు, జిల్లా అధ్యక్షులు వేముల నర్సింగం, ఐఎన్‌టియుసి, ఆశా యూనియన్ జిల్లా అధ్యక్షురాలు శ్రీదేవి, జిల్లా ఆటో డ్రైవర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు జేరిపోతుల కుమార్‌లు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సిఐటియు,బిఆర్టియు, ఐఎన్‌టియుసి, రైతు, వ్యవసాయ కార్మిక సంఘం, మున్సిపల్, గ్రామపంచాయతీ, ఆటో, లారీ, బస్సు, పశుమిత్ర, మధ్యాహ్న భోజన కార్మికులు, అల్యూమినియం వర్కర్స్, హమాలి,భవననిర్మాణ కార్మిక,ట్రైలర్ వివిధ రంగాల చెందిన యూనియన్లు, ప్రజా సంఘాలనాయకులు సుంచు విజేందర్,జోగు ప్రకాష్, పి.ఉపేందర్, బొట్ల శేఖర్, ఇర్రి ఆహల్య, పి.లలిత, మీట్య నాయక్, శంకరయ్య, దేవదానం, గంగాపురం మహేందర్, మంగబీరయ్య, జి.మాధవి, తిప్పారపు ప్రసాద్, గంధమాల మల్లేష్, వెంకటస్వామి, మంగా, నజియా బేగం, ఆదిలక్ష్మి జై బున్నిసా, బూడిద ప్రశాంత్, నారోజు రామచంద్రము, ఏ.రాజు,బ్లెస్సింగ్‌టన్, మడికంటి రాజు, సతీష్, ఆరిప్, నరేష్, రాగల్ల అంజయ్య, కచ్చగల వెంకటేష్, మున్నీర్, బోట్ల వెంకటేష్, శ్రీనివాస్, బోట్ల నాగరాజు, మసి రాజు పాల్గొన్నారు.



ఏఈడబ్ల్యుఎస్ సొసైటీ జిల్లా ఉపాధ్యక్షుడిగా ఈ రంజిత్

నవతెలంగాణ-మల్హర్‌రావు



అల్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ సొసైటీ రిజిస్ట్రే షన్-542 కాళేశ్వరం జోనల్ ఐదు జిల్లాల యువశక్తి అధ్యక్షుడు చింతల కుమార్ యాదవ్, ఉపాధ్యక్షుడుగా బండి సుధాకర్ సూచన మేరకు ఏఈడబ్ల్యుఎస్ భూపాలపల్లి జిల్లా ఉపాధ్యక్షు డుగా మండల కేంద్రమైన తాడిచెర్ల గ్రామానికి చెందిన ఇందారపు రంజిత్‌ను ఏకగ్రీవంగా నియమించినట్టు సొసైటీ వ్యవస్థాపక,రాష్ట్ర అధ్యక్షులు లింగమల్ల శంకర్ తెలిపారు. శుక్రవారం నియామక పత్రాన్ని అందజేశారు. తమపై నమ్మకంతో పదవిని అప్పజెప్పిన రాష్ట్ర అధ్యక్షుడు లింగమల్ల శంకర్, కుమార్ యాదవ్, బండి సుధాకర్‌కు రంజిత్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఆల్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ సొసైటీ అభివృద్ధికి కృషి చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏవైయూ జిల్లా ఉపాధ్యక్షుడు కేశారపు సురేందర్ పాల్గొన్నారు.

సూర్య నారాయణ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు

నవతెలంగాణ-మహాదేవపూర్



మండలంలోని శ్రీ కాళేశ్వర ముక్తేశ్వర స్వామి అనుబంధ ఆలయం సూర్య నారాయణ స్వామి ఆలయంలో శుక్రవారం అర్చకులు, వేదపండితులు ప్రత్యేక అలంకరణ. ప్రత్యేక పూజా కార్యక్రమం నిర్వహిం చారు. ఈ కార్యక్రమంలో ఆలయ సూరింటెండెంట్ శ్రీనివాస్, కాళేశ్వరం ఎస్ఐ భవాని సేన్, కాళేశ్వరం ఎంపీటీసీ రేవెల్లి మమతనాగరాజు కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి కామెడీ శ్రీనివాసరెడ్డి, ఆలయ ధర్మకర్తలు అడప సమ్మయ్య, శ్యాం సుందర్, దేవ్దా, అధిక సంఖ్యలో గ్రామస్థులు పాల్గొన్నారు.



కుమ్మరి కుంట కబ్జా.....

ఐబీ అధికారుల పరిశీలన

నవతెలంగాణ-గణపురం

గణపురం మండల కేంద్రంలోని కుమ్మరి కుంట కబ్జాకు గురైంది. గుర్తుతెలియని వ్యక్తులు దాదాపు పది మీటర్ల ఎత్తు, పది మీటర్ల వెడల్పుతో కుమ్మరి కుంట లో పెద్ద కట్ట పోశారు. విషయం తెలుసుకున్న ఐబీడీఈ బసవ ప్రసాద్ గౌడ్ శుక్రవారం ఐబీఏఈలు సమ్మరావు మహేందర్‌లను కుమ్మరి కుంటకు పంపించారు. కుమ్మరి కుంట చేరుకున్న ఐబీ అధికారులు పోసిన కట్టను చూసి ఆశ్చర్యానికి గురయ్యారు. ఇంత పెద్ద కట్ట కుమ్మరి కుంటలో ఎవరు పోశారని ఆరా తీస్తున్నారు. కుమ్మరి కుంట మొత్తం కబ్జాకు గురైందని, కబ్జా చేసిన వారిని సహించేది లేదన్నారు. స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. తాసిల్దార్ మురళీధర్‌రావుకు ఫిర్యాదు చేసినట్లు ఏఈలు సమ్మరావు, మహేందర్‌లు తెలిపారు కుమ్మరి కుంట భూమిని పెద్ద ఎత్తున కబ్జా చేసినట్లు వారు పేర్కొన్నారు.

సమ్మె సక్సెస్..





- కేంద్ర బిజెపి కార్పొరేట్ - మతతత్వ విధానాలపై తిరుగుబాటు
- జిల్లాలో ర్యాలీలు, నిరసన కార్యక్రమాలు
- హాజరైన అఖిలపక్షం నాయకులు
- మోడీ ప్రభుత్వాన్ని గద్దె దించాల్సిందేనని పిలుపు

నవతెలంగాణ-భూపాలపల్లి

కేంద్ర బీజేపీ కార్పొరేట్-మతతత్వ విధానాలను వ్యతిరేకిస్తూ జాయింట్ ప్లాట్ ఫామ్ ఆఫ్ ట్రేడ్ యూనియన్స్, ఉద్యోగ సంఘాలు, అఖిల భారత ఫెడరేషన్లు , సంయుక్త కిసాన్ మోర్చా అఖిల భారత స్థాయిలో ఇచ్చిన పిలుపు భాగంగా శుక్రవారం జిల్లాలో జరిగిన సమ్మె సక్సెస్ అయ్యింది. జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంతోపాటు 12 మండలాల్లో ర్యాలీలు, నిరసనలు, నినాదాలతో హోరెత్తాయి. కేంద్ర బీజేపీ ప్రభుత్వం అధికారానికొచ్చి 10 సంవత్సరాలు పూర్తైందని, రైతాంగ, కార్మికవర్గ, ప్రజల సమస్యలను పరిష్కరించలేదని ఆరోపించారు. భారత్ వెలిగిపోతుందని, అచ్చాదిన్ ఆయేగా, విశ్వగురు, ఆత్మనిర్భర్ భారత్, మేకిన్ ఇండియా వంటి మోసపూరిత నినాదాలిచ్చినా ఏమీ జరగలేదని, మోడీ డౌన్ డౌన్ అంటూ నినాదాలు ఇస్తూ తిరుగుబాటు చేశారు.

జిల్లా కేంద్రంలో భారీ ర్యాలీ, నిరసన



జాయింట్ ప్లాట్ ఫారం ఆఫ్ ట్రేడ్ యూనియన్ ఇచ్చిన పిలుపులో భాగంగా శుక్రవారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో ప్రజాసంఘాల ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించారు. ముందుగా కొమురయ్య భవనం నుండి ప్రారంభమైన ర్యాలీ కారల్ మార్క్స్ కాలనీ శ్రామిక భవనం, సిక్స్ ఇంక్లైన్ సింగరేణి బ్యారెక్స్, గణేష్ చౌక్ ,అంబేద్కర్ సెంటర్, పోలీస్ స్టేషన్ రోడ్డు మీదుగా సింగరేణి ఏరియా జీఎం కార్యాలయం వరకు కొనసాగింది.

మోడీ ప్రభుత్వాన్ని గద్దె దించాల్సిందే

: అఖిలపక్షం నాయకుల పిలుపు

ప్రజా వ్యతిరేక విధానాలను అవలంభిస్తున్న మోడీని, బీజేపీ ప్రభుత్వాన్ని ఇక గద్దె దించాల్సిందేనని అఖిలపక్షం నాయకులు పిలుపునిచ్చారు. దేశవ్యాప్త సమ్మెలో భాగంగా నిర్వహించిన ర్యాలీని ఉద్దేశించి అఖిలపక్షం నాయకులు సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి బందు సాయిలు, సీపీఐ జిల్లా నాయకుడు కేతరాజు సతీష్, సీపీఐ ఎంఎల్ న్యూడెమ్మక్రసీ నాయకుడు చంద్రగిరి శంకర్, సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు కంపెట రాజయ్య, ఆదివాసి గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి పోలెం రాజేందర్ మాట్లాడారు. మోడీ అధికారంలోకి వచ్చిన తర్వాత కార్మికులకు కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వడంలో లోపం జరిగిందని ఆరోపించారు. కార్మిక చట్టాలను సవరి స్తు, పెట్టుబడుదారులకు అనుకూలంగా వ్యవహరిస్తుంద న్నారు. పేదల మీద భారాలు పెట్టుబడుదారులకు రాయి తీలు ఇచ్చే పద్ధతిని అవలంభిస్తున్నాడని మండిపడ్డారు. రైతు వ్యతిరేక విధానాలు అనుసరిస్తు. కూలీల వ్యతిరేక విధా నాలు అనుసరిస్తు ధరలు విపరీతంగా పెంచారని విమర్శిం చారు. సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు అన్న మోడీ ఒక్క ఉద్యోగాన్ని కూడా నింప లేదని ఆరోపించారు. కొత్త పరిశ్రమలు, కొత్త కొలువులు లేక నిరుద్యోగుల సంఖ్య పెరిగే ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని ఆరోపించారు. గ్రామీణ ఉపాధి చట్టాన్ని నిర్వీర్యం చేయడంతో అటవీ హక్కుల చట్టానికి తూట్లు పడుతున్నాయన్నారు. జీరో అకౌంట్‌లో 15 లక్షలు చేస్తామన్న మోడీ ఒక్క రూపాయి బిళ్ళ కూడా వేయక ప్రజలకు అన్యాయం చేశాడని మండిపడ్డారు. బ్యాంకులు, బిఎస్ఎన్ఎల్, ఓడరేవులు, రైల్వేలు, విమానాలు, బొగ్గు రంగాన్ని, విద్య, వైద్యాన్ని కార్పొరేట్ శక్తులకు కారు చౌకకు అమ్మేస్తున్నాడని, చివరికి ఢిల్లీ రాజధాని లోని ఎర్ర కోటను కూడా ప్రైవేట్ వ్యక్తులకు దారాదత్తం చేశాడని ఆరోపించారు.బీజేపీ కార్పొరేట్ మతతత్వ విధానాలకు స్వస్తి పలకాలని, రానున్న రోజులలో మోడీకి గుణపాఠం చెప్పాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రజా సంఘాల నాయకులు ఆకుదారి రమేష్, రవి కుమారు, గట్టు శంకర్, బిక్షపతి, పొలం చిన్న రాజేందర్, రాధారపు మల్లయ్య, గూడెల్లి శ్రీకాంత్, ఆత్మూరి శ్రీధర్, వి లక్ష్మి, కొండ లక్ష్మి,సుజాత,ఆతుకూరి శ్రీకాంత్, స్వర్ణలత, కవిత, నవీన్,రాజు, స్మరణ్, సుధాకర్, మడికొండ స్వామి, సదానందం, చీలపాక నరసయ్య, లతోపాటు కార్మికులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

తెలంగాణలో బీజేపీని ఓడించాలి



నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో తెలంగాణలో బీజేపీని చిత్తుచిత్తుగా ఓడించి కేంద్రంలో బీజేపీని గద్దె దించితే తప్ప దేశానికి భవిష్యత్తు ఉండదని తెలంగాణ ఆదివాసీ గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి పోలం రాజేందర్ అన్నారు. కేంద్ర బీజేపీ కార్పొరేట్ మతతత్వ విధానాలను ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతూ శుక్రవారం దేశవ్యాప్త కార్మిక సమ్మె గ్రామీణ భారత్ బంద్‌ను పలిమెలలో నిర్వహించారు. ఈ సందర్భంగా రాజేందర్ మాట్లాడుతూ అనేక త్యాగాలతో పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను రద్దుచేసి వాటి స్థానంలో నాలుగు లేబర్ కోర్టులను తెచ్చిందని అన్నారు. కనీస వేత నాలు నిర్ణయించే విధానానికి స్వస్తి పలికిందని, సమ్మె చేసే హక్కుని కాలరాసిందని, పీఎఫ్ ఈఎస్ఐ వెల్ఫేర్ బోర్డులను నిర్వీర్యం చేస్తుందని మండిపడ్డారు. తిరిగి 12 గంటల పని విధానం అమల్లోకి తెస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. కులాలు, మతాల మధ్య వైషమ్యాలను పెంచుతుందని అన్నారు. బీజేపీని 2024 పార్లమెంటు ఎన్నికల్లో ఓడించా లని పిలుపునిచ్చారు. తెలంగాణ ఆదివాసీ గిరిజన సంఘం జిల్లా అధ్యక్షులు సూదుల శంకర్, కేవీపీఎస్ మండల కార్య దర్శి పాగే పోట్టయ్య, ఆదిలక్ష్మి,నాగలక్ష్మి, అంగన్‌వాడీలు ఆశలు, మధ్యాహ్న భోజన కార్మికులు పాల్గొన్నారు.

చిట్యాల : పేద ప్రజల శ్రమను దోచి కార్పొరేట్ శక్తులకు వంత పాడుతున్న బీజేపీ ప్రభుత్వాన్ని గద్దె దించాలని రైతు సంఘం జిల్లా కార్యదర్శి చింతల రజనీకాంత్, డీవైఎఫ్ఐ మండల కార్యదర్శి భూక్య నవీన్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో రైతు ప్రజా ప్రజా సంఘం ఆశ వర్కర్లతో

జిల్లా వ్యాప్తంగా దేశవ్యాప్త కార్మిక సమ్మె గ్రామీణ భారత్‌బంద్ విజయవంతం

ర్యాలీ నిర్వహించారు. రైతన్న కార్మిక ప్రజల సమస్యలను పరిష్కరించడంలో కేంద్రం విఫలమైందని ధ్వజమెత్తారు. అధికారంలోకి రాక ముందు ఇచ్చిన ఏ ఒక్క హామీని అమలు చేయకుండా ప్రజలను మోసగించిందని ఆరోపించారు. సింగరేణిలోని నాలుగు బొగ్గు గనులను వేలం వేయడానికి విశ్వప్రయత్నం చేస్తున్నదని అన్నారు. కనీస వేతనం నెలకు రూ.26000 నిర్ణయించేందుకు ఒప్పుకోవట్లేదని అన్నారు. ఇపిఎస్ పెన్షన్ నెలకు రూ 10 వేలకు పెంపు, సీపీఎస్ రద్దు, 200 దినాలు ఉపాధి పనులు, రూ. 600 రోజువారి వేతనం ఇవ్వాలన్న డిమాండ్లను ఖతార్ చేయడం లేదన్నారు. కేంద్ర స్కీంలను ప్రభుత్వ నిధుల్లో కోత పెట్టి, ప్రభుత్వ రంగ సంస్థలను నిర్వీర్యం చేస్తోందన్నారు. ఆశా వర్కర్లు రాధిక, సాయి వేద, సుమలత, లక్ష్మి, ఆదిలక్ష్మి పాల్గొన్నారు.

టేకుమట్ల : కేంద్ర ప్రభుత్వ స్కీం లో భాగంగా తమకు ఉద్యోగ భద్రత కల్పించాలని ఆశా కార్యకర్తలు డిమాండ్ చేశారు. మండలంలోని వెలిశాల పీహెచ్‌సీ ఆశా కార్యకర్తలు మండల కేంద్రంలో శుక్రవారం ధర్నా రాస్తారోకో చేశారు. ఈ సందర్భంగా ఆశ కార్యకర్తల లీడర్ తిరుమల మాట్లాడుతూ గ్రామాలలో అనేక సేవలు అందిస్తున్నామని, పీఎఫ్, ఈఎస్ఐ, ఫిక్స్ వేతనం అందించాలని వేడుకున్నా ఫలితం లేదన్నారు. ఆశా కార్యకర్తల డిమాండ్స్ నెరవేర్చకుంటే సుదీర్ఘ పోరాటం చేయడానికి సిద్ధమన్నారు. సునీత, అరుణ, సుజాత, శాంత, కష్ణవేణి, రమ, శ్రీమతి,పద్మ, లత, కోమల, కల్పన పాల్గొన్నారు.

గణపురం : దేశవ్యాప్త కార్మికుల సమ్మె సందర్భంగా గణపురం మండల కేంద్రంలో శుక్రవారం సీఐటీయూ, ఐద్వా, డీవైఎఫ్ఐ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ర్యాలీ తీశారు.



బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి పది సంవత్సరాలు అయినప్పటికీ ఒరిగిందేమీ లేదన్నారు. ఐద్వా జిల్లా కార్యదర్శి ప్రీతి, సభ్యులు శ్రీదేవి, రమాదేవి, స్వరాజ్యం, వనమ్మ, ఆగమ్మ, దుబ్బీ, లక్ష్మి, విజయ, ఐలక్క, అనూష, ఆశ వర్కర్ లీడర్ రమ, సఫియా, విజయ, స్వరూప, డీవైఎఫ్ఐ జిల్లా కో కన్వీనర్ కవిత, మండల ఉపాధ్యక్షురాలు రజిత తదితరులు పాల్గొన్నారు.

మహాముత్తారం : మహా ముత్తారం మండల కేంద్రంలో ప్రజా సంఘాలు సీఐటీయూ, వ్యవసాయ కార్మిక సంఘం ఆదివాసీ గిరిజన సంఘం, రైతు సంఘం ఆధ్వర్యంలో తహసీల్దార్ కార్యాలయం నుండి స్థానిక స్తూపం వరకు ర్యాలీ తీశారు. అంగన్వాడీలు, ఆశలు, మధ్యాహ్న భోజన కార్మికులు, కర్షకులు, ప్రజలు పాల్గొన్నారు. బందుకు వ్యాపారులు సహకరించారు. వ్యకాసా జిల్లా కార్యదర్శి పోలం చిన రాజేందర్ పాల్గొని మాట్లాడుతూ..గ్రామీణ ఉపాధి హామీకి బడ్జెట్ తగ్గిస్తున్నారని ఆరోపింఆచరు. అంగన్‌వాడీల జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్ జయప్రద మండల అధ్యక్షురాలు బెల్లంకొండ భీమక్క, సెక్టర్ అధ్యక్షురాలు ఆర్ భద్రమ్మ సిహెచ్ లత, ప్రాజెక్టు లీడర్ పి నిర్మల, చీర్ల మల్లేశ్వరి, అజంతా, సుగుణ, ఆయాలు మంచినీళ్ల సరోజ, తైనేని లక్ష్మి, ఎం సారక్క, ఆశ వర్కర్ల మండల అధ్యక్షురాలు దుర్గం సరిత, రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు ఆర్ మల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.









మహదేవపూర్ : శుక్రవారం చేపట్టిన భారత్ బంద్ విజయవంతమైంది. సీఐటీయూ నాయకులు మండల కేంద్రంలో ధర్నా నిర్వహించారు. కేంద్ర ప్రభుత్వం కార్మిక చట్టాలను కాలరాస్తుందని, కార్మికులు ఎదుర్కొంటున్న అనేక సమస్యలు పట్టించుకోవట్లేదని ఆరోపించారు. అంగన్‌వాడీ టీచర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షురాలు సత్యవాణి, గ్రామపంచాయతీ నాయకులు, సిఐటియు నాయకుడు రాజబాబు, రమేష్ కేసర్ సింగ్, తదితరులు పాల్గొన్నారు.

18న జెడ్పీ సర్వసభ్య సమావేశం

- జెడ్పి సీఈవో ఎల్ విజయలక్ష్మి

నవతెలంగాణ-భూపాలపల్లి



ఈనెల 18న జరిగే జెడ్పి సర్వసభ్య సమావేశం నిర్వహిస్తున్నట్లు జెడ్పీ సీఈవో ఎల్ విజయలక్ష్మి తెలిపారు. శుక్రవారం ఆమె విలేకరులతో మాట్లాడుతూ... జనరల్ సమావేశంలో భాగంగా ఈనెల 18న జిల్లా కేంద్రంలోని మున్సిపల్ కార్యాలయంలో ఉదయం 10 గంటలకు జెడ్పీ సర్వసభ్య సమావేశం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. జెడ్పీటీసీలు, ఎంపీపీలు, జిల్లా అధికారులు సకాలంలో హాజరు కావాలని కోరారు.



ఎంపీడీవో భాస్కర్‌కు సన్మానం

నవతెలంగాణ-గణపురం

మండల ప్రజా పరిషత్ కార్యాలయానికి నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఎంపీడీవో భాస్కర్‌ను శుక్రవారం వైస్ ఎంపీపీ విడిదినేనీ అశోక్, సొసైటీ చైర్మన్ కన్నెబోయిన కుమార్ యాదవ్ మాజీ ఎంపీపీ రామేశ్వరరావు సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు శ్రీనివాసరావు, నాగేశ్వరరావు, రవి తదితరులు పాల్గొన్నారు.



బాధ్యతలు చేపట్టిన సొసైటీ చైర్మన్

నవతెలంగాణ-గణపురం

సొసైటీ చైర్మన్ గా ఎన్నికైన కన్నెబోయిన కుమార్ యాదవ్ శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. వారం రోజుల క్రితం సొసైటీ చైర్మన్ గా ఎన్నికైన కుమార్ యాదవ్ శుక్రవారం బాధ్యతలు చేపట్టారు అనంతరం కుమార్ యాదవ్‌ను కాంగ్రెస్ పార్టీ నాయకులు వైస్ ఎంపీపీ అశోక్, మాజీ ఎంపీపీ రామేశ్వరరావ, నాగేశ్వరరావు శ్రీనివాసరావులు అభినందించారు.

కాలేశ్వరం ఎస్ఐగా భవానిసేన

నవతెలంగాణ-మహదేవపూర్

మహాదేవపూర్ మండలంలోని కాళేశ్వరం నూతన ఎస్ఐ గా భవాని సేన శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. అంతకుముందు కాళేశ్వర ముక్తేశ్వర దేవస్థానంలో ప్రత్యేక పూజలు చేశారు. వేద పండితులు ఆయనను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ... శాంతి భద్రతలోవిషయంలో ఎవరు ఆటంకాలు కలిగించినా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రజలకు సమస్యలు ఉంటే నేరుగా పోలీస్ స్టేషన్‌లో సంప్రదించాలని సూచించారు.





టాలెంట్ టెస్ట్‌ను వినియోగించుకోవాలి

- జిల్లా విద్యాశాఖ అధికారి ఎన్ రాంకుమార్

నవతెలంగాణ-భూపాలపల్లి

ఈనెల 17, 18 ,19 తేదీలలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో పదవ తరగతి విద్యార్థులకు జరిగే టాలెంట్ టెస్ట్‌ను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా విద్యాశాఖ అధికారి రామ్‌కుమార్ సూచించారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని విద్యాశాఖ అధికారి కార్యాలయంలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ముద్రించిన కరపత్రం ఆవిష్కరించారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులు పాల్గొని ప్రతిభను చాటాలని సూచించారు. ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి కుమ్మరి రాజు మాట్లాడుతూ... 1970 లో ఏర్పడిన ఎస్ఎఫ్ఐ అధ్యయన పోరాటం అనే ఆచరణాత్మక నినాదాన్ని ముందుకు తీసుకెళ్తొందన్నారు. విద్యార్థుల్లో సృజనాత్మకతను వెలికి తీసి ప్రోత్సహిస్తుందన్నారు. విద్యారంగ సమస్యల పరిష్కారానికి పోరాడుతూనే విద్యార్థులు చదువుల్లో ముందుండాలని సూచించారు. విద్యార్థులు పాల్గొని టాలెంట్ టెస్ట్ విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు కుమ్మరి కమలాకర్, మోతి శ్రీకాంత్, కర్ణాకర్, ఆది పాల్గొన్నారు.

ఇసుక క్వారీల్లో బాల కార్మికులుంటే చర్యలు తప్పవు

నవతెలంగాణ-మల్హర్‌రావు



ఇసుక క్వారీల్లో బాల కార్మికులుంటే చర్యలు తప్పవని మల్లారం పంచాయతీ కార్యదర్శి చెలుకల రాజు యాదవ్ హెచ్చరించారు. భూపాలపల్లి జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మండలంలోని మల్లారం గ్రామపరిదిలోని దబ్బగట్టు ఇసుక క్వారీ డంపింగ్ యార్డ్‌ను శుక్రవారం పరిశీలించారు. డంపింగ్ యార్డులో బాల కార్మికులు పనులు చేయరాదని కార్మికులకు అవగాహన నిర్వహించారు. బాల కార్మికులతో పనులు నిర్వహిస్తే చర్యలతోపాటు,ఇసుక క్వారీని సీజ్ చేయడం జరుగుతుందని హెచ్చరించారు.



ఎంపీడీఓ నరసింహామూర్తి సేవలు అభినందనీయం : ఎంపీపీ మలహాల్‌రావు

నవతెలంగాణ-మల్హర్‌రావు


మండలంలో గత ఐదు సంవత్సరాలు చేసిన సేవలు అభి నందనీయమని ఎంపీపీ చింతలపల్లి మల్హర్‌రావు అన్నారు. బదిలీపై వరంగల్ కు వెళ్లిన ఎంపీడీఓ గుండు నరసింహామూర్తికి శుక్రవారం మండల పరిషత్ కార్యాలయంలో ఘనంగా వీడ్కోలు కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. అనంతరం ఆయనను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండల స్పెషల్ అధికారి అవినాష్, ఏపీఓ హరీష్,పంచాయతీ ఏఈ అశోక్, వళ్లెంకుంట ఎంపీటీసీ ఏనుగు నాగరాని, ఆర్ డబ్ల్యుఎస్ ఏఈ హరిత, కోఆప్షన్ ఆయూబ్ ఖాన్, పంచాయతీ కార్యదర్శులు, మాజీ సర్పంచ్ లు,ఈజీఎస్,ఎంపిడిఓ సిబ్బంది పాల్గొన్నారు.

మిషన్ భగీరథ లీకేజీలను అధికారుల పరిశీలన

నవతెలంగాణ-మల్హర్రావు



మండలం లోని మల్లారం గ్రామపంచాయతీ పరిధిలోని వడ్డెర కాలనీ వాటర్ ట్యాంక్ ను, మిషన్ భగీరథ లీకేజీ ను శుక్రవారం మిషన్ భగీరథ ఏఈ హరిత ,పంచాయతీ కార్యదర్శి చెలుకల రాజు యాదవ్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఏఈ మాట్లాడారు. రాబోయే వేసవిని దృష్టిలో పెట్టుకొని సమ్మర్ యాక్షన్ ప్లాన్ తయారు చేసుకొని నీటి ఎద్దడి లేకుండా ప్రత్యామ్నాయ ఏర్పాటులో భాగంగా పరిశీలించడం జరిగిందన్నారు. గ్రామస్థాయిలో చిన్న చిన్న లీకేజీలు ఉంటే వెంటనే సరిచేసుకోవాలని పంచాయతీ కార్యదర్శికి సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.



జయశంకర్ భూపాలపల్లి జిల్లా పౌర సంబంధాల అధికారిగా ఎస్ శ్రీనివాస్ రావు

నవతెలంగాణ-భూపాలపల్లి

జయశంకర్ భూపాలపల్లి జిల్లా పౌర సంబంధాల అధికారిగా ఎస్. శ్రీనివాస్ రావు ను నియమిస్తూ సమాచార పౌర సంబంధాల శాఖ ప్రత్యేక కమిషనర్ ఎం.హనుమంతు రావు, ఐఏఎస్ శుక్రవారం ఉత్తర్వులు జారీ చేసారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా పౌర సంబంధాల అధికారిగా ఓ.డి పై విధులు నిర్వహిస్తున్న వి శ్రీధర్‌ను రాజన్న సిరిసిల్ల జిల్లాకు బదిలీ చేశారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఓడి పై పనిచేస్తున్న పౌర సంబంధాల అధికారి ఎస్.శ్రీనివాస్ రావు ను తిరిగి భూపాలపల్లి జిల్లా డిపిఆర్ఓగా కేటాయిస్తూ, వి.శ్రీధర్‌ను బాధ్యతల నుంచి రిలీవ్ చేయాలని సమాచార పౌర సంబంధాల శాఖ ప్రత్యేక కమిషనర్ ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి

నవతెలంగాణ-మహదేవపూర్

మహాదేవపూర్ మండలంలోని రాపల్లికోటట గ్రామానికి చెందిన బొచ్చు రాజు(30) రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. వివరాల్లోకెళ్తే.. రాపల్లి కోట గ్రామానికి చెందిన బొచ్చు రాజు శుక్రవారం గారిపెల్లి గ్రామంలో జరిగిన శుభ కార్యక్రమానికి వెళ్లాడు.తిరుగు ప్రయాణంలోమహాదేవపూర్ సమీపంలో అయ్యప్ప దేవాలయం వద్ద మోటార్ సైకిల్ కారు ఢీకొని తీవ్ర గాయాలు అయ్యాయి. సంఘటన స్థలానికి చేరుకున్న బంధువులు, పోలీసులు వెంటనే మహాదేవపూర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మెరుగైన వైద్యం కోసం వరంగల్ ఎంజిఎంకు తరలిస్తుండగా పరకాల సమీపంలో మృతిచెందాడు. వివరాలు సేకరించి కేసు దర్యాప్తు చేస్తున్నట్టు పోలీసులు తెలిపారు.



మేడారం జాతర నిర్వహణలో ఐదుగురు ఐఏఎస్ అధికారుల కేటాయింపు

నవతెలంగాణ-ఏటూరునాగారం ఐటీడీఏ

ఈనెల 17 నుంచి 24 వరకు మేడారం మహా జాతరలో ఏర్పాట్లు, పనులు జాతర విజయవంతం చేసేందుకు ప్రభుత్వ ముఖ్యకార్యదర్శి శాంతికుమారి ఐదుగురు ఐఏఎస్‌లను నోడల్ అధికారులుగా కేటాయిస్తూ శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు. డైరెక్టర్, హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ కమిషనర్ ఆర్‌వీ కర్ణన్, డైరెక్టర్ లేబర్ కమిషన్ అధికారి కృష్ణ



ఆదిత్య, ఖమ్మం మున్సిపల్ కమిషనర్ ఆదర్శ సురభి, రంగారెడ్డి అడిషనల్ కలెక్టర్ ప్రతిమా సింగ్, హనుమకొండ అడిషనల్ కలెక్టర్ రాధిక గుప్తాలను ప్రభుత్వం నియమించగా వారు శనివారం నుంచి జాతర నిర్వాహణలో పాల్గొననున్నారు. జాతరకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా శాఖల వారీగా చర్యలు తీసుకోని, మానిటరింగ్ చేయడానికి ఐదుగురు ఐఏఎస్‌లను నియమించడం జరిగింది.



నేడు మేడారంలో మంత్రుల పర్యటన

- ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

నవతెలంగాణ - ములుగ

శనివారం మేడారంలో రెవెన్యూ , సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, దేవాదాయ ధర్మాదాయ, అటవీ శాఖ మంత్రి కొండా సురేఖ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, పంచాయతీ రాజ్ స్త్రీ-శిశు సంక్షేమశాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క పర్యటించనున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అమ్మవార్ల గద్దేల ప్రాంగణం, మీడి యా పాయింట్, హరిత హెూటల్ , ఆర్టీసీ బస్టాండ్ , పరిసర ప్రాంతాల్లో జరుగుతున్నా ఏర్పాట్లను పరిశీలించారు. కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ వేణు గోపాల్, ఆర్డీఓ సత్యపాల్ రెడ్డి, డిపిఓ వెంకయ్య, తహసీల్దార్ రవీందర్ తదితరులు పాల్గొన్నారు.



50 భారీ గేట్లు, 3000 హెచ్చరిక బోర్డులు

- ఎంపిఎల్ బ్రాండింగ్ మేనేజర్ కార్తీక్ గౌడ్

నవతెలంగాణ - ములుగు

మేడారం జాతర సందర్భంగా ప్రజల భద్రత దృష్ట్యా, ట్రాఫిక్ నియంత్రణ కోసం హైదరాబాద్‌కు చెందిన ప్రముఖ స్టీల్ పైప్స్ కంపెనీ మహాలక్ష్మి ప్రొఫైల్స్ ప్రైవేట్ లిమిటెడ్ వారు రూ.6 లక్షల విలువ చేసే 50 బారికెడ్స్, రూ.2 లక్షలు విలువ చేసే 3000 హెచ్చరిక బోర్డ్స్ అందజేశారు. శుక్రవారం ములుగు డిస్ట్రిక్ట్ పోలిస్‌లకు కంపెనీ ప్రతినిధి పి కార్తిక్ గౌడ్ బ్రాండింగ్ మేనేజర్ మేడారం కమాండ్ అండ్ కంట్రోల్ రూమ్ వద్ద అందజేశారు. కంపెనీ సేవలకు జిల్లా ఎస్పి శబరిష్ ఎంపిఎల్ యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎస్పి ఏటూరునాగారం సిరిశెట్టి సంకీర్త్, ములుగు డిఎస్పి రవీందర్, సిఐ వస్రా శంకర్, ఆర్ఐ సంతోష్, ఎంపిఎల్ ఉద్యోగులు పాల్గొన్నారు.



మేడారంలో ముందస్తు వైద్య శిబిరం

నవతెలంగాణ- ములుగు

మేడారం లోని హరిత హెూటల్ వద్ద ఆర్బిఎస్కె ఆధ్వర్యంలో శుక్రవారం ముందస్తుగా వైద్య శిబిరం నిర్వహించారు. ఈ వైద్య శిబిరాన్ని జిల్లా వైద్యాధికారి అల్లెం అప్పయ్య సందర్శించారు. ఆర్బిఎస్కె వైద్యాధికారి డాక్టర్ బి నరహరి ఆధ్వర్యంలో మేడారం లోని హరిత హెూటల్ వద్ద మేడారం ముందస్తు జాతర సందర్భంగా మొక్కులు చెల్లించడానికి వస్తున్న, తిరిగి వెళ్తున్న సందర్శకుల కోసం వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ నరహరి మాట్లాడుతూ మేడారం సందర్శకులు అనారోగ్యం భారిన పడిన వారు ఉంటే వైద్య పరీక్షలు చేసి తగిన మందులు అందించినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫార్మాసిస్ట్ భాస్కర్, ఏఎన్ఎం రజిత వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



టీఎన్జీవోస్ జిల్లా యూనియన్ ధర్నా

నవతెలంగాణ - ములుగు

ములుగు జిల్లా కలెక్టర్ ఆఫీస్ ఆవరణలో టీఎన్జీవోస్ యూనియన్ జిల్లా అధ్యక్షులు పోలురాజు ఆధ్వర్యంలో శుక్రవారం ఆల్ ఇండియా స్టేట్ గవర్నమెంట్ ఎంప్లాయీస్ ఫెడరేషన్, జాతీయ ఉపాధ్యక్షులు మారం జగదీశ్వర్ ఆదేశాల మేరకు కలెక్టర్ ఆఫీస్ ఎదుట ధర్నా చేశారు. ఈ కార్యక్రమంలో ఓపీఎస్ పెన్షన్ విధానాన్ని పునరుద్దించాలని సిపిఎస్‌ను రద్దు చేయాలని, ఇన్కమ్ టాక్స్ 10 లక్షల రూపాయల వరకు పెంచాలని, కాంట్రాక్ట్ ఔట్‌సోర్సింగ్ ఉద్యోగస్తులను క్రమబద్ధీకరించాలని, అన్ని ప్రభుత్వ శాఖల్లో ఉన్న ఖాళీలను పూర్తి చేయాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను కోరుతు ధర్నా చేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రెసిడెంట్ కుమారస్వామి, వైస్ ప్రెసిడెంట్ రమాదేవి,డిఎఓ జీవన్ కుమార్,ఏ సునీల్ కుమార్, సుధాకర్, రాజు,లక్ష్మణ్, శ్రీవాణి, నవీన్,రాము, జయసింత,ఇందిరా, కవిత, నాగార్జున,టీఎన్జీవోస్ యూనియన్ సభ్యులు పాల్గొన్నారు.

మోడీ కార్మిక, కర్షక వ్యతిరేక విధానాలను ప్రతిఘటిద్దాం

దేశ వ్యాప్త సమ్మెలో కార్మిక సంఘాలు, ఎస్కెఎం నాయకులు జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా

నవతెలంగాణ - ములుగు

కేంద్ర బీజేపీ ప్రభుత్వం, నరేంద్ర మోడీ అనుసరిస్తున్న కార్మిక, రైతు, ప్రజా వ్యతిరేక, కోర్పొరేట్, మతతత్వ విధానాలను నిరసిస్తూ దేశవ్యాప్తంగా తలపెట్టిన కార్మిక సమ్మె, గ్రామీణ బంద్‌లో భాగంగా ములుగు జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు శుక్రవారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా కార్యదర్శి రత్నం రాజేందర్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో సంయుక్త కిసాన్ మోర్చా రాష్ట్ర నాయకులు ప్రసాదన్న, సీపీఎం జిల్లా కార్యదర్శి తుమ్మల వెంకట రెడ్డి, ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి జంపాల రవీందర్, ఎంసీపీఐ జిల్లా నాయకులు గుండెబోయిన చంద్రయ్య, సీపీఐ నాయకులు ఎండీ అంజాద్ పాషా మాట్లాడుతూ కార్మిక వర్గం పోరాడి సాధించుకున్న 44



కార్మిక చట్టాలను రద్దు చేసి, నాలుగు లేబర్ కోడ్ లు తీసుకువచ్చి యాజమాన్యాల దోపిడీకి చట్ట బద్ద అవకాశాన్ని కల్పించాడని విమర్శించారు. దేశ రైతాంగం మోడీ తెచ్చిన మూడు రైతు వ్యతిరేక చట్టాలను రద్దు చేయాలని, పద మూడు నెలలుగా ఢిల్లీ రాజధానిని కేంద్రంగా చేసుకొని పోరాడిన ఫలితంగా రైతు వ్యతిరేక చట్టాలను రద్దు చేస్తున్నామని మోడీ ప్రకటించిన సందర్భంగా ఇచ్చిన అనేక హామీలను విస్మరించారన్నారు. మళ్ళీ దొడ్డి దారిన ఆ చట్టాలను తెచ్చే ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. శాంతి యుత నిరసన తెలుపడానికి దేశ రాజధాని ఢిల్లీకి వెళ్లిన రైతులపై కేంద్ర బీజేపీ ప్రభుత్వం అత్యంత పాషవికంగా భాష్పవాయువులు ప్రయోగిస్తూ దాడులకు తెగబడుతోందని అన్నారు. ఢిల్లీకి రాకుండా రోడ్లపై మేకులు నాటారని ముళ్లకంచెలు బారికేడ్లు వేసి అడ్డుకుంటున్నారని అన్నారు. రైతులేమైనా ఉగ్రవాదులా అని ప్రశ్నించారు. స్కీం వర్కర్లకు ప్రధానమంత్రి అన్యాయం చేశారని అన్నారు. నేషనల్ మానిటైజేషన్ పైప్లైన్ పేరుతో దేశంలో ఉన్న సహజసంపదలు, ప్రభుత్వ రంగ సంస్థలను అప్పనంగా



కార్పొరేట్లకు తెగ నమ్ముతున్నారని విమర్శించారు. నరేంద్ర మోడీ కార్మిక కర్షక వ్యతిరేక విధానాలపై ప్రజానీకం తిరగబడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రజా సంఘాల జేఏసీ నాయకులు ముంజల బిక్షపతి గౌడ్, సీఐటీయూ, ఏఐటీయూసీ రైతు కూలీ సంఘాల నేతలు బండి నరసయ్య మంజుల, సరోజన, రాజు, కొమురయ్య బొమ్మిడ సాంబయ్య,రాజకుమారి, ఈశ్వరి, వందమంది తదితరులు పాల్గొన్నారు.

కార్మిక, కర్షక ప్రజా వ్యతిరేకి మోడీ...

నవతెలంగాణ-వాజేడు

అఖిల భారత కమిటీ పిలుపులో భాగంగా వాజేడు మండల కేంద్రంలో శుక్రవారం సీఐటీయూ, వ్యవ సాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో సమ్మె నిర్వహించి, సంత పాకల సెంటర్ నుండి ప్రదర్శన చేసి తహసీల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. అనంతరం వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి, కొప్పుల రఘుపతిరావు మాట్లాడుతూ స్కీమ్ వర్కర్‌లకు కనీసవేతనాలు అమలు చేయకుండా వెట్టి చాకిరీ చేయిస్తు శ్రమను దోచుకుంటున్నారని ఆరోపించారు. కనీసవేతనం రూ.26వేలు ఇవ్వాలని, పెన్షన్ రూ.10 వేలు ఇస్తూ ఈఎస్ఐ సౌకర్యాలు కల్పించాలన్నారు. దేశవ్యాప్తంగా రైతులు పోరాటం చేస్తుంటే, వారి సమస్యలు పరిష్కారం చేయకుంటా వారి పోరాటం అణచివేయాలని చూస్తున్నారని మండిపడ్డారు. మోడీకి వ్యతిరేకంగా కార్మిక కర్షక సంఘాలు పార్టీలు ఏకమై రానున్న ఎన్నికలలో బీజేపీని గద్దె దింపాలని పిలుపునిచ్చారు. అనంతరం తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు బచ్చల కష్ణబాబు, గుగ్గిళ్ల దేవయ్య, సీఐటీయూ నాయకులు శాంతకుమారి, దేవి, యాలం సరిత, నాయకులు తోలేం ముత్తయ్య, బచ్చుల సౌమ్య, పెదం రమాదేవి పాల్గొన్నారు.







కనీస వేతనం రూ.26వేలు చెల్లించాలి

ఏటూరు నాగారం ఐటీడీఏ : కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ వ్యతిరేక విధానాలు నిరసిస్తూ శుక్రవారం తాసిల్దార్ కార్యాలయం ముందు సిఐటియూ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఆశాలు అంగన్వాడీలు, రైతు వ్యవసాయ కార్మిక సంఘాలతో కలిసి దేశవ్యాప్త సమ్మెలో భాగంగా నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు దావూద్ మాట్లాడుతూ కార్పొరేట్ అనుకూల విధానాలను ప్రతిఘటిస్తూ ప్రభుత్వ రంగాలను కాపాడుకోవాలని అన్నారు. బీజేపీ అధికారంలోకి రాకముందు ఇచ్చిన హామీలన్ని నెరవేర్చకుండా ప్రజా సంపదను కార్పొరేట్లకు ధారాదత్తం చేస్తుందన్నారు. ఆశలు, అంగన్‌వాడీలకు కనీస వేతనం 26 వేలు చెల్లించాలన్నారు. సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం గ్రాడ్యుటీ చెల్లించాలన్నారు. నాలుగు లేబర్ కోర్టులను రద్దుచేసి నిరుద్యోగులకు ఉద్యోగ భద్రత కల్పించి తదితర డిమాండ్లు పరిష్కరించాలని కోరారు. అనంతరం తాసిల్దార్ ఖాజా మోహినుద్దీన్‌కు వినతి పత్రం అందించారు. ఆశ యూనియన్ నాయకులు సరిత మాధవి, రాజ్యలక్ష్మి, సాంబ లక్ష్మీ వినోద, నాగలక్ష్మి, లలిత, రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు యాకూబ్, సంపత్‌రావు, వ్యవసాయ కార్మిక సంఘం మండల నాయకుడు నాయిని కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

మంగపేట : కేంద్రంలో బీజేపీ అనుసరిస్తున్న ఆర్థిక దోపిడి, మతతత్వ విధానాలను ప్రజలు ఖండించాలని సీపీఎం మండల కార్యదర్శి జాగటి చిన్న అన్నారు. దేశవ్యాప్త సమ్మెలో భాగంగా సీఐటీయూ ఐక్య కార్యాచరణ కమిటీ ఆధ్వర్యంలో స్థానిక ఏఎన్ఎంల మద్దతుతో సీపీఎం నాయకులు శుక్రవారం డిప్యూటీ తహశీల్దార్ మల్లేశ్వర రావుకు వినతిపత్రం అందించారు. గత పది సంవత్సరాలుగా బిజెపి ప్రభుత్వం దేశంలో అనుసరిస్తున్న ఆర్థిక మతతత్వ విధానాల ఫలితంగా ప్రజల తలసరి ఆదాయాలు పడిపోయాయని అన్నారు. ఆక్స్‌ఫర్డ్ నివేదిక ప్రకారం దేశంలో 80 కోట్ల మంది దారిద్ర రేఖకు దిగువన ఉన్నారని, రైతులు కనీస మద్దతు ధరల కంటే తక్కువ ధరలకు వారి ఉత్పత్తులను అమ్మడం వల్ల ఏటా నాలుగు లక్షల కోట్లు నష్టపోతున్నారని అన్నారు. నేటికీ పంటల ప్రణాళిక లేకపోవడంతో రైతులు పెట్టిన పెట్టుబడి రాక అప్పులు తీరక ఆత్మహత్యలు పాల్పడుతున్నారని అన్నారు. అనంతరం పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని డిప్యూటీ తహసీల్దార్‌కు అందజేశారు. నాయకులు ఎల్బీ ముత్యాలు, ఏఎన్ఎంలు జమున రాణి, ఎం సీతమ్మ, జె.మమత, నాగలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



స్వంత డబ్బులతో రహదారి మరమ్మతులు

నవతెలంగాణ -తాడ్వాయి

మేడారం సమ్మక్క- సారలమ్మ వనదేవతల మహా జాతరకు పడిగాపూర్, ఎల్బాక గ్రామాలకు చెందిన సమ్మక్క వనదేవత (తమ్ముడు) సోదరుడు వనం పోతురాజు పూజారులు వనం పోతురాజు అడవిలో గుట్టపై నుండి గద్దెల వద్దకు రావడానికి రహదారిని ముండ్ల చెట్లను తొలగించి సొంత ఖర్చులతోనే గ్రామస్తులు మరమ్మతులు చేస్తున్నారు. మేడారం మహా జాతర సందర్భంగా 21న సారలమ్మ, పగిడిద్దరాజు, గోవిందరాజు వనదేవతలు గద్దెపైకి చేరుతారు. 22న ఉదయం సమ్మక్క సోదరుడు వనం పోతురాజు గద్దెలపై చేరిన అనంతరం సాయంత్ర సమ్మక్క చిలకలగుట్ట నుండి గద్దెలపైకి వస్తారు. ప్రతి సంవత్సరం ఆదివాసి సాంప్రదాయాల ప్రకారంగా ఆనవాయితీగా వస్తున్న ఆచారం. కానీ మహా జాతరలో వనం పోతురాజు వనదేవతకు సరైన గుర్తింపు లేదని వనం పోతురాజు పూజారులు అధికారులకు, పూజార్ల సంఘానికి విన్నవించుకుంటున్నారు. ఈసారి జాతరకైనా గద్దెల ప్రాంగణంలో వనం పోతురాజు వన దేవతకు సరైన గుర్తింపు ఇచ్చి, గద్దెల ప్రాంగణంలో వనం పోతురాజు హుండీలను కూడా ఏర్పాటు చేయాలని, సమ్మక్క- సారలమ్మ పగిడిద్దరాజు, గోవిందరాజు వనదేవతల పూజారులకు ఇచ్చే సౌకర్యాలు సదుపాయాలన్నీ వనం పోతురాజు పూజారులు కూడా కల్పించాలని వారు డిమాండ్ చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో వనం పోతురాజు పూజారులు, ఆదివాసి మహిళలు, యువకులు, ఆదివాసీలు తదితరులు పాల్గొన్నారు.



ఎంపీడీవోగా జవహర్ రెడ్డి బాధ్యతల స్వీకరణ

నవతెలంగాణ-గోవిందరావుపేట

మండల నూతన ఎంపీడీవో గార్లపాటి జవహర్ రెడ్డి శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. గతంలో ఇక్కడ ఎంపీడీవోగా విధులు నిర్వహించిన ప్రవీణ్‌కుమార్ హసన్‌పర్తి మండల ఎంపీడీవోగా బదిలీ కావడంతో మండల ఎంపీడీవోగా ధర్మసాగర్ మండలం నుండి ఎంపీడీవో గా విధులు నిర్వర్తించిన జవహర్ రెడ్డి ఇక్కడకు వచ్చారు. ఈ సందర్భంగా జవహర్ రెడ్డి మాట్లాడుతూ.. ప్రజలు ప్రజాప్రతినిధుల సహకారం సూచనలు సలహాలతో అభివృద్ధి పథంలో ముందుకు సాగుదాం అని అన్నారు. నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉండి ప్రజా సమస్యల పరిష్కారంలో చొరవ చూపుతానని అన్నారు. ప్రజలు ప్రజాప్రతినిధులు అధికారులు ఒకరికొకరు సమన్వయంతో పరస్పర సహకారంతో అభివద్ధి లక్ష్యంగా సాగుదామని అన్నారు.

మేడారం జాతర కంట్రోల్ రూమ్ ప్రారంభం

- టోల్ ఫ్రీ 1800-425-0620 : జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

నవతెలంగాణ -తాడ్వాయి

మేడారం మహా జాతర కంట్రోల్ రూమ్‌ను శుక్రవారం మేడారం ఐటీడీఏ క్యాంప్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి శ్రీజతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఇలా త్రిపాఠి మాట్లాడుతూ మేడారం జాతరకు కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేశాం అని సందర్శకులకు ఎలాంటి ఇబ్బందులూ తలెత్తిన కంట్రోల్ రూమ్ టోల్ ఫ్రీ నంబర్ 1800-425-0620ను సంప్రదించవచ్చని అన్నారు. ఈ టోల్ ఫ్రీ నంబర్ 19 వ తేదీ నుంచి అందుబాటులో ఉంటుందని అన్నారు. జాతర లో మొత్తం 382 సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి పర్యవేక్షణ చేస్తున్నామని, మూడు ఎమర్జెన్సీ రెస్పాన్స్ టీమ్స్ అందుబాటులో ఉంటాయని అన్నారు. జాతరలో ఎనిమిది జోన్లుగా, 42 సెక్టార్స్‌గా విభజించి ప్రతి జోన్‌లో నోడల్ అధికారి, జోనల్ అధికారి, సెక్టోరల్ అధికారి విధులలో ఉంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి శ్రీజ, అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వేణు గోపాల్, జిల్లా ఈ-డిస్ట్రిక్ మేనేజర్ దేవేందర్ తదితర అధికారులు పాల్గొన్నారు.



జాతరలో అధికారులు అంకితభావంతో పనిచేయాలి

- ఐటీడీఏ ప్రాజెక్ట్ ఆఫీసర్ అంకిత్
- మహా జాతరలో 40 ద్విచక్ర వాహన అంబులెన్సులు

నవతెలంగాణ -తాడ్వాయి

మేడారం మహా జాతర సందర్శకులకు ఇబ్బందులు కలగకుండా అంకితభావంతో విధులు నిర్వహించి, మేడారం మహా జాతరను విజయవంతం చేయాలని ఐటీడీఏ ప్రాజెక్టు ఆఫీసర్ అంకిత్ అన్నారు. శుక్రవారం మేడారంలోని ఇంగ్లీష్ మీడియం ఆశ్రమ పాఠశాలలో సెక్టోరియల్ అధికారులకు, ఇబ్బందికి రెండవ శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. మేడారం మహా జాతర పరిధి సెక్టోరల్ ఇన్‌చార్జిలను, సిబ్బందిని అయా ప్రదేశాల్లో కలుసుకొని చర్చించి పరిస్థితులను తెలుసుకున్నారు. అనంతరం వారితో సమావేశమై ఐటీడీఏపీఓ అంకిత్ మాట్లాడారు. జాతర విజయవంతానికి అధికారులు, ప్రజాప్రతినిధులు, స్వచ్ఛంద సంస్థలు, మీడియా, అన్ని వర్గాల వారు సమన్వయంతో పని చేయాలన్నారు. జంపన్నవాగు వద్ద అప్రమత్తంగా ఉండాలని విధుల్లో నిర్లక్ష్యంగా వ్యవహరించరాదని





తెలిపారు. పారిశుద్ధ్య నిర్వహణ నిరంతరం పకడ్బందీగా చేపట్టాలని అన్నారు. పారిశుద్ధ్య సిబ్బందికి యూనిఫాం, గ్లౌజ్‌లు, మాస్కులు ఇవ్వాలన్నారు. అన్ని పనులు సకాలంలో పూర్తి చేయాలన్నారు. ఆరోగ్య పరంగా మందులు అందుబాటులో పెట్టుకొని సర్వ సన్నద్ధంగా ఉండాలని వైద్య సిబ్బందికి సూచించారు. ఆలయ అలంకరణ, లైటింగ్, పరిసరాలు గిరిజన సంస్కృతి, సాంప్రదాయాల ప్రకారం జాతర నిర్వహించాలని అన్నారు. ఆయా శాఖల వారు సెక్టార్లను అంతర్గతంగా విభజించి, సిబ్బందికి షిఫ్టులవారీగా విధులు అప్పజెప్పాలన్నారు. గద్దెల వద్ద మెరుగైన సేవలు అందించాలని సూచించారు. రద్దీ అధికంగా ఉండనున్న నేపథ్యంలో అత్యవసర వైద్య సేవలు అందించడం కోసం ద్విచక్ర వాహన 40 అంబులెన్స్‌లను గిరిజన మ్యూజియం వద్ద జాతరల ప్రారంభించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్(రెవెన్యూ) వేణు గోపాల్, ఐటీడీఏ ఏపీవో వసంతరావు, ఎస్ఓ రాజ్ కుమార్, డిడి పోచం, సెక్టోరల్ అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.





ప్రజల కోసం ప్రజాసేవ చారిటబుల్ ట్రస్ట్

- కుడుములు లక్ష్మీ నారాయణ

నవతెలంగాణ-మంగపేట

ఆపదలో ఉన్న ఆపన్నులకు, పేద ప్రజలకు సేవలు అందించడం కోసమే తాము ప్రజాసేవ చారిటబుల్ ట్రస్ట్‌ను ఏర్పాటు చేసినట్లు ప్రజాసేవ చారిటబుల్ ట్రస్ట్ గౌరవ అధ్యక్షుడు కుడుములు లక్ష్మీనారాయణ తెలిపారు. శుక్రవారం మండల కేంద్రంలోని కస్తూరిబాయి వద్ధాశ్రమంలో వద్దులకు ప్రజాసేవ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో 25 కిలోల బియ్యం, పండ్లు, స్వీట్లు పంపిణీ చేశారు. అనంతరం లక్ష్మీ నారాయణ మాట్లాడుతూ ప్రజలకు సేవ చేయాలనే సత్ సంకల్పంతో ఈ ట్రస్ట్ ను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రజా సేవ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో విద్యార్థులకు, వృద్ధులకు, పేదలకు సాయమందించడంలో ముందు వరసలో ఉంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజాసేవ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ గుడివాడ శ్రీహరి,గౌరవ సలహాదారులు గుండేటి రాజు యాదవ్,చల్లగురుగుల తిరుపతి, సదనపల్లి కరివర్ధన్, గౌని రమేష్, పిల్లలమర్రి వేణు, ముప్పారపు సందీప్,మూగల రాము, సాయి తదితరులు పాల్గొన్నారు.



సీతారామచంద్ర స్వామి 11వార్షికోత్సవం

నవతెలంగాణ-మహదేవపూర్

మహాదేవపూర్ మండలంలోని ఎల్కేశ్వరంగ్రామంలో శుక్రవారం శ్రీ సీతారామచంద్ర స్వామి 11వార్షికోత్సవం దేవాలయ ప్రాంగనంలో స్వామి శిష్యులు వరుణ్ ,అర్చిత్ ప్రహ్లాదచార్యులు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. సీతారాముల కళ్యాణ మహోత్సవం జరిపించారు. ఈకార్యక్రమంలో విగ్రహా దాతలు ఓరగంటి శ్రీనివాస్ విజయరాణి పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు.





ప్రభుత్వ భూమిలో...

దర్జాగా రియల్ దందా

204 సర్వే నెంబర్‌లో ప్లాట్లుగా చేసిన వైనం

గుంటకు 10 నుండి 14 లక్షలు పలుకుతున్న ధర

చూసి చూడనట్లుగా వ్యవహరిస్తున్న రెవెన్యూ అధికారులు

నవతెలంగాణ-గణపురం

ప్రభుత్వ భూమిలో దర్జాగా రియల్ దందా ను కొనసాగిస్తున్నారు. స్తానికంగా 204 సర్వే నెంబర్‌లో ఏకంగా ప్లాట్లు చేసి హద్దులు పెట్టారు జాతీయ రహదారికి ఆనుకొని ఉన్న భూమిని ఆక్రమించుకొని ప్లాట్లు చేసినప్పటికీ రెవెన్యూ అధికారులు అటువైపు కన్నెత్తి కూడా చూడకపోవడం విడ్డూరమని పులువురు ఆరోపిస్తున్నారు. మండలంలోని గాంధీ నగర్ మైలారం గ్రామాల మధ్య ఉన్న 204 సర్వేనెంబర్ లో దాదాపు 8 ఎకరాల భూమి ఉంది. ఈ భూమి జాతీయ రహదారి కి ఆనుకొని ఉండడంతో డిమాండ్ కూడా బాగా పెరిగింది. దీన్ని ఆసరా చేసుకున్న కొందరు భూమిని కబ్జా చేసి ఏకంగా ప్లాట్లుగా విభజించి గుంటకు రూ.10 లక్షల నుండి 14 లక్షలకు విక్రయిస్తున్నారు. గాంధీనగర్ గ్రామం మొత్తం ప్రభుత్వ భూమి అయినప్పటికీ కొందరు ఒక ముఠాగా ఏర్పడి ప్రభుత్వ భూములను అమ్మడం కొనడం లాంటివి కొనసాగిస్తున్నారు. ప్రభుత్వ భూమిని కాపాడవలసిన రెవెన్యూ అధికారులు ముడుపులకు అమ్ముడుపోయి అటువైపు కన్నెత్తి కూడా చూడకపోవడంతో రియల్ తండా విపరీతంగా కొనసాగుతున్నట్టు సమాచారం. ఇప్పటికైనా రెవెన్యూ అధికారులు స్పందించి ప్రభుత్వ భూమిని కాపాడాలని మండల ప్రజలు కోరుతున్నారు

కబ్జా చేసిన వారిపై కేసులు నమోదు చేస్తాం :

గాంధీనగర్ గ్రామంలో ప్రభుత్వ భూమిని ఆక్రమించుకున్న వారిపై కేసును నమోదు చేస్తాం. 204 సర్వే నెంబర్ లో హద్దులు పాతిన వాటిని తొలగిస్తాం. ఆర్ఐ రహీం పాషా కు ఆదేశాలు జారీ చేశాం. ప్రభుత్వ భూమిని ఎవరు కబ్జా చేసిన సహించేది లేదు.

-తహసీల్దార్ మురళీధర్‌రావు

ఏజెన్సీ ప్రాంత ఉద్యోగులకు ప్రాధాన్యత ఇవ్వాలి

పీఆర్టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి శంకర్ నేత

నవతెలంగాణ-మహాదేవపూర్

ఐటీడీఏ పరిధిలోకి రాని ఏజెన్సీ ప్రాంత ఉద్యోగులకు ప్రాధాన్యత ఇవ్వాలి పీఆర్టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి శంకర్ నేత కోరారు. శుక్రవారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల (ఉ/మీ)లో దినదర్శిని (డైరీ) ఆవిష్కరణ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. సదరు ఉపాధ్యాయులకు ప్రోత్సాహం అందించాలన్నారు. ఏజెన్సీ భత్యం ఉండాలని, దీని ద్వారా ఏజెన్సీ ప్రాంతాల్లో అభివృద్ధి చేయుటకు ఉద్యోగ ఉపాధ్యాయులు మరింత కృషి చేస్తారని అన్నారు. అనంతరం ప్రధానోపాధ్యాయులు బి ప్రకాష్ బాబు మాట్లాడుతూ... స్వల్పకాలిక ప్రణాళికల ద్వారా ఉపాధ్యాయులు,విద్యార్థులు అయోమయానికి గురయ్యే ప్రమాదం ఉందన్నారు. జీవో 317 ద్వారా నష్టపోయిన బాధితుల అందరికీ సత్వరమే న్యాయం చేయాలన్నారు. ఈ వేసవిలో పండితుల ఇతర ఉపాధ్యాయుల బదిలీలు, ప్రమోషన్లన్నీ చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా బాధ్యులు కె.అశోక్ కుమార్ ఎల్కటి.శరత్,కె.అనిల్ కుమార్, కుమార స్వామి,రాజు నాయక్,మల్లేశం,కోటేష్ మరియు తదితర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



కేటీపీపీలో కేటుగాళ్లు...

నకిలీ సర్టిఫికెట్లతో 34 మంది

ఉద్యోగాలు చేస్తున్న వైనం

అధికారుల అండదండలు !

జెన్కోను పరిశీలించిన థర్మల్ డైరెక్టర్ లక్ష్మయ్య

నవతెలంగాణ-గణపురం

కాకతీయ థర్మల్ విద్యుత్ కేంద్రంలో కేటుగాళ్లు ఉన్నారు గత కొన్ని సంవత్సరాలుగా నకిలీ సర్టిఫికెట్లతో ఉద్యోగాలు చేస్తూ కెటిపిపి ని బ్రష్టు పట్టిస్తున్న సంఘటన కాకతీయ థర్మల్ విద్యుత్ కేంద్రంలో చోటు చేసుకుంది. ఈ విషయాన్ని పలువురు ఉద్యోగులు గుసగుసలాడుతున్నారు. విద్యుత్ కేంద్రంలో నకిలీ విద్యార్హత ధ్రువీకరణ పత్రాలు సష్టించి 34 మంది ఆర్టిజన్ లుగా ఉద్యోగాలు పొంది ఉద్యోగాలు చేస్తున్నట్లు సమాచారం కాగా ఈ విషయం ఆ నోట ఈ నోట బయటపడడంతో నాలుగు రోజులుగా విజిలెన్స్ అధికారులు విచారణ చేపట్టినట్లు తెలిసింది. ఈ నకిలీలకు జెన్కోలో పనిచేస్తున్న కొందరు ఉన్నత స్థాయి అధికారుల అండదండలున్నట్టు సమాచారం. గతంలో ఇక్కడ పనిచేసి బదిలీపై వెళ్లిన ఉన్నత స్థాయి అధికారులు ఈ దందాను కొనసాగించినట్లు తెలుస్తోంది. అధికారుల బంధువులు స్నేహితుల పిల్లలు, వాళ్ల ఊరివాళ్ల కు నకిలీ సర్టిఫికెట్లు సృష్టించి ఉద్యోగాలు ఇప్పించినట్లు సమాచారం. విద్యుత్ కేంద్రంలో సుమారు 800 కు పైగా ఆర్టిజన్ కార్మికులు విధులు నిర్వహిస్తున్నారు. కేటిపిపి ప్రారంభం నుండి పలు కంపెనీల్లో తాత్కాలిక పద్ధతిలో పనిచేసి పాసులను సంపాదించుకొని వారి పనితీరు ఆధారంగా సంస్థలో శాశ్వత ప్రతిపాదికన ఆర్టిజన్ ఉద్యోగాలుగా నియామకం అయ్యారు. మరికొందరు కంపెనీలో పని చేయకుండానే దొంగ పాసులు సష్టించి ఆ కంపెనీలో పని చేసినట్లు పాసులు సంపాదించుకొని ఉద్యోగాల్లో చేరారు. వాస్తవానికి ఈ ఉద్యోగాల్లో మూడు కేటగిరీలు స్కిల్, సెమి స్కిల్డ్, అన్ స్కిల్డ్‌గా ఉంటారు. స్కిల్డ్, సెమిస్కిల్డ్ వారు ఐటిఐ, లేదా డిప్లమా చేసిన వారై ఉండాలి. అన్ స్కిల్డ్ ఉద్యోగులు 10వతరగతి గాని, ఇంటర్ తదితర కోర్సులు



చేసిన వారై ఉంటారు. వీరికి వేతనాలు కూడా మూడు కేటగిరీలుగా చెల్లిస్తారు. అయితే సదరు కార్మికులు నకిలీ సర్టిఫికెట్లు సృష్టించి ఈ ఉద్యోగాల్లో చేరి విధులు నిర్వహిస్తున్నారు.ఈవిషయం బయటపడడంతో ఒక ఉన్నత స్థాయి అధికారి నకిలీల వద్ద నుండి భారీ మొత్తంలో డబ్బులు తీసుకున్నట్లు సమాచారం. ఈక్రమంలో కాకతీయ థర్మల్ విద్యుత్ కేంద్రం నకిలీ సర్టిఫికెట్ల దందా విషయంలో థర్మల్ డైరెక్టర్ లక్ష్మయ్య శుక్రవారం కాకతీయ థర్మల్ విద్యుత్ కేంద్రానికి చేరుకొని విచారణ చేపట్టినట్లు తెలిసింది. విజిలెన్స్ అధికారులు విచారణ చేపట్టి నాలుగు రోజులు గడవగా థర్మల్ డైరెక్టర్ కూడా ఆయన స్థాయిలో విచారణ చేపట్టినట్లు సమాచారం. జెన్కో అధికారులను ఒక్కొక్కరిగా పిలిపించుకొని ప్లాంట్ విషయం మాట్లాడుతూ నకిలీ సర్టిఫికెట్ల విషయంపై విచారణ చేపట్టినట్లు సమాచారం



మెరుగైన ఫలితాల కోసం కృషి చేయాలి

జిల్లా విద్యాశాఖ అధికారి డాక్టర్ మహమ్మద్ అబ్దుల్ హై

నవతెలంగాణ -ములుగు

ములుగు జిల్లాలోని విద్యార్థులు పదవ తరగతి వార్షిక పరీక్షలలో ఉత్తమ ఫలితాలు సాధించడం కోసం కృషి చేయాలని జిల్లా విద్యాశాఖ అధికారి డాక్టర్ మహమ్మద్ అబ్దుల్ హై అన్నారు.

శుక్రవారం జిల్లాలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులతో పదవ తరగతి వార్షిక పరీక్షల సంసిద్ధత సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డీఈఓ మాట్లాడుతూ విద్యార్థులకు పరీక్షల పట్ల ఉన్న భయాందోళనలను తొలగించి ప్రశాంతమైన వాతావరణంలో పరీక్షలు రాసేలా విద్యార్థులకు కౌన్సిలింగ్ ఇవ్వాలని అన్నారు. పదవ తరగతి ఇంటర్నల్ మార్క్స్ వెరిఫికేషన్ టీమ్స్ పాఠశాలలు సందర్శిస్తాయని అన్నారు. వారి సందర్శన అనంతరం అప్రూవ్ అయిన తర్వాత మాత్రమే వెబ్‌సైట్లఓ అప్లోడ్ చేయాలని అన్నారు. అర్హత గల విద్యార్థులకు రవాణా భత్యం మంజూరు చేస్తామన్నారు. వారి అకౌంట్ల వివరాలు జిల్లా విద్యాశాఖ అధికారి కార్యాలయంలో అందజేయాలని అన్నారు. ప్రతినెల మూడవ శనివారం తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల సమావేశం నిర్వహించాలని అన్నారు. ఈనెల నిర్వహించే తల్లిదండ్రుల ఉపాధ్యాయుల సమావేశంలో పదవ తరగతి విద్యార్థులు ఇంటి వద్ద పరీక్షలకు సిద్ధం చేయడం, చదివించడంపై తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలని అన్నారు. జాతీయ సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఫిజికల్ సైన్స్, బయో సైన్స్ ఫోరం వారి సౌజన్యంతో నిర్వహించే సైన్స్ టాలెంట్ టెస్ట్ ను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డీసీఈబీ కార్యదర్శి ఏ విజయమ్మ, సమగ్ర శిక్ష కోఆర్డినేటర్లు బద్దం సుదర్శన్ రెడ్డి, అర్షం రాజు, సాంబయ్య, రమాదేవి, ఏసీజీఈ జయదేవ్, మండల విద్యాశాఖ అధికారులు మరియు జిల్లాలోని ప్రధానోపాధ్యాయులు పాల్గొనడం జరిగింది.

రూ. 80వేల విలువైన కలప పట్టివేత

నవతెలంగాణ-ఏటూరునాగారం ఐటిడిఏ



మండల కేంద్రంలోని బెజ్జంకి వేణుగోపాల్ అనే కార్పెంటర్ వద్ద అక్రమంగా నిల్వ ఉన్న టేకు కలపను స్వాధీనం చేసుకున్నట్లు డీఆర్ఓ నరేందర్ తెలిపారు. అక్రమ కలప ఉందని సమాచారం రావడంతో శుక్రవారం మండల కేంద్రంలోని ఓంకార్ వీధిలో కార్పెంటర్ వద్ద తనిఖీలు చేయగా రూ. 80వేలు విలువ చేసే టేకు కలప లభించినట్లు ఆయన తెలిపారు. దానిని రేంజ్ కార్యాలయం తరలించి సీజ్ చేశామన్నారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు వెల్లడించారు. ఈ తనిఖీలో ఎఫ్‌బీఓ దయానంద్, రవికాంత్, సిబ్బంది పాల్గొన్నారు.

'నచ్చిన మల్లెలు' పుస్తకావిష్కరన

నవతెలంగాణ-మల్హర్‌రావు



మండల కేంద్రమైన తాడిచెర్ల జిల్లా పరిషత్ ప్రభుత్వ పాఠశాలలో 1968-69వ బ్యాచ్ పదోవ తరగతి పూర్వ విద్యార్థి, రిటైర్డ్ పిఈటి మల్కా నారాయణరావు రాసిన నచ్చిన మల్లెలు అనే పుస్తకాన్ని శుక్రవారం తాడిచెర్ల హైస్కూల్‌లో భూపాలపల్లి జిల్లా విద్యాధికారి రాంకుమార్ శుక్రవారం ఆవిష్కరించారు. నచ్చిన మల్లెలు పుస్తకాన్ని రాసి ఉపాధ్యాయులకు, విద్యార్థులకు అందజేయడం చాలా అభినందనీయమన్నారు. గత సంవత్సరంలో పదోవ తరగతిలో ప్రథమ స్థానంలో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులకు రూ.5వెలు, పేద విద్యార్థులైన ఇద్దరికి రూ.3వేల చొప్పున, క్రీడల్లో ప్రథమ స్థానం రాణించిన విద్యార్థులకు నారాయణ రావు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రదనోపాధ్యాయుడు మల్కా భాస్కర్‌రావు, రిటైర్డ్ ఉపాధ్యాయులు డి.రాజేశ్వర్ రావు,ఎల్ రాజయ్య,సీఎంఓ కిషన్ రావు,ఏఎంఓ లక్ష్మన్ కుమార్,సెక్టోరియల్ అధికారి కరుణాకర్, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

అసాంఘిక కార్యకలాపాలకు అడ్డుకట్టవేయాలి

జ్వాలా చారిటబుల్ ట్రస్ట్

నవతెలంగాణ-మంగపేట

కమలాపురంలోని పల్లె ప్రకృతివనం కేంద్రంగా కొనసాగుతున్న అసాంఘిక కార్యకలాపాలకు అడ్డుకట్ట వేయడంతోపాటు ఆకతాయిల ఆట కట్టించాలని జ్వాలా చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు కోరారు. శుక్రవారం కమలాపురం పంచాయతీ కారోబార్ కొమురవెల్లికి వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా జ్వాలా చారిటబుల్ ట్రస్ట్ ప్రధాన కార్యదర్శి మునిగాల రాకేష్ మాట్లాడుతూ గ్రామ ప్రజల సౌకర్యార్థం ఏర్పాటు చేసిన ప్రకతి వనంలో ఆకతాయిలు మద్యం సేవించి సీసాలు, ప్లాస్టిక్ కవర్లు, గ్లాసులు అక్కడే వదిలి చిందరవందరగా చేస్తున్నారని అన్నారు. పిల్లా పాపలతో సాయంత్రం వేళ సేద తీరుదామని ప్రకతి వణంకు వెళితే అక్కడ మద్యం బాటిళ్ల దర్శన మిస్తుండడంతో వెళ్లిన వారు వెంటనే ఇంటిముఖం పట్టాల్సి వస్తుందన్నారు. పల్లె ప్రకతి వనాలాలో ఆకతాయి పనులకు పాల్పడుతున్న వారిని



గుర్తించి చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రతి ప్రకృతి వనం ముందు జరిమాన బోర్డ్ లను ఏర్పాటు చేయాలని కోరారు. జ్వాలా చారిటబుల్ ట్రస్ట్ గౌరవ సలహదారులు కోలగట్ల నరేష్ రెడ్డి, ట్రస్ట్ చైర్మన్ కోడెల నరేష్, కార్యవర్గ సభ్యులు రోహిత్, ఇంత్యాజ్ పాల్గొన్నారు.

7
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
మహబూబాబాద్-జనగామ
శనివారం ఫిబ్రవరి 17, 2024 www.navatelangana.com

బదిలీ అయిన ఎస్సైకి ఘనంగా సన్మానం



నవతెలంగాణ-పెద్దవంగర

మండలంలో సమర్థవంతంగా విధులు నిర్వహించిన ఎస్సై పిల్లల రాజు బదిలీ అయ్యారు. అయనను రజక సంఘం మండల అధ్యక్షుడు బోనగిరి లింగమూర్తి శాలువాతో శుక్రవారం ఘనంగా సన్మానించారు. అనంతరం లింగమూర్తి మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగులకు బదిలీ సర్వసాధారణమని వారు ఎక్కడ విధులు నిర్వహించిన అంకిత భావంతో వృత్తి ధర్మాన్ని నిర్వర్తించి పోలీసు శాఖకు మంచి పేరు తీసుకు రావాలని ఆకాంక్షించారు. మండలంలో శాంతి భద్రతల పరిరక్షణలో తనదైన ముద్ర వేశారని కొనియాడారు. ఎస్సై మాట్లాడుతూ విధి నిర్వహణలో తనకు సహకరించిన మండల ప్రజలకు, ప్రజాప్రతినిధులకు, సిబ్బందికి ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏఎస్సై కుమారస్వామి, కానిస్టేబుల్స్ మహేష్, సురేష్, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

అంతర్గత రోడ్లతో గ్రామాలు అభివృద్ధి

- గుండెపుడి ఎంపీటీసీ పులుసు రజిత చిరంజీవి



నవతెలంగాణ-మరిపెడ

సీసీ రోడ్లతోనే గ్రామాల అభివృద్ధి చెందుతాయని గుండె పూడి ఎంపీటీసీ పులుసు రజిత చిరంజీవి అన్నారు. శుక్రవారం మండలంలోని గుండెపుడి గ్రామంలో సీసీ రోడ్డు పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీటీసీ పులుసు రంజిత చిరంజీవి మాట్లాడుతూ గ్రామాన్ని రాజకీయ పార్టీలకతీతంగా అభివృద్ధి చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి వెంకన్న, కాంగ్రెస్ నాయకులు గడ్డం దామోదర్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ సూరబోయిన ఉప్పలయ్య, నాయకులు గడ్డం వెంకటరెడ్డి, వడ్లకొండ బాబు,పెద్దపులి శ్రీనివాస్,కోట కళింగ రెడ్డి,గ్రామ యూత్ అధ్యక్షులు రేఖ ప్రవీణ్ కుమార్, ఉపాధ్యక్షులు నరేష్, కార్యదర్శి బింగి అశోక్, యాకేష్, నగేష్, రాజు యాకస్వామి, యువకులు పాల్గొన్నారు.



వివాహ వేడుకల్లో పాల్గొన్న ఝాన్సీ రెడ్డి

నవతెలంగాణ-కొడకండ్ల

మండలంలోని చెరువును తండాకు చెందిన కాంగ్రెస్ కార్యకర్త వాంకుడోత్ కిషన్ కుమారుడు సుమన్ సుమ వివాహ వేడుకల్లో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కాంగ్రెస్ కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటానని ఎవరు అధైర్యపడాల్సిన పనిలేదన్నారు.కాంగ్రెస్‌లో ఎంత మంది చేరిన పార్టీ కోసం కష్టపడిన వాళ్లకి యశస్విని రెడ్డి గెలుపు కోసం కృషిచేసిన వారిని పార్టీ తప్పకుండా గుర్తిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండలాధ్యక్షుడు సురేష్ నాయక్, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



ట్రాఫిక్ నిబంధనలను ఉల్లంఘిస్తే చర్యలు తప్పవు

- పాలకుర్తి సీఐ మహేందర్ రెడ్డి

నవతెలంగాణ-పాలకుర్తి

ట్రాఫిక్ నిబంధనలను ఉల్లంఘిస్తే చర్యలు తప్పవని పాలకుర్తి సీఐ గట్ల మహేందర్ రెడ్డి అన్నారు. శుక్రవారం పోలీస్‌స్టేషన్‌లో వ్యాపారస్తులతో ఏర్పాటు చేసిన సమావేశంలో పాలకుర్తి ఎస్సై మోడం సాయి ప్రసన్న కుమార్‌తో కలిసి సిఐ మహేందర్ రెడ్డి మాట్లాడుతూ షాపుల ముందు పార్కింగ్ చేసే వాహనాలను క్రమ పద్ధతిలో ఏర్పాటు చేసే విధంగా చర్యలు చేపట్టాలని సూచించారు. వాహనాలను రోడ్లపైనే విచ్చలవిడిగా పార్కింగ్ చేయడంతో ట్రాఫిక్‌కు ఇబ్బందిగా మారి ప్రమాదాలు జరుగుతున్నాయని తెలిపారు. ట్రాఫిక్ నిబంధనలను పాటించకుంటే ఎంవీఐ ఆక్ట్ ప్రకారం ప్రతీ వాహనంపై జరిమానా విధించి షాపు యజమానులపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. షాపు యజమానులు సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్సైలు లింగారెడ్డి, యాకూబ్ హుస్సేన్, పోలీస్ సిబ్బంది, వ్యాపారస్తులు పాల్గొన్నారు.

సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి...

సైబర్ నేరాలపై విద్యార్థిని విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలని పాలకుర్తి సీఐ గట్ల మహేందర్ రెడ్డి సూచించారు. శుక్రవారం మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు సైబర్ నేరాలపైమోడం సాయి ప్రసన్న కుమార్‌తో కలిసి అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా సిఐ మహేందర్ రెడ్డి మాట్లాడుతూ రోజురోజుకు సైబర్ నేరాలు ఎక్కువగా జరుగుతున్నాయని, సైబర్ నేరాలను నివారించేందుకు ప్రతి ఒక్కరు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అత్యవసర సమయాల్లో 100కు డైల్ చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పాయం శోభారాణి, ఉపాధ్యాయులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

గ్రామాభివృద్ధి నిధుల్ని మళ్ళించొద్దు

- రాజవరం ఎంపీటీసీ లలితాశ్యాంకుమార్ రెడ్డి

నవతెలంగాణ-స్టేషన్‌ఘనపూర్

గ్రామ అభివృద్ధి కోసం వచ్చిన నిధుల్ని మరలిస్తే ఊరుకోబోమని చిల్పూర్ మండలం రాజవరం ఎంపీటీసీ లలితాశ్యాంకుమార్ రెడ్డి హెచ్చరించారు. శుక్రవారం వారు రాజవరం గ్రామంలో విలేకరులతో మాట్లాడారు. దివంగత జెడ్పీ చైర్మన్, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు పాగాల సంపత్ రెడ్డి చొరవతో గ్రామానికి పలు అభివృద్ధి పనులు మంజూరయ్యాయని, కాగా ప్రస్తుత జిల్లా తాత్కాలిక పాలకులు, సంబంధిత శాఖ అధికారులు తిరిగి పనుల్ని రద్దు చేయ చూస్తున్నారని ఆరోపించారు. ఇప్పటికైనా తమ గ్రామ అభివృద్ధికి గత ప్రభుత్వంలో మంజూరైన పనుల్ని త్వరితగతిన పూర్తి అయ్యేలా చూడాలే గానీ, అర్ధంతారంగా ఇబ్బందులు పెడితే ఊరుకోబోమన్నారు.

అదుపుతప్పి చెట్టు ఢీకొన్న కారు - డ్రైవర్ మృతి



నవతెలంగాణ-కొడకండ్ల

కారు అదుపు తప్పి చెట్టును ఢీకొన్న సంఘటనలో రామవరం గ్రామానికి చెందిన బండారి సుధీర్ మృతి చెందిన శుక్రవారం చోటు చేసుకుంది. స్థానిక ఎస్ఐ శ్రవణ్ కుమార్ కథనం ప్రకారం కారు కిరాయి నిమిత్తం ప్యాసింజర్లను స్టేషన్‌ఘన్పూర్‌లో డ్రాప్ చేసి తిరిగి వస్తున్న క్రమంలో కారు వేగం కంట్రోల్ కాకపోవడంతో అదుపుతప్పి చెట్టును ఢీకొనడంతో శ్రవణ్‌కు తీవ్ర గాయాలు కాగా 108లో ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందినట్లు ఆయన తెలిపారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. మృతుడికి కుమార్తె, భార్య ఉన్నారు.

తెలంగాణ కళావేదిక రాష్ట్ర కార్యదర్శిగా ప్రవీణ్ కుమార్



నవతెలంగాణ-కొడకండ్ల

తెలంగాణ రాష్ట్ర అవతరణ కోసం మలిదశ ఉద్యమంలో ప్రజలను చైతన్య పరుస్తూ అనేక ప్రజా పోరాటాల్లో తన ఆటపాటలతో ప్రజలను చైతన్యపరచి నందుకు నా ప్రతి పని గుర్తించి రాష్ట్ర కార్యదర్శిగా నియామకం చేసినందుకు ప్రవీణ్‌కుమార్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం సాధించడంలో కీలకంగా పనిచేసిన ఉద్యమకారులకు స్వరాష్ట్రంలో టిఆర్ఎస్ హయాంలో తీవ్ర అన్యాయం చేశారు. ప్రజలను చైతన్య పరిచే సత్తా ఉన్న కళాకారులమైన మేము చైతన్యం కాకపోవడం చాలా బాధాకరమన్నారు. పదేళ్ల పరిపాలనలో నిరుద్యోగ కళాకారులమైన మేము ఎన్నోసార్లు ప్రభుత్వానికి సాంస్కృతిక సారధికి విన్నవించుకున్నా కూడా పట్టించుకున్న నాథుడే లేడు. ప్రభుత్వం కళాకారుల ఎడల వివక్షత మాని కళాకారులకు జీవనోపాధి కల్పించి వారి యొక్క కుటుంబాలను ఆదుకోవడానికి సహాయ సహకారాలు అందించాలని కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఆధ్వర్యంలో నైనా కళాకారులను గుర్తించి వారికి తగిన న్యాయం చేయాలని కోరారు. ఈ ప్రభుత్వం కూడా కళాకారులను విస్మరించినట్లయితే రానున్న రోజుల్లో కళాకారుల హక్కుల కోసం పోరాడడానికి నకిరేకంటి కిరణ్ కుమార్ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర నిరుద్యోగ కళాకారులందరూ ఐకమత్యంతో కలిసి ముందుకు కొనసాగుతారన్నారు. నాపై నమ్మకంతో బాధ్యత అప్పగించిన రాష్ట్ర అధ్యక్షులు నకిరేకంటి కిరణ్ కుమార్‌కు ధన్యవాదాలు తెలిపారు.

బీసీ కులగనన తీర్మానం అభినందనీయం

నవతెలంగాణ-జనగామ

బీసీ కుల గరుణ కోసం కాంగ్రెస్ ప్రభుత్వం తీర్మానం చేపట్టడం అభినందనీయమని కాంగ్రెస్ ఓబిసి జనగామ జిల్లా నాయకులు లోతుకుంట్ల ప్రవీణ్, ఉడుత రవి యాదవ్ అన్నారు. శుక్రవారం స్థానిక అంబేద్కర్ చౌరస్తాలో బాణాసంచా పేల్చి సంతోషాన్ని వ్యక్తం చేశారు.ఈసందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ అధికారంలోకి వ చ్చిన తర్వాత అనేక సంక్షేమ పథకాలు అమలు పరుస్తుందని చెప్పారు. బీసీ కులగణన కోసం అ సెంబ్లీలో తీర్మానం ప్రవేశ పెట్టడం హర్షించ్చదగ్గ విషయమని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు మోటే శ్రీనివాస్, ఆకుల లక్ష్మయ్య, దామెర నాగరాజు, మోర్తల ప్రభాకర్, యూత్ కాంగ్రెస్ నాయకులు బస్వాగాని అనిల్ గౌడ్, బీసీ నాయకులు చెరుకూరి శ్రీనివాస్ యాదవ్,బండారి ప్రభాకర్, మచ్చ ప్రవీణ్, తాటిపాముల రాజు, కుకట్ల గణేష్, సామల పరమేశ్వర్, రాంచందర్, సంపత్, రాజు గౌడ్, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.



మిషన్ భగీరథలో లీకేజీలను అరికట్టాలి

- అసెంబ్లీలో డోర్నకల్ సమస్యలను ప్రస్తావించిన

ఎమ్మెల్యే డాక్టర్ జాటోత్ రాంచందర్ నాయక్



నవతెలంగాణ-మరిపెడ

డోర్నకల్ నియోజకవర్గంలోని అబ్బాయి పాలెం గ్రామం వద్ద నిర్మించిన మిషన్ భగీరథ అస్తవ్యస్తంగా ఉందని డోర్నకల్ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ డాక్టర్ జాటోత్ రామచందర్ నాయక్ ఆవేదన వ్యక్తం చేశారు. శుక్రవారం అసెంబ్లీలో జరిగిన ప్రశ్నోత్తరాల సమయంలో సంతు సేవాలాల్ జయంతి సందర్భంగా సెలవు ఇవ్వడం పై ప్రభుత్వానికి ఆయన అభినందనలు తెలిపారు. అనంతరం డోర్నకల్ నియోజకవర్గంలో సమస్యలను ఏ కరువు పెట్టారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం వల్ల డోర్నకల్ నియోజకవర్గంలో అనేక సమస్యలు పరిష్కారానికి నోచుకోలేదని అయన ప్రస్తావనలో పేర్కొన్నారు. పాలేరు రిజర్వాయర్ నుండి అబ్బాయి పాలెం గుట్టల వద్ద మిషన్ భగీరథను ఏర్పాటు చేసుకొని అక్కడి నుండి 16 మండలాలకు తాగునీరు అందిస్తున్న సందర్భంలో మిషన్ భగీరథ అస్తవ్యస్తంగా ఉందని పేర్కొన్నారు. మెగా కన్స్ట్రక్షన్ వారు కాంట్రాక్టు పూర్తయి పోయిన ఇంకా తన ఆధీనంలో మిషన్ ఉంచుకున్నారని తెలిపారు. మిషన్ భగీరథ ఏర్పాటు చేసుకున్న 4 సంవత్సరాలకే అనేక లీకేజీలతో ఉందన్నారు. డోర్నకల్, మరిపెడ మున్సిపాలిటీ పరిధిలో తాగునీరు సక్రమంగా అందడం లేదని, ఆ ప్రాంత ప్రజల నుండి సమాచారం ఉందన్నారు. గ్రామపంచాయతీలలో అనేక లీకేజీలతో కిందిస్థాయి వర్గాల ప్రజలకు తాగునీరు అందడం లేదన్నారు. అట్లాగే అందులో ఖాళీగా ఉన్న పోస్టుల వెంటనే భర్తీచేయాలని కోరారు. డోర్నకల్ నియోజకవర్గం అత్యధిక గిరిజన జనాభాతో ఉందని, బీఆర్ఎస్ పాలనలో అనేక సంవత్సరాలుగా వెనుకబడిన ప్రాంతంగా ఉండి పోయిందన్నారు. మండల కేంద్రంలో నేటికీ జూనియర్, డిగ్రీ కాలేజ్‌లు లేకుండా ఉన్న పరిస్థితి ఉందన్నారు. మైదాన ప్రాంతం గిరిజనులు ఎక్కువగా ఉన్న నేపథ్యంలో ఏరియాలో ఐటీడీఏ పారామెడికల్ స్కిల్ డెవలప్మెంట్ విద్యా సంస్థలు నెలకొల్పాలని ప్రభుత్వాన్ని కోరారు. నియోజవర్గం నుండి డిపిఎం 60, డిబిఎం 40 వేన్నవరం కాలువ గత కాంగ్రెస్ ప్రభుత్వంలో తవ్వించిందన్నారు. అవి నేడు పూడికలతో ఊడి పోయి కింది స్థాయి రైతులకు నీరు అందడం లేదన్నారు. డోర్నకల్, మహబూబాబాద్ ప్రాంతంలో గిరిజన రైతులు మిర్చి పంటను బాగా పండిస్తారని తేజ మిర్చితో క్యాన్సర్‌కు వాడే ఔషధాన్ని తీస్తారని, ఆసియాలోనే ప్రఖ్యాతిగాంచిందన్నారు. మరోపక్క వేసిన పంటలే మళ్ళీ వేయడం, తెచ్చిన అప్పులు పూడకపోవటం అనేక ఆర్థిక ఇబ్బందులతో ఈ ప్రాంతంలో 25 మంది రైతులు ఆత్మహత్యలు చేసుకున్న పరిస్థితి ఉందని వాపోయారు, ఈ ప్రాంతానికి మిర్చి బోర్డు ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. డోర్నకల్ నియోజకవర్గం నుండి ఆకేరు మున్నేరు పాలేరు వాగులు ప్రవహిస్తున్నాయని, గత 30 ఏళ్ల పరిపాలించిన రెడ్యానాయక్ అతని అనుచరులు ఇసుక దోపిడీ చేశారని ఆరోపించారు. దీంతో వాగులలో ఉన్నా 6చెక్ డాముల్లో ఇసుక లేక వరద తాకిడికి కొట్టకపోయినట్లు పేర్కొన్నారు. దీంతో ఆ ప్రాంతంలో ఉన్న రైతులు పంట పొలాలకు సాగునీరు లేక అవస్థలు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం స్పందించి వెంటనే వాటి మరమ్మతులకు అనుమతి ఇవ్వాలన్నారు. డోర్నకల్ ప్రాంతంలో జాతీయ రహదారి, సీతారామ ప్రాజెక్టు కాలువ వెళుతుందనీ ఈ ప్రాంతంలో భూమి కోల్పోయిన రైతులకు సరైన నష్టపరిహారం అందలేదని, వేరువేరు వ్యత్యాసాలతో ఇచ్చారని వారందరికీ సమానంగా ఎకరానికి 40 లక్షల రూపాయలు చొప్పున పరిహారం చెల్లించాలన్నారు. డోర్నకల్ నియోజకవర్గంలో చదువుకున్న యువతీ, యువకులు, సుతారి పనికి, పెయింటింగ్ వర్క్, మిర్చి కూలీకి వెళుతున్నారని, వారందరికీ ఉపాధి లభించాలంటే మైదాన ప్రాంతం గిరిజనులకు ఐటిడిఏ కార్యాలయం ఏర్పాటు చేసి ఉపాధి కల్పించాలని కోరారు. డోర్నకల్ మరిపెడ మున్సిపాలిటీ పరిధిలో గతంలో ప్రభుత్వ స్థలంలో ఇల్లు వేసుకున్న ప్రజలకు పట్టాలిచ్చి ఆదుకోవాలన్నారు. మరిపెడ మున్సిపాలిటీ పరిధిలో 465 సర్వే నెంబర్లు పేదలు ఇండ్లు నిర్మించుకొని ఉన్నవారికి వారికి హక్కు పత్రాలు ఇవ్వాలని కోరారు. కందికొండ లక్ష్మీనరసింహస్వామి, వీరభద్ర స్వామి, దేవాలయాన్ని పర్యటక కేంద్రాలుగా గుర్తించి వాటికి నిధులు కేటాయించాలని కోరారు. మరిపెడలో సివిల్ కోర్ట్ గతంలో మంజూరు అయినప్పటికీ అవి రానీయకుండా కొంతమంది అడ్డుకున్నారని పేర్కొన్నారు. వెంటనే మంజూరు ఇవ్వాలని కోరారు. జిల్లాలో అతిపెద్ద మండలంలో ఉన్న మరిపెడ మండలాన్ని సబ్ డివిజన్ ప్రాంతంగా కేటాయించాలని కోరారు.

విద్యార్థులు పరీక్షల ఒత్తిడిని అధిగమించాలి



- విద్యార్థులకు పాఠాలు బోధించిన కలెక్టర్ శివలింగయ్య



నవతెలంగాణ-జనగామ

విద్యార్థులు పరీక్షల్లో ముత్తిళ్లనుఎలా అధిగమించాలనే మెలకువలను జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య బోధించారు. శుక్రవారం జిల్లాలోని స్టేషన్ రోడ్డులో ప్రభుత్వ పాఠశాలను కలెక్టర్ సందర్శించారు. ఈ సందర్భంగా పదవ తరగతి విద్యార్థులతో మాట్లాడారు. సిలబస్ వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఒత్తిడికి గురి కాకుండా ప్రశాంతంగా పరీక్షలు రాయాలని విద్యార్థులకు సూచించారు. విద్యార్థులకు అర్థమయ్యే విధంగా విద్యాబోధన ఉండాలని టీచర్లకు సూచించారు. ప్రతి సబ్జెక్టుల్లోని పలు అంశాలపై విద్యార్థులను ప్రశ్నలు అడిగారు.విద్యార్థులు ఇష్టంతో చదివి ఉన్నత చదువులను పూర్తి చేసుకోవాలన్నారు. తల్లిదండ్రులు కన్నకలలను నెరవేర్చాలని సూచించారు. అనంతరం జిల్లాలోని ధర్మకాంచలో ఉన్న పీహెచ్‌సీని తనిఖీ చేశారు. ఆసుపత్రి రికార్డులను పరిశీలించారు. పేషంట్‌లకు ఇబ్బంది కలగకుండా ఆసుపత్రి సిబ్బంది విధిగా విధులు నిర్వహించాలని ఆదేశించారు. డాక్టర్లు, సిబ్బంది నిర్లక్ష్యంగా వ్యవహరించడంతో వారిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. నార్మల్ డెలివరీలు ప్రోత్సహించి వాటిపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. వైద్యులు ప్రజలకు అందుబాటులో ఉంటూ నిరంతర వైద్య సేవలు అందించాలన్నారు. విధుల్లో నిర్లక్ష్యంగా వ్యవహరించిన సిబ్బందికి మెమోలు జారీ చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డీఎంహెచ్‌వో శ్రీదేవి, డీఈఓ రాము, సిబ్బంది, టీచర్లు, విద్యారిని, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

రుణ ప్రణాళిక లక్ష్యాలను అన్ని రంగాల్లో సాధించాలి

- జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్



నవతెలంగాణ-మహబూబాబాద్

రుణ ప్రణాళిక లక్ష్యాలను అన్ని రంగాలలో సాధించేందుకు సమన్వయంతో ముందుకు పోవాలని జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ ఆదేశించారు. శుక్రవారం సమీకృత జిల్లా అధికారుల భవన సముదాయంలోని కలెక్టర్ కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా కోఆర్డినేషన్ కమిటీ జిల్లా స్థాయి సమీక్ష సమావేశం నిర్వహించారు. 2024-25కు సంబంధించి 4,044 కోట్ల అంచనా వ్యయంతో రూపొందించిన వార్షిక రుణ ప్రణాళికను కలెక్టర్ బ్యాంక్ అధికారులు జిల్లా అధికారులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా 2023-24 వార్షిక ప్రణాళిక లక్ష్యాలను అధికారులు బ్యాంకు అధికారులతో కలిసి సమీక్షించగా, 3,222.79 కోట్లకు గాను 2643.66 కోట్ల లక్ష్యాలను సాధించి 82.03 శాతంతో ఉన్నామని బ్యాంక్ అధికారులు కలెక్టర్‌కు వివరించారు.అందులో పంట రుణాలు 1688.76 కోట్లుకుగాను 1108.77 కోట్ల లక్ష్యాలను సాధించి 65.66 శాతం, మహిళా రుణాల్లో 351.96 కోట్లకుగాను 426.66 కోట్ల లక్ష్యాలను సాధించి 103.35 శాతంతో ఉన్నామన్నారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో గోడౌన్ల కొరత ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు నెలకొల్పేందుకు ఔత్సాహికులను ప్రోత్సహించాల్సిన అవసరం ఉందన్నారు. అలాగే జిల్లాలో పోడు పట్టాలు అందజేసిన రైతులకు రుణాలు ఇవ్వాలని బ్యాంక్ అధికారులకు సూచిస్తూ అందుకు సంబంధించిన వివరాలను గిరిజన సంక్షేమ అధికారులు త్వరితగతిన అందజేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి పురుషోత్తం పశుసంవర్ధక శాఖ అధికారి సుధాకర్, పరిశ్రమల శాఖ అధికారి సత్యనారాయణ, నాబార్డ్ ఏజీఎం చంద్రశేఖర్, ఆర్బిఐ డిడిఓ ఎండి అలీ బాబా, ఎల్డీఎం సత్యనారాయణ మూర్తి, ఏపీజీవీబీ ఆర్ఎం శ్రీధర్‌రెడ్డి, డిసిసిబి ఏజీఎంరాధిక పాల్గొన్నారు.

అఖిలపక్ష కార్మిక సంఘాల ఆధ్వర్యంలో మానవహారం



నవతెలంగాణ-కేసముద్రం రూరల్

అఖిలపక్ష కార్మిక సంఘాల ఆధ్వర్యంలో దేశవ్యాప్త సమ్మెలో భాగంగా మండల కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్‌లో మానవహారం, గ్రామీణ బంద్ చేపట్టారు. ఈ సందర్భంగా కేసముద్రం మండల కాంగ్రెస్ అధ్యక్షులు అల్లం నాగేశ్వర్ రావు మాట్లాడుతూ కార్మికులు అనేక సమస్యల పై పోరాటం చేస్తున్నారని, కానీ కేంద్ర ప్రభుత్వం మాత్రం కార్మిక హక్కులను కాలరాస్తు, వారి సంక్షేమానికి ఏ మాత్రం ఉపయోగపడక వారిని శ్రమను నిలువునా దోపిడీ చేస్తుందని విమర్శించారు. పెరుగుతున్న నిత్యవసర ధరలను వెంటనే తగ్గించాలని, ప్రభుత్వ రంగాన్ని కాపాడాలని, హమాలీ, కార్మికులు సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో పీసీసీ సభ్యులు దస్రు నాయక్, జిల్లా ఉపాధ్యక్షులు మహేందర్ రెడ్డి, పట్టణాధ్యక్షులు రవుల మురళీ, మాజీ ఉపసర్పంచ్ వెంకన్న, దామరకొండ ప్రవీణ్, కేసముద్రం మండల కాంగ్రెస్ గ్రామాధ్యక్షులు, ఎస్టీ సెల్ మండలాధ్యక్షుడు భూక్యా వెంకన్న, ఆయుబ్ ఖన్, తరాల సుధాకర్, బోడ విక్కి, గోపాల్ రెడ్డి, సుధాకర్, ఎండీ అలీం, ఏలెందర్, అగే చిన్న వెంకన్న, జల్లెంపల్లీ శ్రీను, ఉప్పునితల శ్రీను, తారల వీరేష్,కమ్యూనిస్టు పార్టీల నాయకులు భాస్కర్ రెడ్డీ, చొప్పదండి శ్రీధర్, జల్లే రాజ్ కుమార్, ఆశా వర్కర్లు, అంగన్వాడి టీచర్స్, గ్రామపంచాయతీ, మార్కెట్ కమిటీ సిబ్బంది, అఖిల పక్షం పార్టీల రైతు కూలీ సంఘం నాయకులు పాల్గొన్నారు.

నిలిచిపోయిన నేషనల్ హైవే రోడ్డు పూర్తి చేయాలి

- జెడ్పీ స్టాండింగ్ కమిటీలో జెడ్పీ కోఆప్షన్ ఎండి ఖాసీం



నవతెలంగాణ-గూడూరు

గత కొన్నేళ్లుగా అసంపూర్తిగా ఉన్న నేషనల్ హైవే 365 రోడ్డు అసంపూర్తిగా ఉన్న నిర్మాణాలను వెంటనే పూర్తి చేయాలని, నేషనల్ హైవే అధికారులపై, ప్రభుత్వ అధికారుల నిర్లక్ష్యంపై జెడ్పీ కో ఆప్షన్ మెంబర్ ఎంపీ ఖాసీం తీవ్ర అగ్రహం వ్యక్తం చేశారు. శుక్రవారం జిల్లా పరిషత్ ఛైర్మెన్ కుమారి బిందు అధ్యక్షతన జరిగిన స్టాండింగ్ కమిటీ సమావేశంలో ఎన్‌హెచ్ 365 రోడ్డుపై అసంపూర్తిగా ఉన్న నిర్మాణాలపై, వేపచెట్టు తండా, భూపతిపేట మధ్యలో నిలిచిపోయిన బ్రిడ్జిపై, గూడూరు హెడ్ క్వార్టర్స్‌లో సెంటర్ లైటింగ్ నిర్మించి నెలలు గడుస్తున్నా అసంపూర్తిగానే ఉన్నాయని పనులు పూర్తి చేయకపోవడంపై అభ్యంతరం ఏంటని స్టాండింగ్ కమిటీలో ఎన్‌హెచ్ అధికారులపై, ప్రభుత్వ అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు.ఎన్‌హెచ్ 365 రోడ్డు నిర్మాణాల పనులపై విజిలెన్స్ అధికారులతో విచారణ చేపట్టాలని, తక్షణమే పనులు పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ సీఈవో రమాదేవి, జెడ్పీటీసీలు పాల్గొన్నారు.

రెసిడెన్షియల్ కళాశాల బచ్చన్నపేటలోనే ఏర్పాటు చేయాలి

నవతెలంగాణ-బచ్చన్నపేట

2018లో జనగామ జిల్లాలోని బచ్చన్నపేట మండలానికి రెండు తెలంగాణ బ్యాక్‌వర్డ్ క్లాసెస్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ పాఠశాలలు మంజూరు కావడం జరిగింది. మండలానికి మంజూరు కాబడిన గురుకుల కళాశాలకు బచ్చన్నపేట మండలంలో సరిపడ స్థలం,పక్కాభవనాలు లేవనే కారణాలతోనే గత ఆరు సంవత్సరాల నుండి జనగామ జిల్లా కేంద్రంలో ఒకటి, పెంబర్తి గ్రామంలో మరొకటి కొనసాగుతోంది. మండలానికి గత ఆరు సంవత్స రాల క్రిందట మంజూరు కాబడిన రెసిడెన్షియల్ పాఠశాలలను బచ్చన్నపేట మండలంలోనే కొనసాగేలాప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్ నాయకులు గంగరబోయిన మహేందర్ కోరారు.

తొర్రూరు డీఎస్పీగా బాధ్యతలు చేపట్టిన సురేష్



నవతెలంగాణ-తొర్రూరు

తొర్రూరు నూతన డిఎస్పీగా వి.సురేష్ శుక్రవారం పదవీ బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ పనిచేస్తున్న డీఎస్పీ వెంకటేశ్వర బాబు బదిలీ కాగా వర్ధన్నపేటలో పనిచేస్తున్న వి.సురేష్ తొర్రూరు డిఎస్పీగా బదిలీపై వచ్చారు.

ఎస్‌డీపీవోగా తిరుపతి రావు బాధ్యతలు స్వీకరణ

నవతెలంగాణ-మహబూబాబాద్

మహబూబాబాద్ సబ్ డివిజన్ పోలీస్ అధికారిగా ఎన్.తిరుపతిరావు బాధ్యతలు స్వీకరించారు. శుక్రవారం మహబూబాబాద్ డీఎస్పీగా బాధ్యతలు స్వీకరించి సిబ్బందితో మాట్లాడి వివరాలు అడిగి తెలుసుకున్నారు. 1998 బ్యాచ్ ఎస్ఐగా విధుల్లో చేరి కరీంనగర్ జిల్లా గొల్లపల్లి, చెందుర్తి, హైదరాబాద్, పంజాగుట్ట, పోలీస్‌స్టేషన్‌లలో పని చేశారు. 2010లో సీఐగా పాదోన్నతి పొంది పంజాగుట్ట, మియాపూర్, హైదరాబాద్ ట్రాఫిక్, మాదాపూర్, ఎస్బిలో విధులు నిర్వహించారు, 2023లో ఏసీపీగా స్పెషల్ వింగ్‌లో పని చేసి మహబూబాబాద్ ఎస్‌డీపీవోగా బాధ్యతలు తీసుకున్నారు.

రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలకు అభిలాష్ ఎంపిక



నవతెలంగాణ-ఇనుగుర్తి

ఈ నెల 11న మహబూబాబాద్ జిల్లా కబడ్డీ అసోసియేషన్ ఆధ్వర్యంలో, నెల్లికుదురు మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలలో నిర్వహించిన జిల్లా స్థాయి సబ్-జూనియర్స్ కబడ్డీ పోటీలలో జిల్లా ప్రజా పరిషత్ సెకండరీ ఇనుగుర్తి పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న విద్యార్థి బోళ్ళ అభిలాష్ ప్రతిభ కనబరిచి, రేపటి నుండి మార్చి 9 వరకు సూర్యాపేట జిల్లా కోదాడలో జరిగే రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు ఎంపికైనట్లు వ్యాయామ ఉపాధ్యాయుడు కోమ్ము రాజేందర్, ప్రధానోపాధ్యాయురాలు జె. రూపారాణిలు తెలిపారు. అభిలాష్ గతంలో ఎస్‌జిఎఫ్ఐ జిల్లా స్థాయి క్రీడల్లో అనేక బహుమతులను సాధించాడని హర్షం వ్యక్తం చేశారు. అభిలాష్‌ను ఉపాధ్యాయులు ఎ.యాకయ్య,నారాయణ,యాదగిరి,ప్రవీణ్,దేవేందర్, కె.యాకయ్య, కిషన్, సమ్మిరెడ్డి, కుమారస్వామి, శిరీషా తదితరులు అభినందించారు.

ఫ్యాన్ల బహుకరణ



నవతెలంగాణ-పాలకుర్తి

మండలంలోని వల్మిడి సీతా రామచంద్రస్వామి ఆలయానికి వీరమల్ల (జడల) వెంకన్న శుక్రవారం టేబుల్ ఫ్యాన్లను బహుకరించారు.ఈ సందర్భంగా వెంకన్న మాట్లాడుతూ వల్మిడి మాజీ సర్పంచ్ వీరమల్ల సైదులు జ్ఞాపకార్థం టేబుల్ ఫ్యాన్లను ఆలయ పూజారికి అందజేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు వీరమల్ల రాజు తదితరులు పాల్గొన్నారు.

మృతుని కుటుంబాన్ని పరామర్శించిన

నవతెలంగాణ-లింగాలగణపురం

మండలంలోని చీటూరు గ్రామానికి చెందిన ఈదులకంటి నరసింహారెడ్డి అనారోగ్యంతో మృతి చెందగా వారి మృతదేహానికి పూలమాల వేసి జనగామ జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు పోరెడ్డి మల్లారెడ్డి శుక్రవారం నివాళులర్పించారు. వారి కుటుంబ సభ్యులకు పరామర్శించి ప్రగాఢ సానుభూతి ని తెలిపారు.

జెడ్పీటీసీ చొరవతో స్మశానవాటికలో బోరు, మోటార్



బీఆర్ఎస్ రాష్ట్ర యువజన నాయకులు, జెడ్పీటీసీ గుడి వంశీధర్ రెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం మండల కేంద్రంలో గ్రామంలో ఎస్సీ స్మశాన వాటికలో బోరు పనులను ప్రారంభించారు. ప్రత్యేక చొరవ తీసుకొని అడిగిన వెంటనే బోరు వేయించిన వంశన్నకు హృదయ పూర్వక గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు.

జయ గోపాల్ సంస్మరణ సభను విజయవంతం చేయండి

నవతెలంగాణ-పాలకుర్తి

మూఢనమ్మకాలు, మూఢవిశ్వాసాల నిర్మూలనకు వ్యతిరేకంగా జీవితమంతా పోరాడిన ధీశాలి జయ గోపాల్ సంస్మరణ సభను విజయవంతం చేయాలని కులాల ఐక్యవేదిక వ్యవస్థాపక అధ్యక్షులు గుమ్మడిరాజుల సాంబయ్య కోరారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల18నవరంగల్‌లో జయ గోపాల్ సంస్మరణ సభ నిర్వహిస్తున్నామని తెలిపారు. ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని సంస్మరణ సభను విజయవంతం చేయాలని కోరారు.

ఎత్తు బంగారంతో కిరాణం షాపులు కళకళ

నవతెలంగాణ-శాయంపేట



ప్రతి రెండు ఏళ్లకు ఒకసారి జరిగే అతి పెద్ద గిరిజన సమ్మక్క సారలమ్మ జాతరలో ఎత్తు బంగారం మొక్కులు చెల్లించడానికి బెల్లం, చక్కర కొనుగోలు చేస్తుండడంతో కిరాణా షాపులు కిక్కిరిసి పోయాయి. శుక్రవారం మండల కేంద్రంలోని కిరాణా షాపుల వద్ద ఏర్పాటు చేసిన పెద్ద కాంటాలలో పిల్లల ఎత్తు బెల్లం, చక్కరను పెద్ద సంఖ్యలో భక్తులు కొనుగోలు చేశారు. మేడారంలో ధరలు మండిపోతుండడంతో మండల కేంద్రంలోని కిరాణా షాప్ లలో బెల్లం కిలో 50 రూపాయలు, చక్కర కిలో రూ.40లు చొప్పున విక్రయిస్తుండడంతో ప్రజలు ఎత్తు బంగారం కొనుగోలు చేశారు. కొనుగోలు చేసిన బెల్లాన్ని సమ్మక్క సారలమ్మ గద్దెల వద్ద మొక్కులు చెల్లించనున్నట్లు భక్తులు తెలిపారు.

చెరువులో గుంతల హెచ్చరిక ఫ్లెక్సీల ఏర్పాటు

నవతెలంగాణ-ఆత్మకూరు



మండలంలోని హౌజుబుజుర్గు లోని 163 వ జాతీయ రహదారిని అనుకోని ఉన్న కటాక్షపూర్ పెద్ద చెరువు ప్రమాదకర స్థితిని తెలుపుతూ సమైక్య యూత్ అసోసియేషన్ సభ్యులు హెచ్చరిక ఫ్లెక్సీ ఏర్పాటు చేశారు. చెరువులో ప్రమాదకరంగా గుంతలు ఉన్నాయని కావున మేడారం జాతరకు వెళ్లే భక్తులు చెరువు వద్ద సేదతీరేందుకు ఆగి చెరువులో దిగడం, ఈత కొట్టడం చేయరాదని అందులో తెలిపారు. హెచ్చరిక ఫ్లెక్సీ ఏర్పాటు చేయడంపై భక్తులు, స్థానికులు యూత్ సభ్యులను అభినందించారు.

మెట్టుపల్లి చైతన్య గీతాలు పుస్తకావిష్కరణ



నవతెలంగాణ-సంగెం

మెట్టుపల్లి చైతన్య గీతాలు అనే పుస్తకావిష్కరణ మండలంలోని రైతు వేదిక లో ఆచార్య బన్న ఐలయ్య చేతుల మీదుగా శుక్రవారం నిర్వహించారు.రచయిత, ఎంపిటీసి మెట్టుపల్లి మల్లయ్య రాసిన పుస్తకావిష్కరణను రచయిత, ఉపాధ్యాయులు చిలువేరు శ్రీనివాసులు అధ్వర్యంలో నిర్వహించారు. ఆచార్య బన్న ఐలయ్య, ఎంపీపీ కందగట్ల కళావతి చేతుల మీదుగా ఆవిష్కరించి మొదటి పుస్తకాన్ని తల్లి లక్ష్మికి అందజేయడం జరిగింది. ఆచార్య బన్న ఐలయ్య మాట్లాడుతూ భవిష్యత్తులో మంచి రచనలు చేయాలని కోరారు 101 పాటలు పుస్తకము ఆవిష్కరణ శుభ పరిణామం అన్నారు.ఎంపీపీ కందగట్ల కళావతి మాట్లాడుతూ ప్రజలను చైతన్యవంతం చేసేది సాహిత్యమని మనుషుల్లో నిద్రాణమైన పాటలు బయటకు తెచ్చి సమాజానికి అందించటం కోసం రచయితలు పని చేస్తారన్నారు. రచయితలు సమకాలీన ఆర్థిక, సామాజిక అంశాలను ప్రభావ శీలమైన కొత్త ఆలోచనలతో సామాజిక బాధ్యతగా రచనలు చేయాలన్నారు. జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత వల్లంపట్ల నాగేశ్వరరావు మాట్లాడుతూ మల్లయ్య ను అభినందించి పాటలు సమాజ చైతన్యానికి ఉపయోగపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పుస్తక సమీక్ష ఉపాధ్యాయులు ఓ కొమురయ్య, వైస్ ఎంపీపీ బుక్క మల్లయ్య, ఎంపీటీసీల ఫోరం అధ్యక్షులు నరసింహస్వామి, రైతు సమన్వయ సమితి అధ్యక్షులు కందగట్ల నరహరి, ఎంపీటీసీ కొనకటి రాణీమొగిలి,కళాకారులు మెట్టుపల్లి కొమురయ్య, ఉపాధ్యాయులు ఆనందం, డా కాసం క్రాంతి కుమార్, జ్యోతి, భవాని, రణధీర్, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

సీఐని కలిసిన ప్రజా ప్రతినిధులు

నవతెలంగాణ-శాయంపేట

శాయంపేట సర్కిల్ సీఐగా ఇటీవల విధుల్లో చేరిన పి. రంజిత్ రావును శుక్రవారం బిఆర్ఎస్ పార్టీ ప్రజా ప్రతినిధులు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించి చేనేత వస్త్రాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ కుసుమ శరత్, పరకాల ఏఎంసి వైస్ చైర్మన్ మారపల్లి నందం, ఉపసర్పంచ్ దైనంపల్లి సుమన్, మాజీ ఎంపిటిసి వినుకొండ శంకరాచారి పాల్గొన్నారు. పెద్దకోడపాక మత్స్య పారిశ్రామిక సహకార సంఘం చైర్మన్ గండి రాజమౌళి, వైస్ చైర్మన్ ఐరబోయిన రాజు, కార్యదర్శి మోరే నరేష్, డైరెక్టర్లు పల్లెబోయిన సురేష్, కుక్కల తిరుపతి, ఆనంద్, ఐరబోయిన తిరుపతి లు సిఐ రంజిత్ రావు ను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించి శాలువాతో సత్కరించారు.

సిఐని కలిసిన కాంగ్రెస్ నాయకులు



నవతెలంగాణ-ఆత్మకూరు

మండలంలోని స్థానిక పోలీస్ స్టేషన్ లో నూతన బాధ్యతలు స్వీకరించిన సిఐ ఆర్ సంతోష్ ను ఆత్మకూరు మండలం కాంగ్రెస్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు . జిల్లా నాయకుడు రేవూరి జెలంధర్ రెడ్డి, పిఎ సిఎస్ చైర్మన్ ఏరుకొండ రవీందర్ గౌడ్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ బరుపట్ల కిరీటి, మండల కిసాన్ సెల్ అధ్యక్షుడు రేవూరి జైపాల్ రెడ్డి,మాజీ సర్పంచ్ నాగెల్లి సామెల్, ఓబీసీ జిల్లా కోఆర్డినేటర్ చిమ్మరి దేవరాజ్, ప్రధాన కార్యదర్శి అలువాల రవి, అయోధ్య, తదితరులు కలిశారు.


ఏసీపీని కలిసిన నాయకులు

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

హనుమకొండ నూతన ఏసీపీగా బాధ్యతలు చేపట్టిన కొత్త దేవేందర్ రెడ్డిని శుక్రవారం హనుమకొండ ఏసిపి కార్యాలయంలో హసన్ పర్తి మండలరెడ్డి సంఘం అధ్యక్షుడు వీసం సురేందర్‌రెడ్డి, జిల్లా రెడ్డి సంఘం జనరల్ సెక్రెటరీ పాడి మల్లారెడ్డి కలసి మర్యాదపూర్వకంగా బొకే శాలువాతో సన్మానం చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఏసీపీ దేవేందర్ రెడ్డి మాట్లాడుతూ నిష్పక్షపాతంగా ప్రజల పక్షాన నిరంతరం శాంతిభద్రతల పరిరక్షణతో పాటు ప్రమాదాల నివారణ, నేరాల నియంత్రణకు ప్రజలు పోలీసులకు సహకరించాలన్నారు.

భూసార పరీక్షల ఆధారంగా ఎరువులు వాడాలి

నవతెలంగాణ-శాయంపేట



రైతులు తమ వ్యవసాయ భూములలోని మట్టిని సేకరించి భూ సార పరీక్షలు చేసుకొని ఫలితాల ఆధారంగా ఎరువులను వినియోగించాలని ప్రజ్వల్ ఫార్మర్ ప్రొడ్యూసర్ కంపెనీ ఫీల్డ్ ఫెసిలిటర్ కే.కల్పన రైతులకు సూచించారు. మండలంలోని సూరంపేటలోని రామాలయం ఆవరణలో శుక్రవారం పంట సాగుపై ఆమె రైతులకు పలు సూచనలు చేశారు. అనంతరం వ్యవసాయ పంట క్షేత్రాలను రక్షించుకుందామని గ్రామంలోని ప్రధాన వీధుల గుండా ర్యాలీని నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో నవయుగ సొసైటీ డైరెక్టర్ సూరం మాధవరెడ్డి రైతుల మన్నెం రామ్ రెడ్డి, భూషబోయిన రాజు, రమేష్, కొప్పుల దేవేందర్, అడప లక్ష్మణ్, నాగనబోయిన యాదవరాజు పాల్గొన్నారు.

విద్యార్థులు ఉన్నత లక్ష్యాలు ఎంచుకోవాలి

నవతెలంగాణ-పర్వతగిరి

విద్యార్థులు ఉన్నత లక్ష్యాలు ఎంచుకుని కష్టపడి చదివి ఉత్తమ ఫలితాలు సాధించాలని హెడ్మాస్టర్ బిక్షపతి అన్నారు. మండలం లోని కొంకపాక జెడ్పీహెచ్ఎస్‌లో వాసవి క్లబ్ వనిత వరంగల్ వారు పదవ తరగతి విద్యార్థులకు రూ.5 వేల విలువ గల స్నాక్స్ అందజేశారు.ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ వనిత వరంగల్ అధ్యక్షురాలు పుల్లూరు సుమతి, కార్యదర్శి అరం జ్యోతి కోశాధికారి కల్పన, సభ్యులు హైమావతి, అన్నపూర్ణ,రత్నమాల, భాగ్యలక్ష్మి, ఉపాధ్యాయులు వెంకట్రాం నర్సయ్య, కృష్ణమూర్తి, కుమారస్వామి పాల్గొన్నారు.

బ్యాంకర్లు రుణాలతో ఆర్థిక తోడ్పాటు అందించాలి

- **హనుమకొండ జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్**



నవతెలంగాణ-సుబేదారి

ప్రజలకు రుణాలను అందించి ఆర్థిక అభివద్ధి చెందే విధంగా బ్యాంకర్లు తోడ్పాటు అందించాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ అన్నారు. హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్ లో బ్యాంకర్లు, వివిధ సంక్షేమ శాఖల అధికారులతో జిల్లా సంప్రదింపుల కమిటీ సమావేశము శుక్రవారం జరిగినది. సమావేశంలో జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ మాట్లాడుతూ పశు సంవర్ధక శాఖ, మత్స్యశాఖ అధికారులు కిసాన్ క్రెడిట్ కార్డ్ ఇచ్చేందుకు క్యాంపులను నిర్వహించి రుణాలను ఇప్పించాలని బ్యాంకర్లను, అధికారులను కలెక్టర్ ఆదేశించారు. గత సమావేశాల్లో చర్చకు వచ్చిన సమస్యలను పరిష్కరించాలన్నారు. సమావేశానికి పూర్తి వివరాలతో రావాలన్నారు. ఈ సందర్భంగా పొటెన్షియల్ లింక్డ్ క్రెడిట్ ప్లాన్ 2024-25ను జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ సమావేశంలో లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ శ్రీనివాస్ మాట్లాడుతూ 28 బ్యాంకులు 163 శాఖల ద్వారా 2023 - 24 సంవత్సరానికి నిర్దేశించుకున్న వార్షిక రుణ ప్రణాళిక రూ.4826 .41 కోట్లకు గానూ మూడవ త్రైమాసికానికి రూ.8078 .11 కోట్లు రుణ మంజూరు జరిగిందన్నారు. ప్రాధాన్యతా రంగములో వ్యవసాయ రంగానికి రూ.2624 .35 కోట్లు, పరిశ్రమల రంగానికి రూ.1470 .21 కోట్లు, విద్యా రుణాలు రూ.31 .26 కోట్లు, గృహ నిర్మాణ రంగానికి రూ.34 .89 కోట్లు , ఇతర ప్రాధాన్యతా రంగాలకు రూ. 66 .85 కోట్లు రుణ మంజూరీ జరిగిందని తెలిపారు. ఇతర రంగములకు రూ.3850 .55 కోట్లు రుణాలు ఇచ్చినట్లు పేర్కొన్నారు. ఖాతాదారులకు చేరువ, వికసిత భారత్ సంకల్ప్ యాత్ర వంటి కార్యక్రమాల ద్వారా ఆర్థిక కార్యకలాపాలపై ప్రజలకు అవగాహన కల్పించినట్లు తెలిపారు. జీవన జ్యోతి బీమా యోజన కింద 67862 , సురక్ష బీమా యోజన ద్వారా 241756 ఖాతాదారులకు బీమా సౌకర్యము కల్పించటం జరిగిందన్నారు. అటల్ పెన్షన్ యోజన ద్వారా సుమారు 49890 మంది ఖాతాదారులకు పెన్షన్ సౌకర్యము కల్పించటం జరిగిందన్నారు. ముద్ర యోజన ద్వారా 15756 మంది చిన్న వ్యాపారులకు రుణ మంజూరి చేసినట్లు తెలిపారు . ప్రధాన మంత్రి ఎంప్లాయిమెంట్ జనరేషన్ ప్రోగ్రాం ద్వారా 135 యూనిట్స్ మంజూరు చేసినట్లు పేర్కొన్నారు. ఈ సమావేశంలో జిల్లా పరిశ్రమల శాఖ మేనేజర్ ఎం. హరి ప్రసాద్ ప్రధానమంత్రి విశ్వకర్మ యోజన పథకం గురించిన వివరాలను తెలియజేశారు.

ఈ సందర్భంగా ఆయా బ్యాంకుల అధికారులను రుణాల మంజూరు, తదితర అంశాల గురించి కలెక్టర్ దష్టికి తీసుకువచ్చారు. ఈ సమావేశములో నాబార్డ్ ఏజీఎం రవి, ఆర్.బి.ఐ అధికారి రెహమాన్, డీఆర్డీఓ నాగ పద్మజ , ఎస్సీ కార్పొరేషన్ ఈడి మాధవీ లత, బీసీ వెల్ఫేర్ డిడి రామ్ రెడ్డి, జిల్లా పశుసంవర్ధక శాఖ జెడి డాక్టర్ వెంకటనారాయణ, మెప్మా పీడీ బద్రు నాయక్, అగ్రికల్చర్ ఏడి దామోదర్ రెడ్డి, డీపీఎంలు దాసు, శ్రీకాంత్, ఎస్బిఐ ఆర్సెటి డైరెక్టర్ రవి, వివిధ బ్యాంకుల అధికారులు, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

ఈనెల 20న జాతీయ నులి పురుగుల నివారణ దినోత్సవం

ఈ నెల 20వ తేదీన జరగనున్న జాతీయ నులి పురుగుల నివారణ దినోత్సవం సందర్భంగా అధికారులు సమన్వయంతో విజయవంతం చేయాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ అన్నారు. హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో ఈనెల 20వ తేదీన జరగనున్న జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం, అదేవిధంగా మార్చి 3వ తేదీన నిర్వహించే పల్స్ పోలియో కార్యక్రమం పై జిల్లా వైద్య ఆరోగ్యశాఖ, విద్యాశాఖ, ఐసిడిఎస్, పంచాయతీరాజ్, విద్యుత్ శాఖ, ఆర్డబ్ల్యూఎస్ శాఖల అధికారులతో సమన్వయ కమిటీ సమావేశాన్ని శుక్రవారం సాయంత్రం నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ మాట్లాడుతూ ఫిబ్రవరి 20వ తేదీన జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవాన్ని, అదేవిధంగా మార్చి 3న నిర్వహించే పల్స్ పోలియో కార్యక్రమాన్ని జిల్లాలో విజయవంతం చేసేందుకు అధికారులు కృషి చేయాలన్నారు. అందుకు సంబంధించిన అన్ని ఏర్పాట్లను సిద్ధం చేయాలని సూచించారు. ఈ సమావేశంలో డిఆర్వో వైవి.గణేష్, డీఈవో డాక్టర్ అబ్దుల్ హై, అడిషనల్ డీఎంహెచ్వో డాక్టర్ మదన్ మోహన్ రావు, డిప్యూటీ డిఎంహెచ్ఓ డాక్టర్ యాకుబ్ పాషా, డిఐఓ డాక్టర్ వాణిశ్రీ, ఎన్సిడి ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ఉమాశ్రీ, డిటిసిఓ డాక్టర్ హిమబిందు, అధికారులు పాల్గొన్నారు.

క్రీడాస్ఫూర్తిని పెంపొందించుకోవాలి : దాస్యం



నవతెలంగాణ-హన్మకొండ

హనుమకొండలోని ఆర్ట్సఅండ్‌సైన్స్ కళాశాల గ్రౌండ్‌లో కేసీఆర్ జన్మదినం సందర్భంగా భారత రాష్ట్ర సమితి పశ్చిమ నియోజకవర్గం మరియు కాకతీయ క్రికెట్ అకాడమీ ఆధ్వర్యంలో గత మూడు రోజుల నుండి నిర్వహిస్తున్న క్రికెట్ టోర్నమెంట్ పోటీలు ముగింపు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాజీ ప్రభుత్వ చీఫ్ విప్ దా స్యం వినయ్‌భాస్కర్ పాల్గొని పోటీల్లో గెలుపొందిన 47,58 వ డివిజన్ క్రీడాకారులకు బహుమతులను అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడ పట్ల యువత ఆసక్తిని పెంచుకోవాలని సూచించారు. ప్రతి ఒక్క డివిజన్ నుంచి ఒక్కొ టీము ఈ ఆటా లో పాల్గొని 26 డివిజన్ల నుండి 26 టీములు పాల్గొన్నయని, విన్నర్ గా 47వ డివిజన్, రన్నర్ గా 58వ డివిజన్ క్రీడాకారులు గెలుపొందారని అన్నారు.వీరే కాకుండా చాలామందికిమ్యాన్ ఆఫ్ ది మ్యాచ్, బెస్ట్ బౌలర్, బెస్ట్ బ్యాట్స్మెన్,బెస్ట్ కీపర్ అవార్డులను ఇచ్చారు.గెలుపొందినటువంటి క్రీడాకారులకు 24వ తేదీన బి ఆర్ ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ చేతుల మీదుగా అందిస్తామని తెలిపారు. పశ్చిమ నియోజకవర్గంలో ఒక కమిటీని ఏర్పాటు చేసి క్రీడల అభివద్ధికి పాటుపడతామని తెలిపారు.క్రీడల్లో గెలుపు ఓటములు సహజమని, గెలిచినప్పుడు పొంగిపోవద్దు, ఓడిపోయినప్పుడు కుంగిపోవద్దని అన్నారు.

ఎన్నికల సంసిద్ధమైన ప్రజలకు అందుబాటులో ఉంటానని అన్నారు.ఈ కార్యక్రమంలో కుడా మాజీ చైర్మన్ మర్రి యాదవ రెడ్డి,మైనారిటీ కమిషన్ సభ్యులు దర్శన్ సింగ్,వరంగల్ పశ్చిమ నియోజకవర్గం కోఆర్డినేటర్ పులి రజనీకాంత్,కార్పొరేటర్లు,డివిజన్ అధ్యక్షులు,మాజీ కార్పొరేటర్లు, నాయకులు నార్ల గిరి రమేష్,జోరిక రమేష్,న్యాయవాది మంద కుమార్, కాకతీయ క్రికెట్ అకాడమీ చైర్మన్ మహమ్మద్ ఫరూక్, మాజీ సెక్రెటరీ ఉదయభాను,సిరాజ్, ఇర్ఫాన్, సోహెల్, సుగుణాకర్ రెడ్డి తో పాటు తదితరులు పాల్గొన్నారు.

అక్రమ లేఅవుట్‌లతో ప్రభుత్వ ఆదాయానికి గండి



నవతెలంగాణ-ఖానాపురం

మండల కేంద్రంలో కొందరు వ్యక్తులు సంబంధిత శాఖల నుండి ఎటువంటి అనుమతులు పొందకుండా అక్రమ లే అవుట్ లు ఏర్పాటు చేసి ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్నారు. వివరాల్లోకి వెళితే మండల కేంద్రం నుండి నర్సంపేటకు వెళ్లే జాతీయ రహదారి 365 ప్రక్కన తుంగబంధం నీటిపారుదల కాలువకు ఆనుకొని సుమారు మూడు ఎకరాల భూమి లో లే అవుట్ ఏర్పాటుచేసి ప్లాట్లు తీసి హద్దులు పాతారు. ప్రభుత్వం నిబంధనల ప్రకారం గ్రామపంచాయతీ నుండి అనుమతి పొందిన తర్వాత మాత్రమే లేఅవుట్లు చేయాల్సి ఉంటుంది. కానీ సదరు వ్యక్తి రెవెన్యూ శాఖ నుండి సర్వేనెంబర్ 224, 225, 226, 227 గల భూమికి నాలా తీసుకొని వ్యవసాయేతర భూమిగా మార్చుకున్నారు. గ్రామపంచాయతీ నుండి ఎటువంటి అనుమతులు పొందకుండా అక్రమ లేఅవుట్లు ఏర్పాటు చేశారు. ప్రజలను మభ్యపెట్టి అక్రమ లేఔట్ లోని ప్లాట్లను అమ్మకానికి పెడుతున్నారనేది సమాచారం. అనుమతి లేని ప్లాట్లను ప్రజలు కొనడం ద్వారా భవిష్యత్తులో ఇబ్బందులు ఎదుర్కోవాల్సిన పరిస్థితి ఉంటుంది. అధికారులు స్పందించి విచారణ చేపట్టి లే అవుట్ ల సమీపంలో అనుమతి లేని లే అవుట్ గా సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలని పలువురు కోరుతున్నారు.

అశోక్, గోపన్నలను వెంటనే కోర్టులో హాజరు పరచాలి

నవతెలంగాణ-కాశిబుగ్గ

పోలీసులు అరెస్టు చేసిన సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శి అశోక్, వరంగల్ ఉమ్మడి జిల్లా కార్యదర్శి గోపన్న లను వెంటనే కోర్టులో హాజరు పరచాలని సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ నాయకులు డిమాండ్ చేశారు. అశోక్, గోపన్నలను కోర్టులో హాజరు పరచాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం కాశిబుగ్గ అంబేద్కర్ జంక్షన్ లో సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ, ప్రజాసంఘాల నాయకులు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కామ్రేడ్స్ అశోక్, గోపన్నలను కాంగ్రెస్ ప్రభుత్వం తమ నాయకులను అక్రమంగా అరెస్టు చేసిందని ఆరోపించారు. పోలీసులు అరెస్టు చేసిన నాయకులను వెంటనే కోర్టులో హాజరు పరచాలని డిమాండ్ చేశారు. కామ్రేడ్స్ అశోక్, గోపన్నలతో పాటు అరెస్టు చేసిన అఖిల భారత రైతు కూలీ సంఘం రాష్ట్ర కార్యదర్శి ఐలయ్య మహబూబాబాద్ జిల్లా నాయకుడు పుల్లన్న వెంటనే కోర్టులో హాజరు పరచాలని లేదా విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో న్యూ డెమోక్రసీ జిల్లా నాయకులు ఆరెల్లి కృష్ణ, అఖిల భారత రైతు కూలి సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు రాచర్ల బాలరాజు, ఐఎఫ్టియు జిల్లా అధ్యక్షులు గంగుల దయాకర్ మానవ హక్కుల వేదిక జిల్లా నాయకులు బండి కోటేశ్వరరావు, ఐఎఫ్టియు నగర అధ్యక్ష కార్యదర్శులు బన్న నర్సింగం, జన్నారం రాజేందర్, గద్దల ప్రభాకర్, రాజు, నారాయణ, ఏలియా తదితరులు పాల్గొన్నారు.

నర్సంపేట : సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శి అశోక్, రాష్ట్ర నాయకులు గోపన్న, పుల్లన్నల అరెస్టును ఖండించాలని ఆ పార్టీ నాయకులు నున్న అప్పారావు, మొగిలి ప్రతాప్ రెడ్డి, ఎలకంటి రాజేందర్ కోరారు. శుక్రవారం



పట్టణంలోని అంబేద్కర్ సెంటర్‌తో న్యూమోక్రసీ నాయకుల అరెస్టును ఖండిస్తూ నిరసన తెలిపారు. మాట్లాడారు. బయ్యారం పోలీసులు అక్రమంగా అరెస్టు చేసి చిత్ర హింసలకు గురిచేస్తున్నారన్నారు. ఆచూకి చెప్పకుండా దాటవేస్తున్నారని న్యూడెమోక్రసీని లక్ష్యంగా చేసుకొని బయ్యారం, ఇల్లందు అటవీ ప్రాంతాలలలో పోలీసులు విస్తృతంగా కూంబింగ్‌లు చేస్తూ భయభ్రాంతులకు గురిచేస్తున్నారని విమర్శించారు. వెంటనే న్యూడమోక్రసీ నాయకులను కోర్టులో హాజరుపర్చి అప్పగించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ ప్రజా సంఘాల నాయకులు గట్టు కృష్ణ, సుమన్, ఐఎఫ్‌టీయు జిల్లా సహాయ కార్యదర్శి బరిగెల కుమార్, ఏఐకేఎంఎస్ డివిజన్ సహాయం కార్యదర్శి బీమాగానీ మల్లయ్య, నాయకులు మధు, రాజు, రవి, దేవేందర్, బుర్ర వీరాస్వామి, సాంబయ్య, పీడీఎస్‌యు జిల్లా నాయకులు కొమ్ముక రవి తదితరులు పాల్గొన్నారు.

కేవీపీఎస్ డైరీ, క్యాలెండర్ ఆవిష్కరణ

నవతెలంగాణ-నయీంనగర్



కాకతీయ యూనివర్సిటీలో కెవిపిఎస్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో కేవీపీఎస్ డైరీ, క్యాలెండర్ కాకతీయ యూనివర్సిటీ వైస్‌ఛాన్స్‌లర్ టి రమేష్ బాబు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా విసి మాట్లాడుతూ కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం ఏర్పడిన నాటినుండి ఆత్మగౌరవం, సమానత్వం, కుల నిర్మూలన లక్ష్యాలుగా అనేక ఉద్యమాలు నిర్వహించి, విజయాలు సాధించింది అని, వాటిలో ముఖ్యంగా దళితులకు రెండు ఎకరాల స్మశాన వాటిక స్థలం, కులాంతర వివాహితులకు నగదు ప్రోత్సాహం, ఎస్సీ ఎస్టీ కమిషన్, 101 యూనిట్ల ఉచిత విద్యుత్ జీవో మరియు దళితులపై జరుగుతున్న దాడులు అత్యాచారాలకు వ్యతిరేకంగా రాజీలేని పోరాటం నిర్వహిస్తుందని కొనియాడారు. భారత రాజ్యాంగ పరిరక్షణకు అంబేద్కర్ కలలు గన్న ఆశయ సాధన కోసం సమాజంలో నిచ్చెన మెట్ల కుల వ్యవస్థను అంత మొందించుటకు సమసమాజ స్థాపన కోసం కెవిపిఎస్ నిరంతరం ఇదే స్ఫూర్తితో ఉద్యమించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ జిల్లా గౌరవఅధ్యక్షులు ప్రొఫెసర్ గడ్డం కృష్ణ, జిల్లా ప్రధాన కార్యదర్శి మంద సంపత్ , జిల్లా అధ్యక్ష, ఉపాధ్యక్షులు ఓరుగంటి సాంబయ్య, దూడపాక రాజేందర్, సహాయ కార్యదర్శి దానబోయిన రాంబాబు పాల్గొన్నారు.

రైతులు ఈకేవైసీ చేయించుకోవాలి : ఏవో

నవతెలంగాణ-దామెర

16వ విడత పీఎం కిసాన్ డబ్బులు విడుదల చేయనున్న దృష్ట్యా ఇప్పటి వరకు ఈకేవైసీ చేయించుకొని రైతులు త్వరగా చేయించుకోవాలని ఏవో శ్రీనివాస్ తెలిపారు. మండలంలోని ఇంకా 290 మంది రైతులు ఈకేవైసీ చేయించుకొని వారున్నారని వెంటనే సంబంధిత ఏఈఓల దగ్గర ఈకేవైసీ చేయించుకోవాలని కోరారు.

భక్తుల ముందస్తు మొక్కులు

నవతెలంగాణ-ఆత్మకూరు



అగ్రంపహాడ్ సమ్మక-సారలమ్మ జాతర లో భక్తులు ముందస్తు మొక్కులు చెల్లించుకున్నారు. సమ్మక్క- సారలమ్మ గద్దెల వద్ద భక్తులు పసుపు, కుంకుమ, నిలువెత్తు బెల్లం, ఒడి బియ్యం, తలనీలాలు సమర్పిస్తున్నారు. చలువ పందిరిల్లో భక్తులు విడిది చేస్తున్నారు. జాతర పరిసరాల్లో ఇప్పటికే పలు రకాల దుకాణాలు వెలిశాయి. రోజు రోజుకు భక్తుల సందడి నెలకొంది. ఎంపిడిఓ శ్రీనివాస్ రెడ్డి, సిఐ లు ,ఆర్ సంతోష్, రవిరాజు, పరివేక్షించారు. కార్యక్రమంలో జాతర కమిటీ చైర్మన్ శీలం రమేష్ యాదవ్ ఎండోమెంట్ అధికారి జి.శేషగిరి, జూనియర్ అసిస్టెంట్ గోపు శ్రీనివాస్ పాల్గొన్నారు.

నిరుపేద కుటుంబానికి చేయూత

నవతెలంగాణ-గీసుగొండ

మండల కేంద్రానికి చెందిన యాదగిరి అశోక్ కుటుంబ పరిస్థితి తెలుసుకొని కాంగ్రెస్ జిల్లా నాయకుడు అల్లం బాలకిషోర్ రెడ్డి కాంగ్రెస్ మండల నాయకులు అల్లం మర్రెడ్డి చేతుల మీదుగా రూ.10 వేల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో కందికొండ రాజు,రాజు కుమార్, తోట కమలాకర్, ఎంబాడి మహేందర్, ఎనపోతుల కమలాకర్, చాడ ప్రభాకర్‌రెడ్డి, చాడ శ్రీనివాసరెడ్డి, కుల వేణు, వీరాటి మాధవరెడ్డి, రమేష్, ఎంజాల అశోక్, కోట కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.

సమ్మక్క సారలమ్మ జాతర వాల్ పోస్టర్ విడుదల

నవతెలంగాణ-భీమదేవరపల్లి



హుస్నాబాద్ నియోజకవర్గంలో ప్రసిద్ధి చెందిన హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం ముల్కనూర్ సమ్మక్క-సారలమ్మ జాతర వాల్‌పోస్టర్ ఆలయ ఆవరణలో నాయకులు అధికారులు శుక్రవారం విడుదల చేశారు. గత 40 సంవత్సరాలుగా నిర్వహించబడుతున్న సమ్మక్క-సారలమ్మ జాతరను విజయవంతం చేయడానికి అందరు సహకరించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ చైర్మన్ మాడుగుల వీరస్వామి, మాజీ ఎంపీపీ కోడూరు సరోజన, కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఆదరి రవీందర్, కొలుకూరి రాజు, ఎస్సై సాయిబాబు, ఎంపీఓ నాగరాజు, పంచాయతీ కార్యదర్శి పూర్ణచందర్, నాయకులు మాడుగుల గోపి, శ్రీరామోజు సమ్మయ్య, జక్కుల ప్రకాశం, గుడికందుల సమ్మయ్య, నీలం రాజేష్ పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయిలో వికాస్ మాస్టర్‌జీ విద్యార్థుల ప్రతిభ

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా



శుక్రవారం వికాస్ మాస్టర్ జి పాఠశాల విద్యార్థులు స్పెల్ బీ ఇంగ్లీష్ జిల్లా స్థాయి పోటీ పరీక్షల్లో వికాస్ మాస్టర్‌జీ విద్యార్థి గుండా కళ్యాణ్ జిల్లాలో రెండవ ర్యాంకు, జి.నిత్యశ్రీ మూడవ ర్యాంకు సాధించారు. వికాస్ మాస్టర్ జి పాఠశాల నుండి 16 మంది విద్యార్థులు హాజరుకాగా 16 మంది కూడా రాష్ట్ర స్థాయి కి అర్హత సాధించడం విశేషం. విద్యార్థులను మాస్టర్‌జి విద్యా సంస్థల చైర్మన్ సుందర్ రాజు ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ రాగివాణి , వైస్ ప్రిన్సిపాల్ శ్రీదేవి, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ కక్కెర్ల నాగరాజు, టీచర్లు ఎం.గీతా, జి.అనిత, బి. అనూష, టీచింగ్ అండ్ నాన్ టీచింగ్ స్టాఫ్ తదితరులు పాల్గొన్నారు.

పాత పెన్షన్ పునరుద్ధరించాలి : టీఎన్‌జీవో

నవతెలంగాణ-సుబేదారి



ఆల్ ఇండియా స్టేట్ గవర్నమెంట్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ పిలుపుమేరకు తెలంగాణ నాన్ గెజిటెడ్ అధికారుల సంఘం పక్షాన నిరసన కార్యక్రమాలను చేపట్టడం జరిగింది. ఈ సందర్భంగా కలెక్టరేట్ ఎదుట భోజన విరామ సమయంలో నల్ల బ్యాడ్జీలు ధరించి కేంద్ర ప్రభుత్వ వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా నిరసన కార్యక్రమాలు చేపట్టడం జరిగింది.ఈ సందర్భంగా హన్మకొండ జిల్లా టీఎన్జీవోస్ యూనియన్ అధ్యక్షులు ఆకుల రాజేందర్ మాట్లాడుతూ ఉద్యోగులకు సంబంధించిన కాంట్రిబ్యూటరీ పెన్షన్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు.అదేవిధంగా ఇన్కమ్ టాక్స్ పరిమితిని పది లక్షలకు పెంచాలని, కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ విధానంలో పనిచేస్తున్న ఉద్యోగులనందరిని రెగ్యులర్ చేయాలని,ఖాళీగా ఉన్న పోస్టులను వెంటనే భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి బైరి సోమయ్య అసోసియేట్ అధ్యక్షులు పుల్లూరు వేణుగోపాల్ కోశాధికారి పనికెల రాజేష్ కేంద్ర సంఘ నాయకులు శ్యాంసుందర్ రామునాయక్ లక్ష్మీప్రసాద్ సారంగపాణి, రాజమౌళి, సలీం, సురేష్, రాజ్యలక్ష్మి, జయంతి, పావని, రాజీవ్, సింధురాణి, గ్రేస్, భాగ్యలక్ష్మి, నవీన్, అనూప్, ప్రణయ్, మల్లేశం, రామ్ ప్రసాద్, శ్రీనివాస్, ఉదయ్, సిద్ధు, పైడి రాజు, రమేష్, అజీమ్, మేహబూబ్ అజయ్,ఆదర్శ్,రామస్వామి పాల్గొన్నారు.

జిల్లాను ఆదర్శవంతంగా తీర్చిదిద్దాలి : డీఆర్‌డీఓ కౌసల్యదేవి

నవతెలంగాణ-వరంగల్



మహిళలు ఆదాయ అభివృద్ధి కార్యక్రమాలతో సుస్థిర జీవనోపాదులు ఏర్పాటు చేసుకొని ఆర్థిక, సామాజిక మార్పుకు శ్రీకారం చుట్టే లా సెర్ప్ ఉద్యోగులు కృషి చేయాలని జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ డిఆర్డిఓ కౌసల్య దేవి అన్నారు. శుక్రవారం జిల్లా డిఆర్డిఏ కార్యాలయంలో సీసీలు, ఏపీఎంలకు నిర్వహించిన సమీక్షా సమావేశానికి డిఆర్డిఓ కౌసల్య దేవి ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. సెర్ప్ కార్యక్రమాలతో స్వయం సహాయక సంఘాల సభ్యులను అన్ని రంగాలలో ఆదర్శంగా తీర్చిదిద్ది జిల్లాను ప్రథమ స్థానం సాధించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. నిర్దేశించిన లక్ష్యాలను గడువులో పూర్తి చేయాలని అలసత్వం ప్రదర్శిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు ఈ సమావేశంలో ఇంచార్జ్ అడిషనల్ డిఆర్డిఓ మునిగాల దయాకర్, జిల్లా ప్రాజెక్ట్ మేనేజర్లు అనిత, ఏపీఎంలు వీర్ల వేణు, పులుసు అశోక్, సురేష్, కిరణ్, సుధాకర్, వేణుగోపాల్, ధర్మేందర్, ప్రేమ్ రాజ్, సీసీలు గోలి కొమరయ్య, రమేష్ కుమార్, కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

సొసైటీ చైర్మన్‌పై చర్యలు తీసుకోవాలి

నవతెలంగాణ-పర్వతగిరి



పర్వతగిరి సొసైటీ చైర్మన్ అవినీతి పై పూర్తి స్థాయిలో విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు జాటోతు శ్రీనివాస్ నాయక్ ప్రభుత్వాన్ని కోరారు. మండల కేంద్రం లోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. గత ప్రభుత్వం అధికార అండదండలతో పలుస్కాములకు బలైనసిబ్బంది, పర్వతగిరి సొసైటీలో జరిగిన అవినీతి పై విచారణకు జిల్లాస్థాయి అధికారులు తక్షణమే ఆదేశించి గత ప్రభుత్వం అధికార పార్టీకి చెందిన నాయకులు, అధికారులను బెదిరింపులకు గురిచేసి అనేక రకాలుగా అవినీతి పాల్పడ్డారని ఆయన ఆరోపించారు. అవినీతి కి కారకులైన చైర్మన్, కిందిస్థాయి సిబ్బంది చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కుసం రామచందర్, మాసాని సువార్త, బుట్ట వెంకటేశ్వర్లు, గడ్డం శ్రీనివాస్, ధరావత్ వెంకన్న, మోహన్ నాయక్, ఎస్టీ సెల్ అధ్యక్షులు భాస్కర్ నాయక్, సంతోష్ కుమార్ పాల్గొన్నారు.

సార్వత్రిక సమ్మెలో కదంతొక్కిన రైతు, కార్మికులు













నవతెలంగాణ-కాశిబుగ్గ

కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం గత పది సంవత్సరాలుగా ప్రజా, కార్మిక, కర్షక వ్యతిరేక పాలన సాగిస్తుందని వరంగల్ జిల్లా ఆల్ ట్రేడ్ యూనియన్ జాయింట్ ప్లాట్ ఫామ్ సంయుక్త కిషన్ మోర్చా నాయకులు మండిపడ్డారు. శుక్రవారం కార్మిక సంఘాలు తలపెట్టిన దేశవ్యాప్త సమ్మె గ్రామీణ బంద్ పిలుపులో భాగంగా వరంగల్ జిల్లా ఆల్ ట్రేడ్ యూనియన్ జెయింట్ ప్లాట్ ఫామ్ కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో బ్రదర్ ఇన్ నరేంద్ర మోడీ కార్మిక రైతాంగ ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ వరంగల్ రైల్వే స్టేషన్ నుండి పోచమ్మ మైదాన్ వరకు మహా ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు, ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శులు ముక్కెర రామస్వామి, గన్నారపు రమేష్ ఐ ఎస్ టి సి, ఐఎఫ్టియు జిల్లా అధ్యక్షులు పుల్లా రమేష్, గంగుల దయాకర్ ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి నర్ర ప్రతాప్, సిపిఎం, సిపిఐ జిల్లా కార్యదర్శులు సిహెచ్ రంగయ్య, మేకల రవి సిఐటియు రాష్ట్ర నాయకురాలు కాసు మాధవి, రైతు సంఘం జిల్లా కార్యదర్శి బాలరాజులు మాట్లాడుతూ కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం కార్పొరేట్ అనుకూల విధానాలను అవలంబిస్తూ ప్రజా వ్యతిరేక పాలన సాగిస్తుందన్నారు. భారతదేశంలోని సహజ వనరులు ప్రభుత్వ రంగ సంస్థలను కారు చౌకగా స్వదేశీ విదేశీ కార్పొరేట్ సంస్థలకు అమ్మేందుకు ప్రయత్నిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. నిత్యవసర సరుకుల ధరలు ఆకాశాన్ని అంటుతున్న ప్రధాని మోడీ ఏమాత్రం పట్టించుకోవడం లేదన్నారు. డీజిల్ పెట్రోల్ వంట గ్యాస్ కూరగాయల ధరలు పెరుగుతున్న వాటిని అరికట్టడంలో మోడీ ప్రభుత్వం విఫలమైందని ఆరోపించారు. పార్లమెంటులో మూడు రైతాంగ వ్యతిరేక చట్టాలను నిరంకుశంగా ఆమోదిం చుకున్న బిజెపి ప్రభుత్వం కార్మిక కర్షక ఉద్యమంతో ఆ చట్టాలను ఉపసంహరించు కున్నప్పటికీ, కనీసం మద్దతు ధర నేటికీ అమలు కావడం లేదన్నారు. వ్యవసాయ రంగానికి ఆహార ఉత్పత్తులకు ఇచ్చే సబ్సిడీలలో భారీగా కోతలు విధించారని అన్నారు. కేంద్ర ప్రభుత్వం విద్య వైద్య రంగాన్ని నిర్లక్ష్యం చేస్తూ, కార్మిక ఉద్యమాలపై ఉక్కు పాదం మోపుతుందన్నారు.

దేశవ్యాప్తంగా కేంద్ర సర్కారు ప్రభుత్వ రంగ సంస్థలను మౌలిక వసతులను లూటీ చేస్తూ భారతదేశన్ని అప్పుల పాలు చేస్తూ ప్రజానీకాన్ని కార్మిక వర్గాన్ని పేదరికంలో నెట్టేస్తున్న పరిస్థితి కల్పించిందన్నార్ను. కార్మికులు పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను కాలరాస్తూ కార్పొరేట్ శక్తులకు పెట్టుబడిదారులకు యాజమాన్లకు అనుకూలంగా చట్టాలను తిరగరాస్తు, కార్మికుల పొట్టను కొట్టే విధంగా దేశ ప్రధాని నరేంద్ర మోడీ ప్రయత్నం చేస్తున్నారని అందుకోసమే ఈ విధానాలకు వ్యతిరేకంగా పెద్దఎత్తున జిల్లాలో యావత్ కార్మిక వర్గం పాల్గొని మోడీ విధానాలకు వ్యతిరేకంగా పోరాటాలను ఉదతం చేస్తున్నట్లు తెలిపారు. సిఐటియు, ఏఐటీయూసీ, ఐఎస్టిసి జిల్లా అధ్యక్షులు మాలోతు సాగర్, చెన్నకేశవులు, పాశం రవి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో కార్మిక ప్రజాసంఘాల నాయకులు గజ్జల లింగమూర్తి, సుంచు జగదీశ్వర్, ఎండి కాసిం, ఎండి మహబూబ్ పాషా, సింగారపు బాబు, ఐద్వా సంఘం జిల్లా కార్యదర్శి నలిగంటి రత్నమాల, జన్ను ప్రకాష్,, ఇనుముల శ్రీనివాస్, సాంబమూర్తి, యాకోబు, పనస ప్రసాద్, దండు లక్ష్మణ్, విక్టోరియా, సుమలత, తదితరులు పాల్గొన్నారు.

వ్యవసాయ మార్కెట్ వద్ద కార్మికులు, కర్షకుల నిరసన

కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అవలంబిస్తున్న కార్మిక, కర్షక వ్యతిరేక విధానాలకు నిరసనగా శుక్రవారం ఏనుమాముల వ్యవసాయ మార్కెట్ వద్ద సిఐటియు ఆధ్వర్యంలో కార్మికులు కర్షకులు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సిఐటియు కాశిబుగ్గ ఏరియా కార్యదర్శి అక్కెనపల్లి యాదగిరి మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోడీ ఇప్పటికైనా కార్మిక వ్యతిరేక విధానాలను విడనాడి, రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధరల చట్టం చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో కార్మిక సంఘల నాయకులు రవిరాకుల ప్రసంగి, చిలువేరు సుస్మిత, జన్ను ప్రవీణ్, ఎస్కే పాషా, కంది రవి, జనగాం నాగరాజు, ఏనుగంటి రాజలింగం, సమ్మక్క, శివకుమార్, గడ్డం రమేష్, సంగం శ్రీనివాస్, అనిత, ప్రేమలత, సీత, శివాజీ, గౌస్ పాషా, వినయ్ తదితరులు పాల్గొన్నారు.

నర్సంపేట : కేంద్ర ప్రభుత్వం అమలు పర్చుతున్న రైతు, కార్మిక, ప్రజా వ్యతిరేకమైన నల్ల చట్టాలను వెంటనే ఉపసంహరించుకోవాలని ఆల్ ట్రేడ్ యూనియన్, రైతు, వ్యతిరేక కార్మిక సంఘాలు డిమాండ్ చేశాయి. శుక్రవారం దేశ వ్యాప్త సార్వత్రిక సమ్మెలో గ్రామీణ బంద్‌లో బీఆర్‌టీయు, సీఐటీయు, ఏఐటీయుసీ, ఏఐఎఫ్‌టీయు(న్యూ) ఐఎఫ్‌టీయు, రైతు సంఘాలు ,వ్యవసాయ కార్మికుల ఆధ్వర్యంలో పట్టణంలో ప్రధాన రహదారిపై భారీ ర్యాలీ చేపట్టారు. రైతు సంఘం జిల్లా కార్యదర్శి ఈసంపెల్లి బాబు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి భూక్య సమ్మయ్య, బీఆర్‌టీయు జిల్లా అధ్యక్షులు గోనె యువరాజు, ఏఐఎఫ్‌టీయు (న్యూ) రాష్ట్ర అధ్యక్షులు మోడెం మల్లేశం, సీఐటీయు జిల్లా సహాయ కార్యదర్శి అనంతగిరి రవి, ఏఐటీయుసీ జిల్లా కార్యదర్శి గుంపెల్లి మునీశ్వర్, పీవైఎల్ రాష్ట్ర కార్యదర్శి ఎలకంటి రాజేందర్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం కార్పొరేట్ అనుకూల విధానాలను అవలంబిస్తుందన్నారు. బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రైతువ్యతిరేక నల్ల చట్టాలను అమలు చేస్తుందన్నారు. పోరాడి సాధించుకొన్న 44 కార్మిక చట్టాలను రద్దు చేసి నాలుగు కోడ్‌లను తీసుకొచ్చి ఉపాధిని దెబ్బతీసిందన్నారు. కార్మికులు కనీస వేతనాలు, హక్కులకై సంఘం ఏర్పాటు చేసుకొనే అవకాశమే లేకుండా పోయిందన్నారు. 8 గంటల పనిదినాలను 12 గంటలకు పెంచి చట్ట సవరణ చేసిందని తెలిపారు. పెరుగుతున్న నిత్యవసర ధరలను అరికట్టాలని, ఆహార ఉత్పత్తులపై జీఎస్‌టీ ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ఢిల్లీలో రైతాంగ పోరాటాలపై పోలీసు దమన కాండను వెంటనే వెనక్కి తీసుకోవాలని కోరారు. పండించిన పంటకు గిట్టుబాటు ధర కల్పించడానికి పార్లమెంట్‌లో చట్టం చేయాలన్నారు.

గ్రామీణ ఉపాధి హామీ పథకం నిర్వీర్యం చేసే చర్యలు మానుకొని కూలీలకు పనిదినాలు కల్పించాలన్నారు. లేకపోతే వచ్చే ఎన్నికల్లో బీజేపీ ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెప్పాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి కొరబోయిన కుమారస్వామి, హమాలి యూనియన్ రాష్ట్ర కార్యదర్శి కొల్లూరి లక్ష్మీనారాయణ, జిల్లా అధ్యక్షులు వడిచర్ల శ్రీనివాస్, డివిజన్ అధ్యక్షులు బొల్లం ప్రసాద్, సీఐటీయు జిల్లా కమిటీ సభ్యులు హన్మకొండ శ్రీధర్, కందికొండ రాజు, ఏఐఎఫ్‌టీయు, హమాలి నాయకులు మల్లయ్య, జనార్ధన్, శ్రీను, తాపీ మేస్త్రీ సంఘం డివిజన్ అధ్యక్షులు రుద్రారపు పైడయ్య తదితరులు పాల్గొన్నారు.

రైతు కార్మిక వ్యతిరేక విధానాలను నిరోధించాలి

సంగెం : బిజెపి ప్రభుత్వం రైతు కార్మిక వ్యతిరేక విధానాలను అవలంబిస్తూ కార్మికలోకాని తీరని అన్యాయం చేస్తూ అణగదొక్కాలని చూస్తుందని కార్మిక నాయకులు అన్నారు. దేశవ్యాప్త గ్రామీణబంద్ సార్వత్రిక సమ్మె పిలుపులో భాగంగా శుక్రవారం మండల కేంద్రంలో సిఐటియు, ఎఐఎఫ్టీయు, రైతు సంఘాలు,కార్మిక సంఘాల ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా రైతు సంఘం జిల్లా కార్యదర్శి గోనె రామచందర్, భవన నిర్మాణం కార్మిక సంఘం అధ్యక్షులు దుపాకి రాజు, హమాలి సంఘం అధ్యక్షులు గుండేటి స్వామి, మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి ప్రభుత్వం కార్పొరేట్ కంపెనీలకు కొమ్ముకాస్తూ,కార్మిక విధానాలను వ్యతిరేకిస్తున్న ప్రతిఘటనను, మోడీ ప్రభుత్వ వైఫల్యాలు ఎండగట్టాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సమ్మయ్య, శోభన్ బాబు, శంకర్, అశోక్, కొర్నేలు, ప్రవీణ్, ఏలియా, కృష్ణ, రాజేష్, యశోద, కోమురమ్మ తదితరులు పాల్గొన్నారు.

మతతత్వ పార్టీ బీజేపీకి తగిన గుణపాఠం చెప్పాలి

గీసుగొండ : రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో మతతత్వ పార్టీ అయిన బిజెపిని ఓడించి తగిన గుణపాఠం చెప్పాలని సిఐటియు జిల్లా నాయకులు బ్రహ్మచారి ప్రజలకు పిలుపునిచ్చారు. మండలంలో గ్రామీణ బంధు సమ్మెను అల్ గ్రేడ్ యూనియన్, కిసాన్ మోర్చా నాయకుల ఆధ్వర్యంలో బిజెపి చూపిస్తున్న రైతు,మతతత్వ వ్యతిరేక విధానాలకు బంధును నిర్వహించడం జరిగింది. రైతులకు గిట్టుబాటు ధర చట్టాన్ని పార్లమెంట్లో తీసుకురావాలని అన్నారు. రైతులకు నష్టం చేసే నాలుగు రెబల్ కోడ్లను రద్దు చెయ్యాలని అని అన్నారు.ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటీకరణ చేయడం ఆపాలని ఢిల్లీలో శాంతియుతంగా ధర్నా చేస్తున్న రైతులపై పోలీసుల దాడులను తీవ్రంగా ఖండించారు. ఈ కార్యక్రమంలోగోనెకుమారస్వామి,కందికొండ కుమార స్వామి, గీసుకొండ మండల కార్యదర్శి, మహిళా సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు కనకం సంధ్య,బండి బుచ్చయ్య సిఐటియు నాయకులు చిన్నగారి రాణి, వజ్ర, గోరు కంటి రమేష్ ,జక్కుల వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

నల్లబెల్లి : దేశవ్యాప్త గ్రామీణ బంద్ నల్లబెల్లి మండలంలో ప్రశాంతంగా స్వచ్ఛందంగా బందును పాటించిన వర్తక, వ్యాపార వర్గాల షాపు యజమానులు. దేశభక్త బందులో భాగంగా మండల కేంద్రంలో సిఐటియు, రైతు కిసాన్ మోర్చా తెలంగాణ రైతు కూలి సంఘం, సిపిఎం, హమాలీ మిల్లు వర్కర్ల ర్యాలీ నిర్వహించగా మండలంలోని షాపులను స్వచ్ఛందంగా బందు చేసి వర్తక వ్యాపారులు ర్యాలీలో పాల్గొన్నారు. అనంతరం బంద్‌ను ఉద్దేశించి తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి కామ్రేడ్ ఈర్ల పైడి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడులను, రైతులకు కనీస మద్దతు ధర లేకుండా ప్రభుత్వం ఇబ్బందుల గురి చేస్తుందని దీనివల్ల కార్మికులకు రైతులకు హక్కు లేకుండా చేస్తుందని విమర్శించారు. సిపిఎం మండల కార్యదర్శి కడియాల మనోహర్ మాట్లాడుతూ మోడీ ప్రభుత్వంలో నిరుద్యోగం ధరలపై జీఎస్టీ ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటీకరణ చేసి దోపిడికి బాటలు వేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఈర్ల రాజు, భయ్యా కుమార్, బొడిగె సమ్మయ్య, ఇస్లావత్ రవి, రమేష్, జన్ను రవి, మైలగాని ప్రశాంత్, బాలకుమారు, దేవరాజు, రాజు, గాదె మోహన్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సంఘాల ఆధ్వర్యంలో నిరసన

పర్వతగిరి : దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె సందర్భంగా పర్వతగిరి మండల కేంద్రంలో శుక్రవారం మోడీ కార్మిక వ్యతిరేక విధానాలను వ్యతిరేకిస్తూ ప్రజా ఆధ్వర్యంలో రాస్తారోకో, నిరసన కార్యక్రమం చేపట్టారు. కార్మిక చట్టాల 4 కోడ్ లుగా విభజన రద్దు చేయాలని, కనీస వేతనం రూ. 26,000 ఇవ్వాలని, మోడీ కార్మిక వ్యతిరేక విధానాలు నశించాలని పెద్దపెట్టున నినాదాలు చేశారు. ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు మాదాసి యాకుబ్ మాట్లాడుతూ కార్మికులకు కనీస వేతనం అమలు చేయడం లేదన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కన్వీనర్ జిల్లా రమేష్, కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు పోడేటి దయాకర్, రైతు సంఘం మండల కన్వీనర్ జంగా మల్లికార్జున్, జీపీవర్కర్స్ యూనియన్ మండల అధ్యక్షులు నకర కంటి రామచందర్, భవన నిర్మాణ కార్మిక సంఘం మండల నాయకులు రంపే నాగరాజు, బోడ సురేష్, వల్లాల రాజేందర్, మహేందర్ ,రమేష్, కుమార్, రాములు, యాకయ్య, కర్ణాకర్, దయాకర్, రాములు, గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ నాయకులు ఒగ్గు మల్ల రాజసాగర్, రజిని బాబు, మౌనిక, మహేందర్, తదితరులు పాల్గొన్నారు.

కార్మిక, కర్షక సార్వత్రిక సమ్మెకు సంపూర్ణ మద్దతు :

కెవిపిఎస్ హన్మకొండ జిల్లా ప్రధాన కార్యదర్శి మంద సంపత్

హనుమకొండ : కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వ కార్పోరేట్, మతతత్వ విధానాలకు వ్యతిరేకంగా కార్మిక కర్షక, దళిత, గిరిజన, మైనార్టీ, వెనుకబడిన వర్గాల వ్యతిరేక విధానాలను నిరసిస్తూ శుక్రవారం కార్మిక సంఘాల కిసాన్ సంయుక్త మోర్చా ఆధ్వర్యంలో జరిగిన సార్వత్రిక సమ్మెలో కేవీపీఎస్ జిల్లా కమిటీ పాల్గొని ర్యాలీ నిర్వహించారు. హనుమకొండ కలెక్టరేట్ ముందు జరిగిన సభలో సంపత్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని అధికారంలో కి వచ్చిన మోడీ ప్రభుత్వం ఉన్న ఉద్యోగాలకే భద్రత కల్పించడం లేదని ఉద్యోగ నియామకాలు లేకపోవడం వల్ల నిరుద్యోగం విపరీతంగా పెరిగిందని అన్నారు. ఆకలి సూచిలో భారత్‌ముందు వరసలో ఉందని మానవ అభివద్ధిలో వెనుకబడిందని ప్రభుత్వ విధానాల వల్ల కార్పొరేట్ సంస్థల ఆస్తులు 30శాతం పెరిగాయని సామాన్య ప్రజల సంపద 11శాతం తగ్గింది, నిత్యవసర సరుకుల ధరలు 30 నుండి 56శాతం పెరిగాయని పెట్రోల్, డీజిల్ ధరలు అనేక రెట్లు పెరగడంతో ప్రభుత్వ రంగ సంస్థలను కార్పోరేట్ సంస్థలకు కారుచౌకగా కట్టబెట్టడానికి కేంద్ర ప్రభుత్వం ప్రయత్నం చేస్తుందని ఆరోపించారు. మధ్యతరగతి ప్రజలకు ఒక ఆసరాగా ఉన్న ఎల్ఐసిని అమ్మడానికి ప్రయత్నం చేస్తుందని 29 కార్మిక చట్టాలను సవరించి యాజమాన్యాలకు అనుకూలంగా నాలుగు లేబర్ కోడ్‌లు గా సవరించి రైతు వ్యతిరేక నల్ల చట్టాలను తెచ్చి రైతులు ఆత్మహత్యలు చేసుకునే విధంగా ఈ ప్రభుత్వం రైతుల పట్ల పాశవికంగా ప్రవర్తిస్తుందని ఆవేదన వ్యక్తంచేశారు. కార్మికులకు కనీస వేతనాలు, ఈఎస్ఐ, పీఎఫ్, కార్మిక సంక్షేమ బోర్డులను నిర్వీర్యం చేసి 12 గంటల పని విధానాన్ని అమలు చేసి కార్మికుల శ్రమ దోపిడీ చేయాలని చూస్తుంది, ఈపీఎస్ పెన్షన్ నెలకు పదివేలు పెంపును రద్దు చేసిందని గ్రామీణ ప్రజలకు ఉపాధి కల్పించే ఉపాధి హామీ పథకాన్ని ఎత్తివేయాలని కుట్రలు చేస్తుందని ఉపాధి హామీ పథకాన్ని ప్రతి వ్యక్తికి 200 రోజుల పని రోజు 600 రూపాయలు చొప్పున కూలి ఇవ్వాలని డిమాండ్ చేశారు. తమకు వ్యతిరేకంగా మాట్లాడిన హక్కుల ప్రతినిధులను అనేక కేసుల్లో ఇరికించి జైళ్ళ పాలు చేస్తుంది వాసవికంగా హత్యలు చేస్తుంది.

పార్లమెంట్ ఎన్నికల్లో ఓట్ల కోసం ప్రజా వ్యతిరేకత నుండి బయటపడేందుకు అయోధ్యలో రామ మందిరం ప్రారంభోత్సవం చేసి అక్షింతలను ఇంటింటికి పచ్చే ప్రజల దష్టిని మరల్చింది, ఇలాంటి ప్రస్తుత పరిస్థితుల్లో బిజెపి ప్రభుత్వ కార్మిక, రైతాంగ, మతతత్వ విధానాలకు వ్యతిరేకంగా జరిగే ఈ పోరాటంలో కెవిపిఎస్ పాల్గొని సంపూర్ణ మద్దతు ప్రకటిస్తుందని, రాబోవు కాలంలో మరిన్ని పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ నాయకులు.. రాజ్యాంగ పరిరక్షణకు కొలగాని జోష్ణ భాష పాక సురేష్ కనకం రాజేందర్ బోట్ల కుమార్ కంచర్ల కుమార్ స్వామి మనోహర్ ఆలకుంట యాకయ్య ప్రజాసంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

దేశవ్యాప్త సమ్మెలో బీఎస్ఎన్ఎల్ఈ

దేశవ్యాప్త సమ్మె లో భాగంగా బీఎస్ఎన్ఎల్ఈ యూ ఆర్డినేషన్ కమిటీ ఆధ్వర్యంలో టెలిఫోన్ భవన్ ముందర వరంగల్ జిల్లాలో వర్కింకింగ్ ఉద్యోగులు ,ఏఐబిడిపిఏ ఉంద్యోగులు కలసి సమ్మెలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో బుర్ర శ్రీనివాస్ ఆంజనేయులు, సంజీవ్, రమాదేవి, కుమారి, ఏల్లయ్య, సంపత్, శ్రీనివాస్, బషీర్, నాయకులు పాల్గొని వేతన సవరణ, 4జి , 5జి స్పెక్ట్రం, హక్కుల గురించీ అన్ని కార్మిక సంఘాలతో కలిసి ర్యాలీలో పాల్గొన్నారు.

బీజేపీ కార్పొరేట్ మతతత్వ విధానాన్ని ప్రతిఘటించండి

ఐనవోలు : కేంద్ర బిజెపి కార్పొరేట్. మతతత్వ విధానాలను అన్ని వర్గాల ప్రజలు ప్రతిఘటించాలని సిపిఎం పార్టీ మండల కార్యదర్శి కాడబోయిన లింగయ్య పిలుపునిచ్చారు. శుక్రవారం దేశవ్యాప్త సమ్మె గ్రామీణ భారత్ బంద్ సందర్భంగా ఆయన మండల కేంద్రంలోని తెలంగాణ విగ్రహం దగ్గర నుండి ఎమ్మార్వో కార్యాలయం వరకు తెలంగాణ రైతు సంఘం, తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం, కెవిపిఎస్, వృత్తిదారులు ఆధ్వర్యంలో జరుగుతున్న ర్యాలీ లో సిపిఎం పార్టీ మద్దతుగా ర్యాలీలో పాల్గొని మోడీ విధానాలు నశించాలి, ప్రభుత్వ రంగ సంస్థలను కాపాడాలి,స్వామినాథన్ సిఫార్సులు అమలు చేయాలి రైతు పండించిన పంటకు గిట్టుబాటు ధర కల్పించాలి, ఉపాధి హామీ చట్టాన్ని పకడ్బందీగా అమలు చేసి వ్యవసాయ కూలీలకు 200 రోజులు పని కల్పించాలి. రోజు కూలి 600 రూపాయల వేతనం ఇవ్వాలని, వత్తిదారులందరికీ, వ్యక్తిగత రుణాలు ఇవ్వాలని, కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలు నశించాలని,చదువుకున్న యువతకు 2 కోట్ల ఉద్యోగాలహామీ అమలు చేయకుండా మోసం చేసిందని, మతోన్మాద విధానాలు నశించాలని పెద్దఎత్తున నినాదాలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మార్వో కార్యాలయం దగ్గర కెవిపిఎస్ మండల కార్యదర్శి గబ్బెట రామ్ కుమార్ అధ్యక్షా జరిగిన సభలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి కాడబోయిన లింగయ్య ర్యాలీలో పాల్గొని మాట్లాడుతూ కేంద్ర బీజేపీ ప్రభుత్వం ప్రభుత్వ రంగ సంస్థలైన ఎల్ఐసి, బిఎస్ఎన్ఎల్, రైల్వే, విమానాశ్రయాలు లాంటి ప్రభుత్వ రంగ సంస్థలను కార్పొరేట్ శక్తులైన ఆదాని, అంబానీలకు కారు చౌకగా అమ్ముతున్నరని నేషనల్ మానిటైజేషన్ హెల్ప్ లైన్ ఎన్ ఎం సి పాలసీ ద్వారా మౌలిక వసతులను లీజుల పేరుతో ప్రైవేటీకరిస్తు ప్రజా సంపదను కొల్లగొడుతున్నారన్నారు.

రైతు సంఘం, వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్షులు దర్శనాల సంపత్, మడిగే నాగరాజు మాట్లాడుతూ వామపక్షాలు, వ్యవసాయ కార్మిక సంఘం ఎన్నో పోరాటాల ఫలితంగా యూపీఏ ప్రభుత్వం గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని తెచ్చిన చట్టాన్ని నిర్వీర్యం చేస్తూ వ్యవసాయ కూలీల పొట్టలు కొడుతుందని అన్నారు. బిజెపి మోడి ప్రభుత్వాన్ని రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో ఓడించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం వ్యవసాయ కార్మిక సంఘం, వత్తిదారుల సంఘాల నాయకులు గుండెకారి మహేందర్, గబ్బెట రామ్‌కుమార్, కొంకటి శంకర్ రెడ్డి, దీకొండ ఉప్పలయ్య, రాయపురపు కొమురయ్య, కొత్తూరి ఏసుబు, కుమార్, గుండెకారి బాబురావు, చిన్న మహేందర్, ఆనందం, కుమారస్వామి, మల్లయ్య, పోచమ్మ ప్రమీల, ఎల్లమ్మ, ఫాతిమా పాల్గొన్నారు.

ఐసీఈయూ ఆధ్వర్యంలో....

ఎన్‌జీవోస్ కాలనీ : కిసాన్ సంయుక్త మోర్చా మరియు ఇతర రంగాల కార్మిక సంఘాల ఆధ్వర్యంలో శుక్రవారం జరుగుతున్న దేశవ్యాప్త సమ్మెకు సంఘీభావాన్ని తెలుపుతూ ఎల్ఐసి ఉద్యోగులు తమ నిరసనను తెలిపారు. సమ్మె సందర్భంగా ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఎంప్లాయిస్ యూనియన్ వరంగల్ డివిజన్ అధ్యక్షులు కామ్రేడ్ బి.శ్రీహరి మాట్లాడుతూప్రజలు తమ కుటుంబ సామాజిక భద్రత, పొదుపు నిమిత్తము చేసే బీమా పాలసీలపై జిఎస్టి ని కేంద్ర ప్రభుత్వము సత్వరమే ఉపసంహరించుకోవాలని అధ్యక్షుడు కామ్రేడ్ బి శ్రీహరి డిమాండ్ చేశారు. పెరిగిపోతున్న నిరుద్యోగాన్ని అరికట్టేందుకు కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకోకుండా నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడాన్ని తీవ్రంగా ఖండించారు. కేంద్ర ప్రభుత్వం ఢిల్లీ రైతు ఉద్యమంసందర్భంగా ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని, వాటి సాధన కోసం శాంతియుతంగా ఛలో ఢిల్లీ కార్యక్రమానికి తరలివస్తున్న రైతులపై కేంద్ర ప్రభుత్వం సాయుధ పోలీసు బలగాలచే లాఠీచార్జి చేయడం, రబ్బరు బుల్లెట్లు పేల్చడం, వాటర్ క్యాన్లు వదలటం, డ్రోన్ ద్వారా టియర్ గ్యాస్ సెల్స్ ప్రయోగించడం, జలపిరంగులు ప్రయోగించడం వంటి హేయకరమైన చర్యలకు పాల్పడుతన్న కేంద్ర ప్రభుత్వ వైఖరిని అధ్యక్షుడు కామ్రేడ్ బి శ్రీహరి దయ్యబట్టారు.

ఈ ధర్నా కార్యక్రమాన్ని ఉద్దేశించి ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఎంప్లాయిస్ యూనియన్ వరంగల్ డివిజన్ ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ మర్రి ప్రభాకర్ మాట్లాడుతూ, రైతుల ఆదాయం రెట్టింపు చేస్తామని స్వామినాథన్ సూచన ప్రకారం పంటల మద్దతు ధరల చట్టం చేస్తామని ఎన్నికల్లో మోడీ ఇచ్చిన వాగ్దానం అమలు చేయక పోగా డిమాండ్ల అమలు పరచమని కోరుతున్న రైతాంగాన్ని అణిచివేయడం అమానుషమన్నారు. ఉద్యమాన్ని నిర్బంధాలతో ఆపాలనే ఆలోచన విరమించి రైతుసంఘాలతో చర్చలు జరపాలని డిమాండ్‌చేశారు. కేంద్ర ప్రభుత్వం రైతాంగం పై సాగిస్తున్న దాడిని అన్ని తరగతుల ప్రజానీకం ఖండించాలని, రైతుఉద్యమానికి మద్దతు ఇవ్వాలని కోరారు. దేశవ్యాప్తంగా జరుగుతున్న గ్రామీణ బంద్, పారిశ్రామిక సమ్మెను జయప్రదం చేయాల్సిన బాధ్యత మనందరిదని పేర్కొన్నారు. అలాగే స్వామినాథన్ కమిషన్ సూచనల ప్రకారం అన్ని పంటలకు మద్దతు ధరల చట్టం, రైతురుణ విమోచన చట్టం, 2021లో కేంద్ర ప్రభుత్వం వ్రాతపూర్వకంగా ఇచ్చిన హామీలను అమలు పరచడం కోసం లేబర్ కోడ్‌ల రద్దు కోసం, రైతాంగం, వ్యవసాయ కార్మికులు, అన్ని రంగాల కార్మికులు ఐక్యమై మరింత తీవ్రమైన పోరాటానికి సిద్ధమవుతారని కేంద్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. కేంద్ర ప్రభుత్వం మూడు నల్ల వ్యవసాయ చట్టాలను రద్దు చేసి దొడ్డిదారిన ఆ చట్టాలను అమలు చేయడం దుర్మార్గమన్నారు. లిఖితపూర్వకంగా ఇచ్చిన హామీలను అమలు చేయమని ఉద్యమం చేస్తున్న పంజాబ్, హర్యానా, కర్ణాటక రాష్ట్రా ల రైతులు ఢిల్లీకి రాకుండా రోడ్డుకు అడ్డంగా ముళ్లకంచెలు, కాంక్రీట్ దిమ్మె లు, మేకులు నాటారని,బాష్పవాయి గోళాలు, డ్రోన్లు ఉపయోగించారని, జలపిరంగులతో విరుచుకుపడ్డారని, పోలీసులచే నిర్బంధకాండతో రైతులను క్రూరంగా అణిచి వేయటానికి ప్రయత్నం చేశారని ఇంతకన్నా దారుణం మరోకటి లేదన్నారు.

ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయడానికి ముందుకు రావాలని లేకపోతే రాబోయే ఎన్నికల్లో తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని కామ్రేడ్ మర్రి ప్రభాకర్ హెచ్చరించారు. కేంద్ర ప్రభుత్వం కౌలు రైతులను గుర్తించకపోవడం,పెట్టుబడి సాయం అందించకపోవడం అన్యాయమన్నారు. పంట రుణాలు అందించకపోవడం బాధాకరమన్నారు. రైతుల ప్రయోజనాలు అనుగుణంగా సమగ్ర పంటల భీమా పథకం తేవాలని, సాగులో ఉన్న రైతులకే నష్టపరిహారాలు, భీమా సౌకర్యాలు కల్పించాలని ఐ సి యి యు వరంగల్ డివిజన్ ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ మర్రి ప్రభాకర్ కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఐసిఈయు సంయుక్త కార్యదర్శి కామ్రేడ్ ఏ చంద్రశేఖర్ మాట్లాడుతూ, ఉద్యోగులకు పాతపెన్షన్ విధానాన్ని అమలు చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో ఐసీ ఈ యూ వరంగల్ డివిజన్ కోశాధికారి కామ్రేడ్ రేష్మ, , కామ్రేడ్ ఎస్ సంధ్యారాణి, కార్యదర్శి , కామ్రేడ్ లీలా కుమారి, కామ్రేడ్ కవిత రవిరాజ్, కామ్రేడ్ భవాని, కామ్రేడ్ మోడం వెంకటేశ్వర్లు, కామ్రేడ్ సునీత మరియు ఇతర సభ్యులు పాల్గొన్నారు.

షాపింగ్ మాల్ కార్మికులకు రూ.26 వేలవేతనం ఇవ్వాలి

హనుమకొండ చౌరస్తా : దేశవ్యాప్త భారత్ బంద్ సందర్భంగా శుక్రవారం రోజున హనుమకొండ లోని చౌరస్తాలో గల షాప్ షాపింగ్ మాల్ లో పనిచేస్తున్న కార్మికులు ఈరోజు పనులు బంద్ చేసుకొని ఈ బందులో సంపూర్ణంగా పాల్గొని బందును జయప్రదం చేయడం జరిగినది. ఈరోజు బంద్ సందర్భంగా సిఐటియు హనుమకొండ జిల్లా ఉపాధ్యక్షులు వేల్పుల సారంగపాణి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూకేంద్రంలో బిజెపిప్రభుత్వం అధికారంలోకి వచ్చి 10ఏళ్లు పూర్తయింది. దేశంలో మోడీ నిర్వహించిన వైఫల్యాలను ఒకవైపు కప్పిపుచ్చు కుంటూ, ప్రజలపై మోయలేని భారాలు వేసి, కార్పొరేట్ శక్తులకు (సుమారు 12:3 0 లక్షల కోట్లు)వారు తీసుకున్న రుణాలను తిరిగి కట్టలేక పోతున్నారని వారిపై జాలి తలిచి రద్దుచేసిన చేసిన ఘనత దేశ ప్రధాని నరేంద్ర మోడీకి దక్కిందని, ఫిబ్రవరి 16న జరిగే సమ్మె- బంద్ నేపథ్యంలోకేంద్ర ప్రభుత్వ వైఫల్యాలపై మరోవైపు దేశంలో కార్మిక రైతాంగ వ్యవసాయ కూలీల వ్యతిరేక విధానాలను అవలంబించారని, వీరు పోరాడి సాధించుకున్న హక్కుల్ని పార్లమెంట్ సాక్షిగా నిర్వీర్యం చేసి, కార్పొరేట్ శక్తులతో మెప్పు పొందిన ఘనత కూడా మోడీకే దక్కిందనీ వి ఎస్ పి అన్నారు. అంతేగాక దేశాన్ని అప్పుల పాలు చేసి, ప్రభుత్వ రంగ సంస్థలను, దేశ సహజ వనరులను, ఎన్ఎంపి పాలసీ పేరుతోప్రజల ఆస్తులను, గిరిజనుల అటవీ హక్కులను ఈ పదేండ్ల కాలంలో నరేంద్ర మోడీ కార్పొరేట్ శక్తులకు దారా దత్తం చేయడం కొరకు కంకణం కట్టుకున్నాడని విఎస్పి అన్నారు. ఉద్యోగుల కష్టార్జితమైన పిఎఫ్, పెన్షన్ నిధులను ప్రైవేటు ఇన్సూరెన్స్, మ్యూచువల్ సంస్థలకు కట్టబెట్టారన్నారు. పైగా కార్మికులకు కనీస వేతనం ఇవ్వాలంటే మోడీ ప్రభుత్వానికి మనసు ఒప్పోదు. ఈ కాలంలో ఉపాధి హామీ చట్టాన్ని నిధుల కోత పెట్టి నిర్వీర్యం చేశాడు. రైతు వ్యతిరేక విధానాలు నేటికీ అవలంబిస్తున్నారు. ప్రధానిమోడీ అనుసరిస్తు న్న టువంటి వినాశకర కార్మిక, కర్షక ,ప్రజావ్యతిరేక విధానాలను ప్రజలు కార్మిక వర్గమంతా వ్యతిరేకించాలని కార్మిక హక్కులు సాధించుకునే వరకు పోరాటాలు చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో గండు సత్యం, వేల్పుల రాజేష్, తలుకోళ్ల కుమార్, యం.శివ , సతీష్ శ్రీనివాస్ రాస మల్ల సదానందం, రమ్య, రజిత, కవిత, రాజమణి, శ్వేత, షాకింగ్ షాపింగ్ మాల్ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

బంద్ విజయవంతం

వర్ధన్నపేట : కేంద్ర ప్రభుత్వ విధానాలను వ్యతిరేకిస్తూ చేపట్టిన భారత్ బంద్, కార్మికుల సమ్మె కార్యక్రమం ప్రశాంతంగా కొనసాగింది. వర్ధన్నపేట పట్టణ కేంద్రంలో కార్మిక సంఘాల ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ వరంగల్ ఖమ్మం జాతీయ రహదారిపై భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం రోడ్డుపై బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు. రైతు కార్మిక సంఘాలపై కేంద్ర ప్రభుత్వం నిరంకుశంగా ప్రవర్తిస్తుందని కార్మిక సంఘ నేతలు అభిప్రాయపడ్డారు. బే షరతుగా కేంద్రం దిగివచ్చి నల్ల చట్టాలు సహా ప్రభుత్వ వ్యతిరేక విధానాలను ఉపసంహరించుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఎం, సీపీఐ పార్టీ అనుబంధ సంఘులు, తెలంగాణ రాష్ట్ర ప్రజానాట్యమండలి ఉపాధ్యక్షులు ఆరెల్లి రవి, సిపిఎం అనుబంధ సంఘం సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి తుమల సాంబయ్య, జిల్లా కమిటీ సభ్యులు తుమ్మల విజయ్ కుమార్, సిపిఐ పార్టీ మండల కార్యవర్గ సభ్యులు ఎండిహైమద్ బాషా, ఏఐటియుసి, సివిల్ సప్లై హమాలీ వరంగల్ జిల్లా అధ్యక్షులు జలగం బిక్షపతి, మండల గోదాం అధ్యక్షులు జలగం మోహన్, తుమ్మల వేణు, సభ్యులు జలగం రవి కొండేటి శ్రీను, ఆనందం, సామెల్, ఎంసిపిఐయు వరంగల్ డివిజన్ కార్యదర్శి మంద రవి, జిల్లా నాయకులు బత్తిని కుమారస్వామి, తెలంగాణ రైతు సంఘం కార్యదర్శి కత్తి సుధాకర్, మండల నాయకులు గణేష్, అశోక్, సాంబరాజు, రాజు, మంద బాబు తదితరులు పాల్గొన్నారు.

కార్మిక సమ్మె గ్రామీణ బంద్ విజయవంతం

నెక్కొండ : దేశ స్వతంత్రం ముందు నుండి కొట్లాడితే ఇచ్చినటువంటి కార్మిక హక్కులను కాలరాస్తూ 44 చట్టాలను నాలుగు కోడలుగా విభజించి పెట్టుబడిదారులకు అనుకూలమైన చట్టాలను తీసుకువచ్చినటువంటి పీఎం నరేంద్ర మోడీ ప్రభుత్వం పైన దండయాత్ర చేసేందుకు కార్మికులు సిద్ధపడ్డారని ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు కందిక చెన్నకేశవులు, జిపి యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చాగంటి వెంకటయ్య అన్నారు. నెక్కొండ లో శుక్రవారం పెద్ద ఎత్తున కార్మిక లోకం సమ్మెతో పాటు గ్రామీణ బంధంలో భాగంగా మండల కేంద్రంలో ర్యాలీలు తీస్తూ ప్రభుత్వ ప్రైవేటు సంస్థలతో పాటు వ్యాపార సంస్థలను కూడా బంద్ చేపట్టారు. అంబేద్కర్ సెంటర్ నుండి హై స్కూల్ వరకు ర్యాలీ నిర్వహించి అనంతరం ఈ ర్యాలీని ఉద్దేశించి ఏఐటీయూసీ వరంగల్ జిల్లా అధ్యక్షులు కందిక చెన్నకేశవులు, చాగంటి వెంకటయ్య మాట్లాడుతూ సంఘటితంగా, అసలింగటితంగా పనిచేస్తున్న కార్మికులను అంధకారంలోకి నెట్టివేస్తూ కార్పొరేట్ శక్తులకు ఊడిగం చేసేందుకు ఈ నాలుగు కోడల విధానాన్ని నరేంద్ర మోడీ ప్రభుత్వం తీసుకు వచ్చిందన్నారు. పనిచేస్తున్న వారికి సమానపనికి సమాన వేతనం కల్పించాలని, కనీస వేతనం కింద 26 వేలు అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిపి యూనియన్ మండల అధ్యక్షులు భూక్య నరేష్, ఏఐటీయూసీ, సిఐటియు నాయకులు తాటికాయల యాకయ్య, కనుకుల దేవపాల, మైదం యాకయ్య ఈదునూరి సాయిలు, ఎండి.రఫీ, ఎండి ఫయాజ్, సింగం ఉపేంద్ర, సింగం హైమా, జన్ను సూరమ్మ, కానుకం ఎలీషా, మోతె వెంకన్న భానోత్ వెంకన్న, కూస లలిత, సావిత్ర, సింగం వెంకటలక్ష్మి, బక్కి నరసయ్య, చిలకలపల్లి శ్రీను, రాజు తదితరులు పాల్గొన్నారు.